# కర్నూలు । నంద్యాల వార్త

26 ఆగస్టు , 2022 శుక్రవారం పేజీలు 4


## శ్రీశైలంకు డ్యాంకు తగ్గిన నీటిచేరికలు..

### : క్రస్ట్‌గేట్లను మూసివేసిన జలశయం ఇంజనీర్లు

**శ్రీశైలం(ప్రాజెక్టు, ఆగస్టు25, ప్రభాతవార్త :** శ్రీశైలం రిజర్వయర్‌కు ఎగువ నుండి వచ్చిచేరే నీటిచేరికలు తగ్గుముఖం పట్టడంతో అదికారులు క్రస్ట్‌గేట్లను మూసివేశారు.కాగా జలశయం వరద నీటితో తోనికిసులాడుతుంది. ఈ నేపద్యాంలోని శ్రీశైలంకు ఎగువన ఉన్నా జూరాల గేట్ల ద్వారా 28,238 క్యూసేక్కుల నీరు, విధ్యుత్ ఉత్పత్తి ద్వారా 42,363 క్యూసేక్కుల నీరు,సుంకేసుల నుండి 25,866 క్యూసేక్కుల నీరు, మొత్తం 96,467 క్యూసేక్కుల నీటి ప్రవాహం వచ్చి చేరుకుంది.కాగా శ్రీశైలం పూర్తి స్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా డ్యాం నీటినిల్వ సామర్థ్యం 215.807 టియంసిలుగా ఉంటుంది. శ్రీశైలం రిజర్వయర్ గురువారం సాయంత్రం 6గంటల సమయానికి నీటిమట్టం 884.40 అడుగులుగా ఉండగా నీటినిల్వ సామర్థ్యం 212.4385 టియంసిలుగా నమొదు అయింది.అదే విధంగా వచ్చిచేరుతున్న వరద నీటి ప్రవాహంతో తెలంగాణా రాష్ట్రాం ఎడమ గట్టు జలవిధ్యుత్ కేంద్రాల్లో టి.ఎస్.జెన్-కో అదికారులు విధ్యుత్ ఉత్పత్తిని కోనసాగిస్తు ఉత్పత్తి అనంతరం దిగువకు 31,784 క్యూసేక్కుల నీరు విడుదల చేయడం జరుగుతుంది. అదే విధంగా శ్రీశైలం కుడిగట్టు జలవిధ్యుత్ కేంద్రంలో ఉత్పత్తి చేస్తు 23,304 క్యూసేక్కుల నీరు విడుదల చేయడం జరుగుతుంది.



## టిడిపి పార్టీతోనే..
## అభివృద్ధి సాధ్యం..!

**హోలహర్వి, ఆగస్టు 25, ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని ఆలూరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ కోట్ల సుజాతమ్మ అన్నారు. బాదుడే బాదుడు కార్యక్రమంలో భాగంగా గురువారం మండల పరిధిలోని మేదహాల్, కామీహాల్,చింతకుంట గ్రామాల్లో బాదుడే..బాదుడు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్బంగా కామీహాల్ గ్రామంలో ప్రజల సమస్యలు తెలుసుకుంటూ గ్రామ సమస్యలను తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే గ్రామాల్లో తాగునీరు,డ్రైనేజీలు వేసి గ్రామాభివృద్ధికి తోడ్పడతామని హామీ ఇచ్చారు. అలాగే వైసిపి ప్రభుత్వం చేస్తున్న కుట్రలు,కుతంత్రాలు, దౌర్జన్యాలకు త్వరలోనే వాటన్నింటికి ప్రజలే బుద్ది చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ సుధాకర్, జిల్లా అధికార ప్రతినిధి నాయుడు,కృష్ణనాయుడు,గ్రామ కమిటీ అధ్యక్షుడు శ్రీనివాసులు,వెంకటేశ్వర్‌రెడ్డి,టిడిపి యువ నాయకులు రఘుప్రసాద్ రెడ్డి, హరి, బసిరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, రఘురెడ్డి, నారాయణరెడ్డి, ప్రభాకర్,నరసింహులు తదితరులున్నారు.






**ప్రజలకు నాణ్యమైన వైద్యసేవలు అందడం గగనంగా మారింది. హైటెక్ యుగంలో వైద్యం ఖరీదైన వస్తువుగా మారింది. వైద్యసేవలను అందించాల్సిన ప్రభుత్వ ఆసుపత్రులపై నానాటికి ప్రజలకు నమ్మకాలు సన్నగిల్లుతున్నాయి. సర్కారు దావాఖాల్లో డాక్టర్లు, సిబ్బంది వ్యవహరించే నిర్లక్ష్యం, రోగుల పట్ల చీదరింపుల వల్ల ఆసుపత్రికి వెళ్ళాలంటేనే ప్రజలు ఆలోచించాల్సిన దుస్థితి ఏర్పడటం శోచనీయం. వ్యాధులకు చికిత్స కోసం ప్రభుత్వాసుపత్రులకు ఎవ్వరు దైర్యంగా వెళ్లలేని పరిస్థితులు ఏర్పడటం దారుణం. దీనిని అసరాగా చేసుకుని ప్రవేటు ఆసుపత్రులు పుట్టగోడుగుల్లా వెలుస్తున్నాయి. ప్రాథమిక చికిత్సకు మాత్రమే అనుమతులు ఉన్న ఆర్ఎంపిలు ఏకంగా అన్ని వ్యాధులకు చికిత్సలను అందిస్తూ అందినంతమేరకు ప్రజల నుండి ముక్కుపిండి వసూలు చేయడంపై ప్రభాతవార్త ప్రత్యేక కథనం.**

**ప్యాపిలి, ఆగస్టు 25, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ప్యాపిలి పట్టణంలో దాదాపు 15 ప్రవేటు క్లీనిక్‌లు ఉన్నాయి. ప్రవేటు ఆసుపత్రులలో ఆర్ఎంపిలు డాక్టర్ల అవతారంలో ప్రజలకు వైద్యాన్ని అందిస్తున్నారు. ప్రస్తుతం వాతావరణ మార్పుల వల్ల వస్తున్న జ్వరాలు, తలనొప్పి, ఒళ్లనోప్పులకు చికిత్స కోసం వచ్చిన వారందరికి సైలెన్ బాటిల్ పెట్టడం జేబులను నింపుకోవడమే లక్ష్యంగా ఆర్ఎంపిలు పనిచేస్తున్నారు. చివరకు ఆర్ఎల్ బాటిల్ ధరలు చెట్టెక్కి కూర్చున్నాయి. వర్షాకా లంలో కలిగే సిజనల్ వ్యాధుల వల్ల ఆర్ఎంపి లకు పుల్‌గిరాకి ఏర్పడింది. ఆర్ఎంపిలు ప్రాథ మిక చికిత్సకు పరిమితంగా కాకుండ ఏకంగా ఇంజక్షన్‌లు వేయడం, సైలెన్ బాటిల్ పెట్టడం, మందులను రాయడం వంటి పనులను ఎటు వంటి భయం, జంకు లేకుండ చేస్తున్నారు.

- ఆర్ఎంపిల వైద్యసేవల దందాలు
- అందరికి సైలెన్ బాటిళ్ళు.. అందినంత మేరకు దోపిడి..
- అనుమతులు లేకుండనే అన్ని రకాల చికిత్సలు
- ప్రవేటు ఆసుపత్రులలో కమీషన్ల పర్వాలు..
- ఆర్ఎంపిల వద్దకే ప్రజల పరుగులు

• వివరాలు 2లో

## శ్రీమన్యాయసుధా మంగళ మహోత్సవం

**- స్వామివారికి టిటిడి పట్టువస్త్రాలు సమర్పణ**
**- వేదవ్యాసులకు ప్రత్యేక పూజలు**



**మంత్రాలయం, ఆగస్టు 25, ప్రభాతవార్త:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో శ్రీ రాఘవేంద్రస్వామి రచించిన శ్రీమన్యాయసుధా మంగళ మహోత్సవం గురువారం ఘనంగా జరిగింది. శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థుల ఆధ్వర్యంలో ఈ మహోత్సవం నిర్వహించారు. ఈ మహోత్సవం సందర్భంగా టిటిడి డిప్యూటీ ఈఓ రమేష్‌బాబు ఆధ్వర్యంలో స్వామి వారికి టిటిడి పట్టువస్త్రాలు మోసుకొచ్చారు. ఈ వస్త్రాలకు పీఠాధిపతి ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీ రాఘవేంద్రస్వామి బృందావనానికి అలంకరించారు. అనంతరం పీఠాధిపతి జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. సంస్కృత పాఠశాల విద్యార్థుల అనువాదం పండితుల వాక్యార్థగోష్టి, పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థుల సుధానువాదం చేశారు. సుధా విద్యార్థులైన శశిధర్ ఆచార్, సంపత్ ఆచార్, రామకృష్ణాచార్, సుముఖాచార్యులకుసర్టిఫికేట్, వెండిపాత్రలు, ఒక్కొక్కరికి రూ. లక్ష చొప్పున నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి అవార్డు గ్రహీత, పండిత కేసరి రాజా ఎస్ గిరియాచార్, మేనేజర్‌లు ఎస్‌కె శ్రీనివాసరావు, వెంకటేష్ జోషి, జోనల్ మేనేజర్ శ్రీపతి ఆచార్, అసిస్టెటర్ మేనేజర్ ఐపి నరసింహమూర్తి, పిఆర్ఓ వ్యాసరాజాచారి, ద్వారపాలక అనంతస్వామి తదితరులు పాల్గొన్నారు.

## నేర సమీక్షా సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ



**నంద్యాల, ఆగస్టు 25, ప్రభాతవార్త:** నంద్యాల జిల్లా బొమ్మలసత్రం వద్ద గల పోలీసు కార్యాలయంలో నంద్యాల, డోన్ సబ్ డివిజన్‌కు సంభంధించి నేర సమీక్షా సమావేశం నంద్యాల జిల్లా ఎస్పీ కె.రఘువీర్‌రెడ్డి నిర్వహించారు. ఎంతో కాలంగా పెండింగ్‌లో ఉన్న లాంగ్‌పెండింగ్ ప్రాపర్టీ కేసుల వివరాలు తెలుసుకొని వాటికి సంభంధించిన ముద్దాయిలను గుర్తించి విచారణ జరిపి దర్యాప్తు త్వరతగతిన ముగించి చార్జ్‌షీట్ దాఖలు చెయ్యాలని అధికారులను ఆదేశించారు. మహిళలపై జరుగుతున్న నేరాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని, పిఓసిఎస్ఓ కేసులు ఎందుకు పెండింగ్‌లో ఉన్నాయి వాటి దర్యాప్తు త్వరగా ముగించాలని, బాలికల అదృశ్యం కేసుల్లో సమగ్ర విచారణ జరిపి అదృశ్యమైన వారి ఆచూకి త్వరగా తేల్చాలన్నారు. వారి రక్షణ కొరకు ప్రవేశపెట్టిన దిశ యాప్ పట్ల అవగాహన కల్పించాలన్నారు. స్టేషన్లఓ రాజీ అయ్యేటు వంటి కేసులు లోక్ అదాలత్ ద్వారా పరిష్కారించాలన్నారు. మట్కాజూదం, క్రికెట్ బెట్టింగ్ , మట్కా వంటి అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఉంచి అరికట్టాలన్నారు. రోడ్డు ప్రమాదాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ప్రమాదాలు ఎక్కువ జరిగే ప్రాంతాలలో సిగ్నల్ బోర్డులను పెట్టాలన్నారు. ఎ.ఎస్పీ అడ్మిన్ ఆర్.రమణ, నంద్యాల డియస్పీ మహేశ్వర్‌రెడ్డి, డోన్ డియస్పీ శ్రీనివాసరెడ్డి, సి.ఐ. ఎస్సైలు పాల్గొన్నారు.

## ' కమనీయం .. దేవ దేవుడి గ్రామోత్సవం ..'

**- శ్రీకృష్ణుడి పల్లకీ సేవలో తరించిన భక్తజన సందోహం**



**మీర్జాపురం(కొలిమిగుండ్ల), ఆగస్టు 25, ప్రభాతవార్త :** భక్తి పారవశ్యమైన డప్పు వాయిద్యాలు.. కళాకారుల నృత్య ప్రదర్శనలు.. అధ్యాత్మిక వక్తల భగవద్గీత ప్రవచనాలు.. మార్మోగుతున్న శ్రీకృష్ణ పరమాత్ముడి జేజేలు.. వీటన్నిటి మధ్య ప్రత్యేకంగా అలంకరించిన అందమైన పూల పల్లకీలో దేవ దేవుడైన శ్రీకృష్ణ పరమాత్ముడి గ్రామోత్సవం కొలిమిగుండ్ల మండలంలోని మీర్జాపురం గ్రామంలో కమనీయ సంగీతంతో అంగరంగ వైభవంగా జరిగింది. గురువారం హిందువుల అరాధ్యదైవం, భగవద్గీత ప్రదాత శ్రీ కృష్ణపరమాత్ముడి గ్రామోత్సవాన్ని ఇందూ జ్ఞాన వేదిక, ప్రబోధా సేవాసమితి సభ్యులు మీర్జాపురం పిఎంహెచ్.నాయుడు, పోరెడ్డి రామక్రిష్ణారెడ్డి, బాలు, భూపాల్, తదితరుల అధ్వర్యంలో స్థానిక వాల్మికి ఆలయం వద్ద గత శుక్రవారం ప్రతిష్టించిన శ్రీకృష్ణుడి ప్రతిమకు ప్రత్యేక పూజలను నిర్వహించి గ్రామోత్సవం చేశారు. ఈ సందర్భంగా వైసిపి నాయకులు బాలహుశేనినాయుడు, మాజీ సర్పంచ్ రమణయ్య వేణుయాదవ్, పోరెడ్డి రామచంద్రారెడ్డి, పేరుసోముల లక్ష్మీనారాయణ, శ్రీరాములు, పిక్కిలి రామచంద్రుడు, జయరాముడు తాడిపత్రి నాగేంద్ర, తదితరులు శ్రీకృష్ణుడి ప్రతిమకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాలతో స్థానిక భక్తులు పాల్గొన్నారు.

## వై.యస్.ఆర్.నేతన్న నేస్తం పథకం కింద రూ.199 కోట్లు జమ..

**- జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సామూన్**



**నంద్యాల, ఆగష్టు 25, ప్రభాతవార్త:** వై.యస్.ఆర్. నేతన్న నేస్తం పథకం కింద జిల్లాలో 830 మంది అర్హులైన లబ్ధిదారుల ఖాతాలలో రూ.1.99 కోట్లు జమ చేయడం జరిగిందని నంద్యాల జిల్లా కలెక్టర్ మనజీర్ జిలాని సామూన్ తెలిపారు. గురువారం కృష్ణా జిల్లా పెన నియోజకవర్గం తోటముల గ్రామ బహిరంగ సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా వై.యస్.ఆర్.నేతన్న నేస్తం పథకం కింద నాలుగవ విడత 80.546 మంది ఖాతాలలో ఒక్కొక్కరికి రూ.24 వేలు చొప్పున రూ.193.31 కోట్ల ఆర్థిక సహాయాన్ని బటన్ నొక్కి నేరుగా లబ్దిదారుల ఖాతాలలోకి జమ చేశారు. ఈ సంధర్భంగా కలెక్టర్ మాట్లాడుతు జిల్లాలో నాలుగవ విడత కింద 830 మందికి రావడం జరిగిందని అందులో బనగానపల్లి నియోజకవర్గంలో 517 మందికి రూ.124.08 లక్షలు, డోన్‌లో 199 మందికి రూ.47.76 లక్షలు, ఆళ్ళగడ్డలో 39 మందికి రూ.9.36లక్షలు, ఆళ్ళగడ్డలో 39 మందికి రూ.9.36లక్షలు, నంద్యాలలో 27 మందికి రూ.6.48లక్షలు, నందికొట్కూరులో 16 మందికి రూ.3.84 లక్షలు, పాణ్యంలో 11 మందికి రూ.2.64లక్షలు, శ్రీశైలంలో 21 మందికి రూ.5.04లక్షలు ఖాతాలలో జమ చేశామన్నారు. ఎమ్మెల్సీ ఇసాక్‌బాష మాట్లాడుతు ఎస్సీ, ఎస్టీ, బీఈసి, మైనార్టీ అల్ప సంఖ్యాక వర్గాల అభ్యున్నతికి సి.యం.అహర్నిశలు చేస్తున్నారన్నారు. అందులో బాగంగానే నేతన్న నేస్తం లబ్దిదారులకు వరుసగా నాలగో విడత ఆరిథక సహాయం అంధించడం పట్ల నేతన్న నేస్తం లబ్దిదారుల తరపున సి.యం.కు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లుగా ఆయన అన్నారు. అనంతరం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్‌లో హాలులో నేతన్న నేస్తం పథకం కింద రూ.199.20 కోట్ల చెక్కును కలెక్టర్, ఎమ్మెల్సీ, జౌళిశాఖ అభివృద్ధి అధికారి లబ్దిదారులకు అందజేశారు.

## ఇల్లూరు కొత్తపేటలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే..

**- రూ.8లక్షలతో సీసీ రోడ్డు,40లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయ ప్రారంభం**



బనగానపల్లెరూరల్, ఆగస్టు25, ప్రభాతవార్త: మండలంలోని ఇల్లూరుకొత్తపేట గ్రామంలో రూ.8లక్షలతో నూతనంగా నిర్మించి సీసీ రోడ్డు, రూ.40లక్షలతో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి గురువారం ప్రారంభించారు. అలాగే కాశీవిశ్వేశ్వరాలయంలో విగ్రహ ప్రతిష్ఠలో పాల్గొని ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా ఎమ్మెల్యే ఇల్లూరుకొత్తపేట గ్రామానికి చేరుకోగానే గ్రామ సర్పంచ్ గోరంట్ల వెంకటరమణ, వైసీపీ నాయకులు,కార్యకర్తలు గజమాలవేసి ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ గ్రామాలను దశలవారిగా అభివృద్ధి చేస్తామన్నారు. గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా మాత్రమే సాధ్యమవుతుందని దీనిని మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 1.30లక్షల మంది నిరుద్యోగులకు గ్రామ సచివాలయ ఉద్యోగాలు కల్పించడమే కాకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల ముంగిటకే అందించాలనే లక్ష్యంతో 4లక్షలకు పైగానే వలంటీర్ల వ్యవస్థ ద్వారా జీవనభృతి కల్పిచండం జరిగిందని ఆయన చెప్పారు. ప్రజా సంక్షేమంతోపాటు గ్రామ అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అందులో భాగంగానే ప్రతి గ్రామ సచివాలయానికి రూ.20లక్షల నిధులు మంజూరు చేయడం జరిగిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు నేరుగా లబ్దిదారుల ఖాతాల్లో వేయడం జరుగుతుందని తెలిపారు. ప్రజల కోసం నిత్యం ఆరాటపడే నాయకుడు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అని అలాంటి మహోన్నత వ్యక్తిని మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన సమయం ఆసన్నమైందని ఎన్నికలు ఎప్పుడు జరిగినా కూడా వైఎస్సార్‌సీపీకి ఘనవిజయాన్ని అందించాలని ఎమ్మెల్యే ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వైసీపీ నాయకులు కాటసాని ప్రసాదరెడ్డి, అవుకు మండల వైసీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డి, మండల అభివృద్ధి అధికారి శివరామయ్య, పంచాయతీరాజ్ డివిజనల్ ఇంజనీర్ నాగశ్రీనివాసులు, యాగంటి ఆలయ చైర్మన్ తోట బుచ్చిరెడ్డి, కోవెలకుంట్ల గ్రామ ఉపసర్పంచ్ జి.సి.ఆర్. సూర్యనారాయణరెడ్డి, గ్రామ వైఎస్సార్‌సీపీ నాయకులు సురేంద్రబాబు, లక్ష్మిరెడ్డి, తోకల నారాయణ, రఘురాముడు, బాలిరెడ్డి, లక్ష్మన్న, బి.వి.సుబ్బారెడ్డి, సర్వేశ్వరరెడ్డి, కాపులపల్లె వెంకటేశ్వర్లు ,కాపులపల్లె కొండారెడ్డి, మిట్టపల్లె కాటసాని రామకృష్ణారెడ్డి, గ్రామ సచివాలయ సిబ్బంది, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

## అదనపు విభాగంనకు భూమిపూజ



**శ్రీశైలం(ప్రాజెక్టు, ఆగస్టు25, ప్రభాతవార్త :** శ్రీశైలం మహపుణ్య క్షేత్రంలో రెడ్ల సంక్షేమ సమాఖ్యా వారిచే నూతనంగా నిర్మించ తలపెట్టిన నీలం సంజీవ రెడ్డి అదనపు విభాగం భూమిపూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిధులుగా విచ్చేసిన నంద్యాల పార్లమెంటు సభ్యులు పోచబ్రహ్మానంద రెడ్డి, శ్రీశైలం నియోజకవర్గం శాసన సభ్యులు శిల్పాచక్రపాణిరెడ్డికి సంస్థ జనరల్ మేనేజర్ యం.వి.నారాయణరెడ్డి సాదర స్వాగతం పలికారు. తదనంతరం అదనపు బోజనశాల భూమిపూజ కార్యక్రమం వారి చేతుల మీదుగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీశైలం దేవస్థానం కార్యనిర్వహణాదికారి ఎస్.లవన్న, ధర్మకర్తల మండలి ఆధ్యక్షులు రెడ్డివారి చక్రపాణిరెడ్డి, సమాఖ్యా ఆధ్యక్షులు టి.నరసింహరెడ్డి, ప్రదాన కార్యదర్శి జి.తాతిరెడ్డి, కోశాదికారి బాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

## శ్రీశైలం మల్లన్న సేవలో ప్రజాప్రతినిధులు

**శ్రీశైలం(ప్రాజెక్టు, ఆగస్టు25, ప్రభాతవార్త :** శ్రీశైలం మల్లన్న సన్నిదిలో గురువారంనాడు నంద్యాల నియోజకవర్గం పార్లమెంటు సభ్యులు పోచాబ్రహ్మానందరెడ్డి, శ్రీశైలం నియోజకవర్గం శాసన సభ్యులు శిల్పాచక్రపాణిరెడ్డిలు సంయుక్తంగా శ్రీశైలంకు మల్లన్న దర్శనార్థం చేరుకున్నారు. కాగా వారికి ఆలయ రాజగోపురం వద్ద వారికి ఆలయ ఈఓ ఎస్.లవన్న, అర్చకస్వాములు సంప్రదాయ బద్దంగా స్వాగతం పలికారు. తదుపరి వారు శ్రీస్వామిఅమ్మవార్ల ఉభయ దేవాలయాలను దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం అమ్మవారి అలయ ప్రాకారమండపంలో అర్చకస్వాములు, వేదపండింతులు వేదమంత్రాలు వల్లించి తీర్థప్రసాదాలును అందించారు. తదుపరి దేవస్థానం కార్యనిర్వహణాదికారి ఎస్.లవన్న స్వామిర్ల శేషవస్త్రలతో సత్కరించి లడ్డూప్రసాదాలు అందజేసారు.



## వరద నీటిని సద్వినియోగం చేసుకుందాం..

**- కొత్త రిజర్వాయర్ల నిర్మాణానికి ప్రతిపాదనలు చేయండి**
**- గ్రామీణ రహదారులను వెంటనే మరమ్మతు చేయాలి**
**- జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి**

2లో

**కర్నూలు జిల్లా పరిషత్, ఆగస్టు 25, ప్రభాతవార్త :** వరద నీరు వృధాగా సముద్రం పాలు కాకుండా రిజర్వాయర్లు నింపాలని, వీలైతే కొత్త రిజర్వాయర్ల నిర్మాణానికి స్థల పరిశీలన చేసి ప్రతిపాదనలు తయారు చేయాలని జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి అధికారులకు సూచించారు. జిల్లాలో కెసి కెనాల్ కింద అతి పెద్ద ఆయకట్టుఉందని, కెసికి ఉన్న అనుమతి మేరకు 32 టిఎంసిల నీటిని వినియోగించుకునేలా చూడాలన్నారు. గురువారం కర్నూలు జిల్లా పరిషత్ 1,2,3,4,7 స్థాయి సంఘం సమావేశం జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. 5 పగిద్యాల జడ్పిటిసి దివ్యా, 6వ స్థాయి సంఘం హోలగుంద జడ్పిటిసి కురువ బుజ్జమ్మ అధ్యక్షతన నిర్వహించారు.

ఈ సందర్భంగా జడ్పీ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి మాట్లాడారు. వరదల కారణంగా ఇప్పటికేతుంగభద్ర, కృష్ణ నదుల నుంచి సుమారు 1000 టిఎంసిల నీరు వృధాగా సముద్రం పాలయిందని, అదే రిజర్వాయర్లు నిర్మిస్తే వాటిని సద్వినియోగం చేసుకోవచ్చని తెలిపారు. జిల్లాలో ప్రధాన ఆయకట్టుగాఉన్న కెసి కెనాల్ కింద జనవరికి నీరు అందడం లేదని, నీరు నిల్వ ఉండేలా రిజర్వాయర్ల నిర్మాణానికిఅధికారులు ముందు చూపుగా స్థలాల గురి ్తంపు, ప్రభుతా ్వనికి ప్రతిపాదనలు చేయాలన్నారు. తాము కూడాసిఎం దృష్టికి తీసుకెళ్తామని చెప్పారు. కెసి కెనాల్ నీటి ద్వారా కర్నూలు, నంద్యాల, కడప జిల్లాలకు నీరు అందుతుందని దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టి నీరు అందించాలన్నారు. పెట్నికోట, గుండ్రేవుల, తదితర రిజర్వాయర్లునిర్మిస్తే లిఫ్టుల ద్వారా పంటల సాగు, తాగు నీరు అందించవచ్చు అన్నారు. అంతేకాక పరిశ్రమలకుకూడా ఉపయోగపడి అభివృద్ధి సాధించవచ్చున్నారు. గ్రామీణ రహదారులు అధ్వానంగా ఉన్నాయనిఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ శాఖ అధికారులు సత్వర చర్యలు తీసుకుని బాగు చేయాలన్నారు. గ్రామీణ సడక్ యోజన కింద రోడ్లు పూర్తి చేయాలన్నారు. గత సమావేశాల ప్రతిపాదనలు పునరావృతం కాకుండా చూడాలన్నారు. టెండర్లు పిలిచి పనులు వెంటనే చేపట్టాలన్నారు. కోడుమూరు మండలానికి నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలన్నారు. జిల్లా స్థాయి అధికారులు పాఠశాలను, గ్రామాల్లో ఆకస్మిక తనిఖీలుచేసి పర్యవేక్షణ చేయాలన్నారు. రైతులకు ఈ క్రాప్ బుక్కింగ్‌పై అవగాహన పెంచి 100 శాతం మంది రైతులకు న్యాయం జరిగేలా చూడాలని, ఆర్‌బికెల్లో వివిఎల జాగ్రత్తగా పని చేయాలని వ్యవసాయ శాఖ అధికారులను సూచించారు. కొత్త పల్లి మండలంలోని సంగమేశ్వరం, కొలను భారతి క్షేత్రాలను టూరిజం శాఖ వారు అభివృద్ధి చేయాలని, రోడ్డు, బస్సు సౌకర్యం మరింత పెంచాలని ఆయా శాఖల అధికారులకు సూచించారు.



**అధికారుల గైర్హాజరుపై చైర్మన్ అసహనం :** కొన్ని శాఖల అధికారుల సైతం హాజరు కాకపోవడంతో ఆ శాఖల పని తీరును కింది స్థాయి అధికారులు నివేదికలతో వచ్చారు. గత మూడు సమావేశాలకు..

# బాటిల్ పెట్టు.. నోట్లు నింపు

**(మొదటి పేజీ తరువాయి)** ఒక వేళ సిరియస్ అయితే వెంటనే కర్నూలులోని ప్రవేటు ఆసుపత్రులకు పంపించి కమీషన్లను దండుకుంటున్నారు. ప్రభుత్వాలు వైద్యం కోసం కోట్లాది రూపాయలను వ్యయం చేస్తున్నప్పటికి ప్రజలు మాత్రం సాధారణ జ్వరాలకు కూడ ఆర్ఎంపిల వద్దకు పరుగులు పెడుతున్నారంటే ప్రభుత్వం అందిస్తున్న వైద్యసేవలు ఎంతవరకు విశ్వాసపాత్రంగా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు. ఆర్ఎంపిల క్లీనిక్‌లలో ఎటువంటి వసతులు లేకపోయినప్పటికి సైలెన్ బాటిల్‌ను మాత్రం చెట్లకు వేలాడదీసి పెడుతున్నారంటే వారికి ఉన్న డిమాండ్ ఎటువంటిదో ఊహించుకోవచ్చు. ఆర్ఎల్ బాటిల్, రెండు ఇంజక్షన్లు వేస్తే వెయ్యి రూపాయల బిల్లు చెల్లించాల్సిందేనని ఒక రోగి వాపోయారు. ఫస్ట్ ఎయిడ్ చేయాల్సిన ఆర్ఎంపిలు వైద్యం పేరుతో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతుంటే నివారించే అధికారులే కరువయ్యారు. ప్రపంచంలో ఎక్కడైన చెట్లకు పెట్టి సైలెన్ బాటిల్ ఎక్కించే విధానం ఉంటుందా, వైద్యసేవలు జంతువులకా, మానవులకా అనే రీతిలో ప్యాపిలిలోని ఆర్ఎంపిలు వైద్యం అందిస్తున్నారని చెప్పవచ్చు. కోట్లాది రూపాయలతో నిర్మించిన ప్రభుత్వాసుపత్రిలో వైద్య సేవలను అందించే సిబ్బంది లేరా, మందులు లేవా మరి ఎందుకు ప్రజలు ఎటువంటి వసతులు లేని ఆర్ఎంపిల వద్దకు పరుగులు పెడుతున్నారో వైద్య,ఆరోగ్యశాఖ అధికారులు ఆలోచించారు. కనీసం ఆర్ఎంపిలు అందించే రీతిలో కూడ ప్రభుత్వ వైద్యులు ప్రజలకు సేవలు చేయలేక పోవడం శోచనీయం. ఇప్పటికైన ప్యాపిలిలో పుట్టగోడుగుల్లా వెలిసిన ఆర్ఎంపిల వైద్యదందాలపై విచారించి తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరారు.

## వరద నీటిని సద్వినియోగం చేసుకుందాం..



**(మొదటి పేజీ తరువాయి)** గైర్హాజరవుతున్నఐటిడిఏ పిఒకు నోటీసులు జారీ చేయాలని జడ్పి చైర్మన్ అధికారులను సూచించారు.

**జెడ్పిటిసిల సమస్యలు విన్నపాలు:**

1. కొత్తపల్లి మండలంలోని గిరిజన ప్రధాన జీవనాధారమైన అటవిలోకి పంపేందుకు ఆ శాఖ వారు అనుమతించాలన్నారు.కొలనుభారతి, సంగమేశ్వరం క్షేత్రాలను టూరిజం శాఖ కింద అభివృద్ధి చేయాలని కొత్తపల్లి జడ్పిటిసి సుధాకర్ రెడ్డి అధికారుల దృష్టికి తెచ్చారు.
2. పాఠశాల్లో మధ్యాహ్నభోజనం సరిగ్గా ఉండటం లేదుని, పిల్లలు ఇంటి నుంచి తెచ్చుకుని తింటున్నారని, అధికారులు చర్యలు తీసుకోవాలని కర్నూలు,దొర్నిపాడు జడ్పిటిసిలు సమావేశం దృష్టికి తెచ్చారు.
3. గ్రామీణ రహదారులు అధ్వానంగా ఉన్నాయని, ఎమ్మిగనూరు, మహానది జడ్పిటిసిలు తెలిపారు.
4. కోడుమూరు పట్టణం, గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్య అధికంగా ఉందని, శాశ్వత పరిష్కారం చూ పాలని కోరారు. 5.దేవనకొండ మండలంలోని గ్రామీణ రోడ్లు, విద్యుత్, తాగునీరు సమస్య తరుచూ ఉంటుదని తెలిపారు.
6. ఆత్మకూరు వెళ్లే దారిలో వెంకాయ్యపల్లె ఎల్లమ్మ వద్ద బ్రిడ్జి, గార్గేయపురం రోడ్డు మరమ్మతులు చేయాలని జడ్పిటిసి కోరారు.సమావేవంలో జిల్లా పరిషత్ సిఇఒ జి.నాసరరెడ్డి, డిప్యూటీ సిఇఒ వెంకట సుబ్బారెడ్డి, పంచాయతీరాజ్ శాఖ ఎస్ఇ సుబ్రహ్మణ్యం, ఆర్ అండ్ బి ఎస్ఇ శ్రీధర్‌రెడ్డి,వ్యవసాయ శాఖ జెడి వరలక్ష్మి, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ నాగేవ్వరావు, డిఇఒ రంగారెడ్డి, వివిధ శాఖల అధికారులు, జిల్లా పరిషత్ సూపరింటెండెంట్లు వివిధ మండలాల జడ్పిటిసిలు, కో ఆప్షన్ సభ్యులు, అన్ని శాఖల అధికారులు జడ్పీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఈరన్నస్వామి రాజగోపురం నిర్మాణానికి విరాళం అందజేత



**కౌతాళం, ఆగస్టు25, ప్రభాతవార్త ;** మండలంలోని ఉరుకుంద ఈరన్నస్వామి రాజగోపురం నిర్మాణానికి ఆదోనికి చెందిన బోయ వీరేష్ మరియు బోయ అంజినమ్మ రూ.1,00,116 చెక్కు రూపంలో గురువారం విరాళంగా అందజేశారు. దాతలకు దేవస్థాన ఆలయ అధికారులు వారికి స్వామివారి దర్శనం కల్పించి, స్వామివారి శేషవస్త్రాలు, లడ్డూ ప్రసాదాలు, బాండును అందించి పూలాలతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈరన్నస్వామి వారి రాజగోపురం నిర్మాణానికి విరాళం అందజేయాలని మొక్కుకోవడం జరిగిందన్నారు. ఇందులో భాగంగానే అందజేశామని చెప్పారు. మున్ముందు కూడా ఆలయ అభివృద్ధికి సహాయ సహకారాలు అందజేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ మల్లికార్జున, దేవస్థాన సిబ్బంది ఉన్నారు.

## విషాహారం తిని జింక మృతి

**వెల్దుర్తి, ఆగస్టు25, ప్రభాతవార్త :** వెల్దుర్తి పట్టణ సమీపంలోని జాతీయరహదారి ప్రక్కన గల పొలాల్లో(నారాయణశెట్టి బావి) వద్ద గురువారం ఓ జింక చనిపోవడాన్ని గమనించిన రైతులు ఫారెస్టు అధికారులకు సమాచారం ఇవచ్చారు.ఫారెస్టు బీట్ ఆఫీసర్ శకుంతల పశువైద్యాధికారిణి శాంతలతతో కలిసి అక్కడకు చేరుకున్నారు.జింకకు డాక్టర్ పోస్టుమార్టం నిర్వహించారు.జింక విషాహారం తిని మరణించినట్లు వైద్యురాలు తెలిపారు.జింకకు అక్కడే రైతులతో కలిసి దహనసంస్కారాలు చేశారు.

## ఘనంగా బి.పి.మండల్ 104వ జయంతి వేడుకలు

**ఆదోనిలీగల్, ఆగస్టు25, ప్రభాతవార్త ;** కర్నూలు జిల్లా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గురువారం స్థానిక కార్యాలయంలో బి.పి.మండల్ 104వ జయంతి వేడుకలను నాయకులు ఘనంగా నిర్వహించారు. ముందుగా బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు గుడిసె శివన్న మండల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక న్యాయం పరిరక్షకుడు, బిహార్ మాజీ ముఖ్యమంత్రి, ఓబీసీ రిజర్వేషన్‌ల పితామహుడు బి.పి.మండల్ అని కొనియాడారు. 75 యేళ్లు పూర్తి అయిన ఓబీసీలకు మాత్రం కులగణన చేయకపోవడం చాలా విడ్డూరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నరసింహులు, తులసి తదితరులు పాల్గొన్నారు.

## మిరప సాగు పై విద్యార్థులకు అవగాహన



**బనగానపల్లెరూరల్, ఆగస్టు25, ప్రభాతవార్త:** పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వృక్ష శాస్త్ర అధ్యాపకురాలు వసుంధర ఆధ్వర్యంలో 13మంది విద్యార్థులు ప్రాజెక్టు వర్క్‌ను గురువారం పూర్తి చేశారు.ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో డిగ్రీ ప్రథమ సంవత్సరం చదువుతున్న 13 మంది విద్యార్థులు యాగంటిపల్లె కృషివిజ్ఞాన కేంద్ర పరిధిలోని యాగంటిపల్లె గ్రామంలో మిరప పంట సాగు పై నాలుగు వారాలు పరిశీలన నిర్వహించారు.వారు ప్రాజెక్టు పూర్తయిన అనంతరం సిద్దాంత వ్యాసాన్ని కూడా తయారు చేసుకున్నారు.అలాగే యాగంటిపల్లెలో ప్రతి ఇంటిలో వివరాలను అడిగి తెలుసుకుని మిరప సాగు,మెళకువలను రైతుల స్థితిగతులను తెలుసుకున్నారు.సచివాలయం వద్ద తగిన వివరాలు అడిగి సేకరించారు.కృషివిజ్ఞాన కేంద్రంలో రైతులు పండిస్తున్న పంటల వివరాలను సేకరించారు.ఈ కార్యక్రమానికి గురువారం నాటికి పూర్తిచేసి పాఠశాల,కళాశాలలో నిర్వహించిన ఒక ప్రత్యేక సమావేశంలో విద్యార్థులు తాము చేసిన కార్యక్రమాలు సేకరించిన వివరాలు,ఇతర రిపోర్టులను అందరితో పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ స్వర్ణలతదేవి,అధ్యాపకులు విజయకుమారి, నీతమ్మ, కోటేశ్వరరావు, ఉమామహేశ్వరరెడ్డి,నరేంద్రనాథ్‌రెడ్డి,మహేశ్వరరెడ్డి,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి సీపీఐ రాష్ట్ర మహాసభలు

**బనగానపల్లెరూరల్, ఆగస్టు25, ప్రభాతవార్త:** సీపీఐ పార్టీ 27వ రాష్ట్ర మహాసభలు ఈనెల 26వ తేది నుండి నాలుగు రోజులపాటు విశాఖపట్నంలోని సిరిపురం నందు గల గురజాడ కళాక్షేత్రం నందు నిర్వహింపబడుతాయని సీపీఐ నేతలు సంజీవులు,బాలకృష్ణ,శివయ్య,గిరిజన సమాఖ్య కార్యదర్శి కాలింగిరి రాముడులు తెలిపారు.గురువారం పార్టీ కార్యాలయం వద్ద ఈ మేరకు గోడపత్రికలను విడుదల చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ మహాసభలకు పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా,జాతీయ కార్యవర్గ సభ్యులు రాజా,జాతీయ కార ్యదర్శి కె.నారాయణ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణ,పార్టీ రా ష్ట్ర సహాయ కార్యదర్శులు సత్యనారాయణ,ముప్పాళ్ల నాగేశ్వరరావు,సినీ సంగీత దర్శకులు వందేమాతరం శ్రీనివాస్ తదితరులు పాల్గొననున్నట్లు వారు తెలిపారు.ఈ మహాసభలకు బనగానపల్లె నియోజకవర్గం నుండి సీపీఐ పార్టీ నాయకులు,కార్యకర్తలు,ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి సమావేశాలను విజయవంతం చేయాలని వారు కోరారు.

## వరుణుడి కోసం పూజలు

**కొత్తపల్లె, ఆగస్టు25, ప్రభాతవార్త:** మండల పరిధిలోని లింగాపురం గ్రామంలో గురువారం వరుణుడి కోసం పూజలు నిర్వహించారు.గ్రామ నడిబొడ్డులో వెలసిన బొడ్రాయికి 101బిందెల నీళ్లపోసి గ్రామంలోని అన్ని దేవతలకు కాయకర్పూరం సమర్పించి రైతులు పంటలువేసుకుని వరుణుడి కోసం ఎదురుచూస్తున్నామని



## వైసిపి ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయి



**మద్దికర, ఆగస్టు 25, ప్రభాతవార్త :** రాష్ట్రంలో పరిపాలన సాగిస్తున్న వైసిపి ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని జిల్లా టిడిపి నాయకులు,మాజీ జడ్‌పిటిసి సభ్యులు జామేదర్ రాజన్నయాదవ్,తెలుగు యువత తాలుక అధ్యక్షులు చంద్రశేఖర్‌గౌడ్,వైపి గోపినాథ్‌లాల్‌లు అన్నారు. గురువారం మద్దికెరలో వారు విలేకర్లతో మాట్లాడుతూ ప్రతిపక్ష నేత తెదేపా జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు కుప్పం పర్యటనలో భాగంగా అన్నాక్యాంటీన్‌ను ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకోగా వైసిపి పార్టీకి చెందినపలువురు అన్నాక్యాంటీన్‌లపై దాడి చేసి ధ్వంసం చేశారని అధికార దాహంతో అధికార పార్టీ అరాచకాలు సృష్టిస్తుందని రాబోవు రోజుల్లో రాష్ట్ర ప్రజలు తగిన బుద్ది చెబుతారన్నారు. రాష్ట్రంలో ఫ్యాక్షన్ రాజకీయాలు పెంచుతూ శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తున్నారని వైకాపా నిరంకుశ వైఖరిపై తాము ప్రజల్లోకి వెళతామన్నారు. అభద్రత భావంతో ఉద్దేశపూర్వకంగా చంద్రబాబును అడ్డుకునేందుకు విధ్వంసం సృష్టించడం సరైంది కాదన్నారు. రోజురోజుకు రాష్ట్రంలో వైసిపిప్రభుత్వంపై ప్రజల్లో నమ్మకం సన్నగిల్లుతుందన్నారు. రాబోవు ఎన్నికల్లో ప్రజలు తెదేపాకు పట్టం కడతారన్నారు. అన్నాక్యాంటీన్‌ల ప్రారంభోత్సవాన్ని అడ్డుకున్న వారు పేదల నోట్లో మట్టికొట్టారని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో నాయకులు రంగయ్య,లక్ష్మినారాయణ,టైలర్ అలీ,వితోబ, రామాంజినేయులుతో పాలు పలువురు వున్నారు.

## వైకాపా ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయి

**- తెదేపా మండల కన్వీనర్ అశోక్ యాదవ్**



**ఆలూరు, ఆగస్టు 25, ప్రభాతవార్త :** వైకాపా ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని ఆలూరు తెదేపా మండల కన్వీనర్ అశోక్ యాదవ్,వాణిజ్య సెల్ రాష్ట్ర కార్యదర్శి నారాయణ, నరసప్ప, సురేంద్రలు అన్నారు. గురువారం పట్టణంలోని తెదేపా కార్యాలయంలో వారు విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ కుప్పంలో వైకాపా అరాచక పాలన కొనసాగుతుందని పోలీసులను అడ్డుపెట్టుకుని అన్నక్యాంటీన్‌లను ధ్వంసం చేయడం తగదని హెచ్చరించారు. తెదేపా కార్యకర్తలపై దాడిచేసిన వారిని అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లకుండ వారిని ఇంటికి తీసుకెళ్లడం సరికాదన్నారు. మూడేళ్ల వైకాపా పరిపాలనలో రౌడీలను పోషిస్తూ దౌర్జన్యాలు పెట్రేగిపోతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రజలు వైకాపా ప్రభుత్వానికి గుణపాఠం చెబుతారని వారు పేర్కొన్నారు. ఈ సమావేశంలో నాయకులు దేవేంద్ర,చంద్రశేఖర్,భాస్కర్,జగన్,రామాంజి తదితరులు పాల్గొన్నారు.

## ఇది ఉపాధ్యాయులను నిర్భంధించడమే



**మిడుతూరు, ఆగష్ట 25, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులపై నిర్భంధం కొనసాగిస్తున్నదని యు.టి.యఫ్.మండల ప్రధాన కార్యదర్శి పరమేశ్వరుడు ఆరోపించారు. సి.పి.యస్.రద్దు చేస్తామని సి.యం.హామీ ఇచ్చి అమలు చేయకుండా ఉద్యమబాట పట్టిన ఉపాధ్యాయులను నిర్భంధించడం అన్యాయమన్నారు. ఇప్పటికైన ప్రభుత్వం సి.పి.ఎస్.ను రద్దు చేసి యం.పి. ఎమ్మెల్యేలకు పించన్లను కొనసాగిస్తున్నట్లుగా ఉద్యోగులకు పెన్సన్ సౌకర్యం కలుగజేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## రాష్ట్రస్థాయి సదస్సును జయప్రదం చేయండి

**వెల్దుర్తి, ఆగస్టు25, ప్రభాతవార్త :** స్కీ ం కార్మికుల రాష్ట్రస్థాయి సదస్సును జయప్రదం చేయాలని ఏపి అంగన్‌వాడీవర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధానకార్యదర్శి జె.లలితమ్మ కోరారు.స్థానిక ఎస్సీ బాలురవసతి గృహం ఆవరణలో గురువారం ఆమె అంగన్‌వాడీవర్కర్లతో కలిసి సదస్సుకు స ంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు.ఈ సందర్భంగా లలితమ్మ మాట్లాడుతూ సెప్టెంబర్4న కడప పట్టణంలోని వైఎస్సార్ ఆడిటోరియంలో ఈ సదస్సు నిర్వహిస్తున్నారన్నారు.స్కీం కార్మికులకు సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలన్నారు.సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు కనీసవేతనం అమలు చేయాలన్నారు.కేంద్రప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి,ఉద్యోగభద్రత కల్పించాలని ఆమె డిమాండ్ చేశారు.అంగన్‌వాడీవర్కర్స్,ఆశావర్కర్స్, మధ్యాహ్నభోజనపథకం,వైద్యమి త్రలు,ప్రభుత్వపాఠశాలల్లో పనిచేసే స్కావెంజర్స్,హాస్టల్‌వర్కర్స్ డిమాండ్స్‌పై సదస్సులో చర్చించి భవిష్యత్ ప్రణాళిక రూపొందిస్తారన్నారు.ఈ కార్యక్రమంలో స్కీం వర్కర్స్ అనుబంధ కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం దిష్టిబొమ్మ దగ్ధం



**పత్తికొండ, ఆగస్టు25, ప్రభాతవార్త :** పత్తికొండ నియోజకవర్గం, పట్టణంలో టీడీపీ కార్యాలయం నుండి నాలుగు స్తంభాల వరకు టీడీపీ నాయకులు,కార్యకర్తలు ర్యాలీగా వచ్చి సీఎం దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.కుప్పంలో అన్న క్యాంటీన్ ప్రారంభోత్సవాన్ని అడ్డుకుని ధ్వంసం చేసినందుకు నిరసనగా పత్తికొండలో సీఎం దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా టీడీపీ నాయకులు బత్తిని లోక్‌నాథ్,రామనాయుడులు మాట్లాడుతూ కుప్పంలో జరిగినటువంటి అన్న క్యాంటీన్ ప్రారంభోత్సవాన్ని అడ్డుకుని దానిని ధ్వంసంచేసిన వైసీపీ నాయకులను అరెస్ట్ చేయాలని వారు డిమాండ్ చేశారు.పేదలకు తక్కువ ధరతో అన్నంపెట్టే అన్నక్యాంటీన్‌ను వైసీపీ అడ్డుకోవడం దురదృష్టకరమని వారు పేర్కొన్నారు.రాష్ట్రంలో రౌడీలు రాజ్యమేలుతున్నారని వారు ఆరోపించారు.పేదలకు వారు అన్నం పెట్టరు పెట్టేవారిని పెట్టనివ్వరని ఇలాంటి వారిని ఏమనాలన్నారు.ఇలాంటి సీఎంను దుర్మర్గపు సీఎమని పేద ప్రజలకు అన్నపెట్టలేని సీఎమని,పేదవాడు కడుపు నింపుకోవడానికి అతి తక్కువ ధరలతో ఆకలిని తీర్చుకోవడానికి అన్న క్యాంటీన్‌ను ఏర్పాటును అడ్డుకోవడం సిగ్గుచేటన్నారు.సీఎం రాష్ట్రంలో ప్రజాకర్షక పాలన కాకుండా రాక్షస పాలన చేస్తున్నారని వారు ఆరోపించారు.పేదవారు మూడు పూటలా అన్నం తినాలని,కూటి కోసమే కోటి విద్యాలని ఆనాడు పెద్దలన్నరన్నారు.సీఎం పోలీసులను అడ్డుపెట్టుకుని పరిపాలన సాగిస్తున్నారని,ప్రతిపక్ష పార్టీ వారి పై అక్రమ కేసులు బనాయించి కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నారని వారు ఆరోపించారు.రాబోయే రోజుల్లో పేదప్రజలు ఇలాంటి సీఎంకి తగిన బుద్ది చెబుతారన్నారు.రాష్ట్రంలో దళితులు,మహిళల పట్ల దాడులు,దౌర్జన్యాలు ఎక్కువయ్యాయని వారన్నారు.ఇలాంటి ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయని వచ్చే ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు నరసింహయాదవ్,ఉచ్చురప్ప,అశోక్,హరి,కొండగెరి రమేష్,మునినాయుడు,పందికోన సుధాకర్,కృష్ణమూర్తి,మీరాహుసేన్,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళపై దుర్బాషలు వ్యక్తిపై కేసునమోదు

**కోవెలకుంట్ల, అగస్టు 25, ప్రభాతవార్త :** వర్షపు నీరు విషయంలో మహిళలను దుర్భాషలు అడారని అమె పిర్యాదు చేయడముతో వ్యక్తిపై కేసు నమోదు చేశామని యస్ఐచంద్రశేఖరరెడ్డి చెప్పారు. అమడాల గ్రామంలో వర్షపు నీరు విషయంలో అదేగ్రామానికి చెందిన చెంచులమోహన్ అనే వ ్యక్తి దుర్భాషలు అడారని అమె పిర్యాదు చేయడము అతనిపై కేసు నమోదు చేశామని యస్ఐ చెప్పారు.

## వైసిపి పాలనను చూసి ఓర్వలేక అసత్యాలు పలుకుతున్నారు



**అర్‌లింగందిన్నె(కోవెలకుంట్ల), అగస్టు 25, ప్రభాతవార్త :** మా ప్రభుత్వంలో ప్రజలకు అన్ని వర్గాలవారు సుభీక్షంగా ఉంటే చూడాలేక నిత్యము అసత్యాలు పలుకడము తెలుగు దేశం నాయకుల ఊతపదాలుగా మారాయని యంయల్ఎ కాటసాని.రామిరెడ్డి అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వంలో బాగంగా గురువారము సాయంత్రము 3గంటలకు సంజామల మండలంలోని అర్‌లింగం దిన్నె గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు.ఇందులో యంయల్ఎ ఎంతో ఓర్పుతో ఇంటింటికి తిరుగుతూ ప్రతి ఒక్కరిని పేరు పేరున పలుకరించాడు. అందరికి సంక్షేమ పలాలు అందుతున్నాయా ఎవరికైన ఏ పథకమైన రాక పోతే చెప్పాలని దానిని యుద్దప్రాతిపదికన చేయిస్తామని చెప్పారు. అయితే ప్రభుత్వం మీకు చేస్తు సంక్షేమాని చూసి ఓర్వలేక అసత్యాలు పలుకుతున్నారని చెప్పారు. 2024 ఎన్నికుల తెలుగు దేశం పార్టికి చివరి ఎన్నికలని చెప్పారు.అవి ముగిస్తే అపార్టి బంగాళాఖాతముల కలిసి పోతుందని చెప్పారు. ఈకార్యక్రమంల యంపిడిఓ విజయకుమారరెడ్డి గ్రామ నాయకుడు శివరామిరెడ్డి, జెడ్‌పిటిసి సభ్యులు మల్కిరెడ్డివెంకటసుబ్బారెడ్డి, ముక్కమల్ల ఉపసర్పంచు పోచావెంకటరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఏఐసిసి సెక్రటరీని కలిసిన మండల ప్రెసిడెంట్



**హొళగుంద, ఆగస్టు 25, ప్రభాతవార్త :** అనంతపురం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన భారత్ జోడో యాత్ర సమావేశంలో ఆల్‌ఇండియా కాంగ్రెస్ కమిటీ కార్యదర్శి (ఏఐసిసి) మోయప్పన్‌ను హొళగుంద కాంగ్రెస్ పార్టీ మండల ప్రెసిడెంట్ అమానుల్లా గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అమానుల్లా మాట్లాడుతూ మండలంలోని పార్టీ స్థితిగతుల గురించి మోయప్పన్‌కు వివరించారు. అలాగే మండలంలోని రోడ్లు,నీరు సమస్య,జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ఉపాధ్యాయుల గురించి ఆయన దృష్టికి తీసుకెళ్లారు. రాహుల్‌గాంధీ సెప్టెంబరు 7నుండి ప్రారంభించే భారత్‌జోడో పాదయాత్రకు ప్రతిఒక్కరు భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

## పంటలపై రైతులు జాగ్రత్తలు తీసుకోవాలి



**ఆలూరు, ఆగస్టు 25, ప్రభాతవార్త :** పంటలపై రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఏడిఎ సునీత అన్నారు. గురువారం ఆలూరులో ప్రభాతవార్తతో ఏడిఎ సునీత,ఏఓ వెంకటేశ్వరగౌడ్‌లు మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గ పరిధిలో ప్రస్తుతం బెట్ట పరిస్థితుల్లో పత్తిపంటలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గత 20రోజుల నుండి వర్షాభావం కారణంగా ప్రతిపంట బెట్ట పరిస్థితులను ఎదుర్కొంటుందన్నారు. అంతేకాకుండ భూమి నుండి పోషకాల లభ్యత తక్కువగా ఉంటుందని, పెరుగుల లోపిస్తుందని,సూక్ష్మ పోషకాల లోపాలు కూడ కనిపిస్తాయన్నారు. కావున పోషకాలను ముఖ్యంగా నత్రజని,పోటాష్ ఎరువులను పిచికారి రూపంలో అందించాలన్నారు. మొక్కపూత,పిందె,కాయ దశలలో ఉంటే మూడు,నాలుగుసార్లు వారం నుండి పదిరోజుల వ్యవధిలో పోషకాలను పిచికారి రూపంలో మొక్కలకు అందించాలన్నారు.

## ప్రతిబిడ్డ చదువుకోవాలన్నదే జగనన్న ధ్యేయం



**తుగ్గలి, ఆగస్టు 25, ప్రభాతవార్త :** ప్రతిబిడ్డ చదువుకోవాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని శభాష్‌పురం మాజీ సర్పంచ్ హనుమంతు అన్నారు. గురువారం గుడిసె గుప్పరాళ్ల గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో నాడు-నేడు పథకం కింద రూ.20లక్షల అభివృద్ధి పనులకు విద్యాకమిటీ చైర్మన్ కెఈ నాగవేణిలతో కలిసి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పత్తికొండ శాసనసభ్యురాలు కంగాటి శ్రీదేవమ్మ సహకారంతో శభాష్‌పురం గ్రామ పంచాయతీలో అనేక అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. నేడు గుడిసె గుప్పరాళ్ల గ్రామంలో ఎమ్మెల్యే చొరవతో నాడు-నేడు పథకం కింద రూ.20లక్షలతో అభివృద్ధి పనులకు భూమిపూజ చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. జగనన్న ప్రభుత్వంలో విద్యకు పెద్దపీఠ వేసిందన్నారు. నాడు-నేడు కార్యక్రమంలో భాగంగా పాఠశాలల రూపురేఖలు మారాయని జగనన్న ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల శాతం ఎంతగానో పెరిగిందన్నారు. ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులకు విద్యను భోదిస్తున్నారన్నారు. పేదవర్గాలకు చెందిన ప్రతిబిడ్డ చదువుకోవాలనే కాంక్షతో జగనన్న అమ్మఒడి,విద్యాదీవెన,విద్యాకానుక వంటి పథకాలను ప్రవేశపెట్టారన్నారు. పేదవర్గాల సంక్షేమం కోసం జగనన్న ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తుందన్నారు. ఈ కార ్యక్రమంలో ఉపాధ్యాయులు కవిత,కళ్యాణి,సచివాలయ సిబ్బంది,ఫీల్డ్ అసిస్టెంట్ సందీప్,వాలంటరీలు,వైసిపి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కుప్పంలో చంద్రబాబు పర్యటనను అడ్డుకోవడం దారుణం



**పత్తికొండ, ఆగస్టు 25, ప్రభాతవార్త :** కుప్పంలో వైసిపి గూండాలు అన్నాక్యాంటీన్‌లు ధ్వంసం చేసి మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పర్యటనను అడ్డుకోవడం దారుణమని టిఎన్‌టియుసి రాష్ట్ర కార్యదర్శి గుడిసె నరసింహులు మండిపడ్డారు. గురువారం ఆయన మాట్లాడుతూ సిఎం జగన్ ప్రమాణస్వీకారం చేసిన దగ్గర నుంచి ప్రజావేదిక కూల్చివేతతో మొదలైన అతని విధ్వంసాలు నేటికీ కొనసాగుతూనే ఉన్నాయన్నారు. అభివృద్ధి,నిర్మాణాలు చేతకావు కనీసం పేదలకు పట్టెడు అన్నం పెట్టలేని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని అన్నారు. ప్రజాస్వామ్య దేశంలో రాజ్యాంగం కల్పించిన హక్కులు కాలరాసే హక్కు నీకు ఎవరిచ్చారని నిలదీశారు.

## ఎమ్మెల్యే రాజాసింగ్‌పై నాన్‌బెయిలబుల్ కేసు నమోదు చేయాలి

**నందికొట్కూరు, ఆగష్ట 25, ప్రభాతవార్త:** మహమ్మద్ ప్రవక్తపై అనుచిత వ్యాఖ్యాలు చేసిన తెలంగాణ రాష్ట్ర గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్‌పై నాన్ బెయిలబుల్ కేసు నమోదు చేసి శిక్షించాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. గురువార ం సి.ఐ.సుధాకర్‌రెడ్డికి వినత పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతు ముస్లీంల మనోభావాలు దెబ్బతినేలా వ్యాఖ్యా ్యలు చేసిన ఎమ్మెల్యేను బిజేపి బహిష్కారించి పదవికి రాజీనామా చేయించాలని వారు కోరారు. కార్యక్రమంలో అవాజ్ కమిటీ నాయకులు అబుబకర్, సలాంఖాన్, సి.పి.యం.నాయకులు నాగేశ్వర్‌రావు,సి.పి.ఐ (యం.యల్)లిబరేషన్ పార్టీ నాయకులు వెంకటేశ్వర్లు, మాలమహానాడు నాయకులు అచ్చన్న, డా.రాజు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీగిరిలో సాంస్కృతిక కార్యక్రమాలు



**శ్రీశైలంప్రాజెక్టు, ఆగస్టు25, ప్రభాతవార్త :** శ్రీశైలం దేవస్థానం నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా(నిత్య కళారాధన కార్యక్రమంలో బాగంగా)గురువారంనాడు డా.వల్లి మరియు వారి బృందం హైదరాబాదు వారిచే మణిపురి స ంప్రదాయ నృత్య ప్రదర్శన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.కాగా ఆలయ దక్షిణ మాడవీదిలోని నిత్యకళారాధన వేదిక వద్ద సాయంకాలం 6 గంటల నుండి ఈ మణిపురి సంప్రదాయ నృత్య కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో గణపతి కౌత్యం,శ్రీశైలవాస,మహిషాసురమర్దిని పలు అష్టాకాలకు నక్షత్ర,అఖిల,రుచిత,మనస్వి,నందిని గౌతమి తదితరులు నృత్య ప్రదర్శన చేశారు.కాగా శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్ని పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ ధర్మపథం కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.

## పంటల నమోదుకు గడువును పెంచాలి

**కౌతాళం, ఆగస్టు25, ప్రభాతవార్త ;** పంటల నమోదుకు సెప్టెంబర్ 30వ తేదీ వరకు గడువును పెంచాలని రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు కె.మల్లయ్య ప్రభుత్వాన్ని కోరారు. ఈమేరకు గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత యేడాది పంటల నమోదును వ్యవసాయ అధికారులు సరిగా నమోదు చేయలేదన్నారు. దీంతో ఆ క్రాపింగ్ బుకింగ్‌లో చేయించున్న రైతులకు క్రాప్ ఇన్సూరెన్స్ డబ్బులు రాలేదన్నారు. పంటల నమోదులో చాలా అవకతవకలు జరిగాయని, రైతు ఒక పంట వేస్తే వేరొక పంట వేసినట్లు వ్యవసాయ అధికారులు గుర్తించి క్రాప్ ఇన్సూరెన్స్ డబ్బులు తెప్పించారన్నారు. భూములు లేకపోయినా క్రాప్ ఇన్సూరెన్స్ డబ్బులు వచ్చాయన్నారు. ఇలాంటి మరలా జరగకుండా పగడ్బందీగా అర్హులైన రైతులకే పంటల నమోదు చేసుకునేలా చూడాని కోరారు. ఈ సమావేశంలో రైతుసంఘం మండల కార్యదర్శి మేలిగిరి ఈరన్న, రైతుసంఘం నాయకులు వీరేష్, వలి, లక్ష్మి, బడేసాబ్, అయ్యప్ప, అంజి, మారయ్య తదితరులు పాల్గొన్నారు.



## తుతూ మంత్రంగా సర్వసభ్య సమావేశం



సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపిపి కుసుమలత

**కొత్తపల్లె,ఆగస్టు25,ప్రభాతవార్త:** స్థానిక ఎంపిడివో కార్యాలయం మీటింగ్‌హాల్‌లో జరిగిన మండల సర్వసభ్య సమావేశం ఎంపిపి కుసుమలత అధ్యక్షతన గురువారం తుతూ మంత్రంగా జరిగింది. ముందుగా ఆయా శాఖల అధికారులు వారి వెంట తెచ్చుకున్న ప్రగతి మాత్రమే చదివి వినిపించారు.ఎక్కడేగాని ప్రజా సమస్యల పైన కాని,గ్రామాల అభివృద్ధి పైగాని ఏ ప్రజా నాయకుడు మాట్లాడ కపోవడం గమనార్హం.అయితే ముందుగా వ్యవసాయశాఖ,ఆర్డబ్ల్యూఎస్,అంగన్‌వాడీ,విద్యాశాఖ,వెలుగు,పంచాయతీరాజ్,ఆర్టీసీ,అటవీశాఖ అధికారులు తమ నివేదికలు చదివి వినిపించారే తప్ప ముందస్తు కార్యాచరణ గురించి ఎక్కడ చెప్పకపోవడం దురదృష్టకరమని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు.అయితే వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందుతుండగా ఏ ఒక్క డాక్టర్ సర్వసభ్య సమావేశానికి హాజరుకాకపోవడం చర్చనీయాంశంగా మారింది. ఎంపిడివో మేరీ,పీఆర్ ఏఈ రామచంద్రయ్య, ఏపీఎం పుల్లయ్య తదితర అధికారులు పాల్గొన్నారు.

## వినాయక విగ్రహాల ఏర్పాటులో నిబంధనలు తప్పనిసరి



మాట్లాడుతున్న ఎస్ఐ పీరయ్య

**ఆదోనిలీగల్, ఆగస్టు25, ప్రభాతవార్త ;** వినాయక పండగ సందర్భంగా వినాయక విగ్రహాల ఏర్పాటులో ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరిగా ప్రతి ఒక్కరు పాటించాలని త్రీటౌన్ ఎస్ఐ పీరయ్య అన్నారు. గురువారం ఆయన 'ప్రభాతవార్త'తో మాట్లాడారు. ఇనాయక మండప, విగ్రహాల ఏర్పాటులో చట్టపరమైన అనుమతులు కచ్చితంగా తీసుకోవాలన్నారు. డీజేలకు అనుమతులు లేవన్నారు. విద్యుత్ అధికారుల అనుమతులు, ఏయే స్థలాల్లో వినాయక విగ్రహాలు ఏర్పాటు చేస్తున్నారో ఆయా యజమానుల అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. ఇతర మతస్థుల యొక్క మనోభావాలు దెబ్బతినకుండా చూడాల్సిన బాధ్యత నిర్వాహకులపై ఉందన్నారు. రాత్రి 10 గంటల్లోపు పూజలు పూర్తి చేయాలని, రాత్రుల్లో వినాయక విగ్రహాలకు వర్షం నీరు తగలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మైకుల సౌండ్ తగ్గించి పూజలు నిర్వహించాలని, నిమజ్జనం రోజున 10 యేళ్లలోపు పిల్లలు పాల్గొనకూడదని, మద్యం సేవించి పాల్గొనరాదన్నారు.

## ఉపాధ్యాయ సంఘాల నాయకులకు పోలీసు నోటీసులు



నోటీసులు చూపుతున్న ఉపాధ్యాయ సంఘాల నాయకులు

**తుగ్గలి,ఆగస్టు 25,ప్రభాతవార్త :** సిపిఎస్ రద్దు చేసి పాత ఫించన్ స్కీం పథకాన్ని ప్రభుత్వం అమలు చేయాలని సెప్టెంబరు 1వ తేదీన పెన్షన్ విద్రోహ దినంగా పాటిస్తూ విజయవాడలో ధర్నాకు ఉపాధ్యాయ సంఘాల నాయకులు పిలుపునివ్వడంతో ఆ ధర్నా కార్యక్రమంలో పాల్గొనకూడదని పోలీసులు ఉపాధ్యాయ సంఘాల నేతలు,యుటిఎఫ్ మండల అధ్యక్షుడు చాంద్‌భాషా,మాజీ జిల్లా కౌన్సిలర్ ఆర్ ప్రసాద్ బాబు,ఎస్‌టియు మండల అధ్యక్షుడు లాల్‌స్వామి,ఏపిటిఎఫ్ మండల భాధ్యులు లోకనాథ్‌లను పోలీసులు నోటీసులు జారీ చేశారు. ఈ సందర్భంగా గురువారం ఉపాధ్యాయ సంఘాల నాయకులతో ఎస్ఐ మల్లికార్జున మాట్లాడుతూ ఉద్యోగ సంఘాలు తలపెట్టిన చలో విజయవాడ కార్యక్రమానికి వెళ్లకూడదని హెచ్చరించారు. ఉపాధ్యాయ సంఘాలు ధర్నాకు వెళ్తే పలు సెక్షన్‌లపై కేసు నమోదు చేస్తామన్నారు. అనంతరం ఉపాధ్యాయ సంఘాల నాయకులు మాట్లాడుతూ విజయవాడకు వెళ్లకూడదని పోలీసులు ముందస్తుగా నోటీసులు జారీ చేయడంపై ఉపాధ్యాయ సంఘాల నేతలు తీవ్రంగా ఖండించారు. తమ న్యాయమైన సమస్యల కోసం పోరాటాలు చేస్తున్నామన్నారు. ఉపాధ్యాయ సంఘాలు చేస్తున్న న్యాయమైన డిమాండ్లు పరిగణలోకి తీసుకుని సిఎం జగన్ తమకు న్యాయం చేయాలన్నారు. శాంతియుతంగా తలపెట్టిన ధర్నాకు పోలీసులచే తమ హక్కులను కాలరాసేందుకు రాష్ట్ర ప్రభుత్వం పూనుకోవడం చాలా దుర్మార్గమన్నారు.

## జగన్ అరాచక పాలనకు చరమగీతం పాడే రోజులు దగ్గర పడ్డాయ్



మాట్లాడుతున్న టీడీపీ సీనియర్ నాయకులు ఉలిగయ్య

**కౌతాళం, ఆగస్టు25, ప్రభాతవార్త ;** సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అరాచక పాలనకు చరమగీతం పాడే రోజులు దగ్గర పడ్డాయని టీడీపీ సీనియర్ నాయకులు ఉలిగయ్య పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం స్థానిక నివాసంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ పేదోడి కడుపు నింపాలనే ఆలోచనతో ఆరోజు కుప్పలో అన్నాక్యాంటీన్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి వెళ్లిన టీడీపీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబునాయుడిని అడ్డుకొని, అన్నా క్యాంటీన్‌ను రౌడీ మూకలతో విధ్వంసం సృష్టించడం దారుణమన్నారు. జెడ్ ప్లస్ కేటగిరి ఉన్న చంద్రబాబునాయుడు మీదకు దాడికి పాల్పడుతూ ప్రోత్సహిస్తున్న జగన్ నువ్వు ఎలక్షన్ ముందు పాదయాత్ర చేసినప్పుడు అధికారం టీడీపీది, అప్పుడు మా అధికారపక్ష నాయకుడు చంద్రబాబు ఒక్క పిలుపు ఇచ్చి ఉంటే నువ్వు పాదయాత్ర చేసేవాడివా అని ప్రశ్నించారు. నేడు అధికారమదంతో వైఎస్సార్సీపీ ప్రభుత్వం రాష్ట్రంలో అలజడులను సృష్టిస్తోందని, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందన్నారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని, త్వరలోనే తగిన బుద్ధి చెబుతారన్నారు. ఇకనైనా ఇలాంటి నీచరాజకీయాలు మానుకోవాలన్నారు. ఈ సమావేశంలో నాయకులు గోవిందు, బాబు, నగేష్, మూకయ్య, చిన్నా, ప్రకాష్, మణి పాల్గొన్నారు.

## ప్రార్థించే పెదవుల కన్నా..సాయం చేసే చేతులు మిన్న..!

### - జడ్‌పిటిసి విరుపాక్షి



మొలగవల్లి గ్రామపెద్దలకు రూ.20వేలు అందిస్తున్న జడ్‌పిటిసి

**చిప్పగిరి,ఆగస్టు 25,ప్రభాతవార్త :** ఆలూరు మండలంలోని మొలగవల్లి గ్రామంలో ఎస్‌సి కాలనీలో మారెమ్మ దేవాలయం పునర్నిర్మాణానికి జడ్‌పిటిసి విరుపాక్షి రూ.20వేలు విరాళంగా ఇవ్వడం జరిగింది. గురువారం మొలగవల్లి గ్రామపెద్దలు శ్రీనివాసులు, మారెన్న,ఉల్తెప్ప,లింగన్న,హరీష్,చలపతి నరసన్న,కిట్టన్న,కోదండ, రంగన్న,పెద్దలు చిప్పగిరి జడ్‌పిటిసి విరుపాక్షి వద్దకు వచ్చి తమ గ్రామంలో ఎస్‌సికాలనీ నందు ఉన్న మారెమ్మ అవ్వ దేవాలయం పున:నిర్మాణం చేస్తున్నామని తమవంతు సహాయం చేయవలసిందిగా జడ్‌పిటిసిని కోరారు. జడ్‌పిటిసి విరుపాక్షి తనవంతు సహాయంగా రూ.20వేలు అందించడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ దైవకారానికి ఎప్పుడు తాను ముందుంటానని లోకకళ్యాణార్థం గ్రామాల్లో ప్రజలు దేవాలయాలు నిర్మిస్తారని ప్రజలు సుఖసంతోషాలు,పాడిపంటలతో ఉండేందుకు ఆధ్యాత్మిక మార్గంలో నడవాలని అన్నారు. ఇది చాలా మంచి కార్యమని అందుకు తనవంతు సహాయంగా విరాళం ఇచ్చినట్లు తెలిపారు.

## నేడు జాతీయక్రీడాదినోత్సవం సందర్భంగా క్రీడాపోటీలు ప్రారంభము



ఎంఇఓ సుభాన్

**పగిడ్యాల, అగస్టు 25, ప్రభాతవార్త :** జాతీయ క్రీడాదినోత్సవం సందర్భవంగా 26, 27 తేదీలలో క్రీడాపోటీలు నిర్వహిస్తున్నట్లు మండల విద్యాధికారి, క్రీడాపోటీల గౌరవాధ్యక్షులు సుభాన్ గురువారం తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మండల కేంద్రమైన పగిడ్యాల జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలల సముదాయములోని పాఠశాలలోని 1వ తరగతి నుంచి 10వ తరగతి చదువుతున్న బాల,బాలికలకు జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించుకుని పగిడ్యాల క్రీడామైదానంలో క్రీడాపోటీలు నిర్వహిస్తున్నామన్నారు. క్రీడాపోటీలు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేపట్టడం జరిగిందన్నారు. ఈ క్రీడాపోటీలలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, బాల,బాలికలు పాల్గొని విజయవంతం చేయాలనీ క్రీడాపోటీల గౌరవాధ్యక్షులు సుభాన్ కోరారు. ఈ కార్యక్రమంలో పగిడ్యాల జెడ్పీపాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఛైర్మెన్ మదుసూధన రావు, మండల క్రీడా కో-అర్డినేటర్ కె.మధుసూధనరెడ్డి, క్రీడా శ్రీ తోకల పీతాంబరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ షాపులు తనిఖీ..మందులపై విచారణ..!



విచారణ చేస్తున్న జిల్లా ఔషధ నియంత్రణ అధికారి పర్విన్ సుల్తానా

**మద్దికెర,ఆగస్టు 25,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన మద్దికెరలో గురువారం మెడికల్ షాపులను(మందుల దుకాణాలు)జిల్లా ఔషధ తనిఖీ అధికారి షేక్‌పర్విన్ సుల్తానా తనిఖీలు చేపట్టారు. రెండ్రోజుల క్రితం మద్దికెరలోని స్థానిక కొండమ్మబావి సమీపంలో వివిధ కంపెనీలకు చెందిన ఔషధాలను గుర్తుతెలియని వ్యక్తులు పారవేసి తగలబెట్టారని కొన్ని పత్రికల్లో రావడంతో ఈమేరకు కర్నూలు నుండి ఆమె గ్రామానికి చేరుకుని స్థానిక ప్రజల నుండి సమగ్ర విచారణ చేపట్టారు. మందులు ఎక్కడి నుండి వచ్చాయి..ఎవరు పారవేశారు..ఎవరు తగలబెట్టారు.. అన్నదానిపై విచారించి నిజానిజాలు తెలుసుకున్నారు. ఇదే విషయంపై పంచాయతీ కార్యదర్శి శ్రీహరి,మేస్త్రి అనిల్‌కుమార్‌లను విచారణ చేపట్టారు. అనంతరం గ్రామంలోని ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లి అక్కడ ప్రభుత్వం అందిస్తున్న మందుల వివరాల రికార్డులను తనిఖీ చేపట్టారు. అలాగే మందుల దుకాణాలను తనిఖీ చేపట్టి వివరాలు సేకరించారు. ఎవరైనా సరే ప్రభుత్వ అనుమతి లేని మందులను రోగులకు ఇవ్వకూడదన్నారు. షాపుల్లో ప్రభుత్వ నిబంధనలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యులు నాగేష్,మహమ్మద్ రశీద్, స్థానికులు చంద్రశేఖర్‌గౌడ్‌తో పాటు పలువురు వున్నారు.

## ఉద్యోగులు పోలీసులకు సహకరించాలి : ఎస్ఐ అబ్దుల్ జహీర్



**హొళగుంద,ఆగస్టు 25,ప్రభాతవార్త :** రాష్ట్రంలోని ఉద్యోగస్తులు సెప్టెంబరు 1న మిలీనియర్ మార్చ్ మరియు సిఎం నివాసం ముట్టడి కార్యక్రమానికి వెళ్లే ఉద్యోగులకు ఎలాంటి పోలీసు అనుమతి లేదని ఎస్ఐ అబ్దుల్ జహీర్ అన్నారు. ఈ సందర్భంగా గురువారం సాయంత్రం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఆయన విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఎస్ఐ మాట్లాడుతూ ప్రైవేటు వాహనదారుల యజమానులు బాడుగకు వెళ్లాల్సి వస్తే పోలీసులకు సమాచారం అందించి వెళ్లాలని సూచించారు. అలాగే మండలంలోని దేవాలయాలు,మసీదులు,చర్చిలకు నిర్వాహకులు సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. వాహనదారులు తమ బండ్లపై ఉన్న చలానాను తప్పనిసరిగా మీసేవా కేంద్రానికి వెళ్లి తమబండి నంబరు చెప్పి చలానాలు కట్టాలని కోరారు. ఏఎస్ఐ శ్రీనివాసులు,పోలీసులు పాల్గొన్నారు.

## పాఠశాల తనిఖీ చేసిన యం.పి.డి.ఓ.



మధ్యాహ్న భోజనం తనిఖీ చేస్తున్న యం.పి.డి.ఓ.

**నందికొట్కూరు,ఆగష్టు 25,ప్రభతవార్త:** మండల పరిధిలోని జంగంపాడు గ్రామంలోని మండల పరిషత్ ప్రాధిమిక పాఠశాలను మండల అభివృద్ధి అధికారి శోభారాణి గురువారం అకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థుల హాజరు శాతం, మధ్యాహ్న భోజనం పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతు ఉపాధ్యాయులు తప్పని సరిగా సమయపాలన పాటించాలి, అలాగే విద్యార్థులకు మెను ప్రకారం నాణ్యమైన ఆహారాన్ని ఇవ్వాలని అలాగే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఈఓఆర్డీ సుబ్రమణ్యంశర్మ, సచివాలయ సిబ్బంది పాల్గొనానరు.

## రూ.6లక్షల 75వేలకు పలికిన కూరగాయల వేలంపాట



వేలంపాట నిర్వహిస్తున్న దృశ్యం

**దేవనకొండ,ఆగస్టు 25,ప్రభాతవార్త :** కుంకనూరు గ్రామ పంచాయతీ దినసరి కూరగాయల మార్కెట్ వేలం పాట గ్రామ సర్పంచ్ ఈరమ్మ,డిఎల్‌పిఓ శ్రీకాంత్ చౌదరి,ఈఓపిఆర్‌డి సూర్యనారాయణ, పంచాయతీ కార్యదర్శిల ఆద్వర్యంలో బహిరంగ వేలంపాట నిర్వహించారు. ఈ వేలంపాటలో ఆరుమంది సభ్యులు పాల్గొనగా కుంకనూరు గ్రామానికి చెందిన మాల రమేష్ రూ.6లక్షల75వేలకు వేలంపాట పాడి దక్కించుకున్నాడు. గతంలో కొద్ది ఈసారి వేలపాట అధిక ధర పలకడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామప్రజలు పాల్గొన్నారు.

## నాడు-నేడు ద్వార ప్రభుత్వ పాఠశాలలకు మహార్థశ

:- ఎంపిపి బూర్ల సుభాషిణి



భూమిపూజ చేస్తున్న ఎంపిపి బూర్ల సుభాషిణి

**ఆలూరు,ఆగస్టు 25,ప్రభాతవార్త :** నాడు-నేడు పథకం ద్వార ప్రభుత్వ పాఠశాలలకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మహార్థశ కల్పించారని ఆలూరు ఎంపిపి బూర్ల సుభాషిణి అన్నారు. గురువారం పట్టణంలోని డిపిఎఫ్ పాఠశాలలో మనబడి నాడు-నేడు పనులకు భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి బూర్ల సుభాషిణి మాట్లాడుతూ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం సహకారంతో రూ.31.5లక్షలతో చేపట్టనున్న వివిధ నిర్మాణ పనులకు ఎంపిడిఓ అల్లాబకాష్‌తో కలిసి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి బూర్ల సుభాషిణి విద్యార్థులకు మద్యాహ్న భోజన పథకం వడ్డించి రుచి చూశారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనంతో పాటు మెనూ ఖచ్చితంగా పాటించాలని ప్రధానోపాధ్యాయుడు బసవరాజుకు సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డుమెంబర్లు వరుణ్‌కుమార్,రాజశేఖర్, వైకాపా నాయకులు సుందర్‌రాజు,గజ్జాలప్ప,సంపత్, శేకప్ప,మంజు,వన్నప్ప, అమృత తదితరులు పాల్గొన్నారు.

## ఈ-పంట నమోదు చేసుకోవాలి : ఏడిఏ



పంట నమోదును పరిశీలిస్తున్న అధికారులు

**కాచాపురం(మంత్రాలయం), ఆగస్టు 25,ప్రభాతవార్త:** మండల పరిధిలోని అన్ని గ్రామాల రైతులు తప్పకుండా ఈ-పంట నమోదును చేసుకోవాలని ఏడిఏ మహమ్మద్‌ఖాద్రి అన్నారు.గురువారం మండల పరిధిలోని కాచాపురం,రాంపురం, 52-బసాపురం,చిలకలడోణ, కలుదేవకుంట తదితర గ్రామాల్లో చేస్తున్న ఈ-పంట నమోదును పరిశీలించారు.ఈ సందర్భంగా ఏడిఏ మాట్లాడుతూ ఈ-పంట నమోదు చేసుకోవడం ద్వారా పంటనష్ట పరిహారం,సున్నావడ్డీ,రైతుభరోసా నిధులు,రైతులు సాగుచేసిన పంటకు కనీస మద్దతుధర,బ్యాంకులలో పంట ఋణాలు తీసుకోవచ్చని తెలిపారు.ఈ-పంట నమోదుకు సెప్టెంబర్ 5వ తారీఖు ఆఖరి తేదీగా ప్రభుత్వం నిర్ణయించినట్లు చెప్పారు.అదేవిధంగా పిఎం కిసాన్,ఈకెవైసి చేయించుకోవడానికి ఈనెల చివరి వరకు ప్రభుత్వం అవకాశం కల్పించినట్లు వెల్లడించారు.మండలంలో ఇంకా సుమారు 3500 మంది రైతులు ఈకెవైసి చేసుకోలేదని స్పష్టం చేశారు.కాబట్టి రైతులందరూ తప్పకుండా ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందడానికి ఈ-పంట నమోదు మరియు ఈకెవైసి చేయించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ సలహా మండలి ఛైర్మెన్ విశ్వనాథ్‌రెడ్డి,వ్యవసాయాధికారి జీరా గణేష్,ఏఈఓ నరసింహుడు,విఏఏలు రాఘవేంద్ర,హైమావతి, లక్ష్మిరెడ్డి,ఎంపిఈఓ రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## ఆస్పరిలో శ్రీసాయి కంటిక్లినిక్ ప్రారంభోత్సవం

**ఆస్పరి,ఆగస్టు 25,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఆస్పరిలో స్థానిక చౌరస్తాలో పగంటి రాజు నిర్వహిస్తున్న శ్రీ సాయి కంటి క్లినిక్,ఆప్టికల్ షాపును గురువారం ముఖ్యఅతిథులుగా శ్రీశైలం ట్రస్టు బోర్డు సభ్యులు విరుపాక్షయ్య స్వామి,వైసిపి నాయకులు పాల్గొని ప్రారంభోత్సవం చేశారు. ముందుగా విరుపాక్షయ్య స్వామికి పూలమాలతో స్వాగతం పలికారు. అనంతరం షాపులో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ సాయి ఐక్లినిక్ ఆప్టికల్స్‌ను ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కెడిసిసి డైరెక్టర్ మూలింటి రాఘవేంద్ర,సొసైటీ చైర్మన్ కట్టెల గోవర్ధన్,మండల కన్వీనర్ పెద్దయ్య,మాజీ మండల కన్వీనర్ రామాంజనేయులు,సొసైటీ సిఈఓ అశోక్,మండల కోకన్వీనర్ పురుషోత్తమ్‌రెడ్డి,ప్రభాకర్‌రెడ్డి,శివారెడ్డి,నరసన్న,తిమ్మప్ప,ప్రకాష్,శివ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణయమైన ఆహారం ఇవ్వాలి

**నందికొట్కూరు,ఆగష్టు 25,ప్రభాతవార్త:** పాఠశాల మరియు హాస్టళ్ళలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన ఆహారం ఇవ్వాలని అలాగే పెరిగన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు పెంచాలని ఏ.ఐ.యస్.యఫ్.నాయకులు డిమాండ్ చేశారు. గురువారం తహసీల్దార్ రాజశేఖర్‌బాబుకు వినతి పత్రం అందజేశారు. ఈ సంధర్భంగా జిల్లా కార్యదర్శి మహానంది, తాలుకా కార్యదర్శి దినేష్ మాట్లాడుతు ప్రభుత్వ పాఠశాలలో హాస్టల్‌లో ఉంటు చదువుకుంటున్న పేద విద్యార్థులకు సి.యం.పాదయాత్రలో ఇచ్చిన హామీల మేరకు నాణ్యమైన భోజనం అంధించాలని, అరకొరగా ఉన్న మెస్ చార్జీలను పెంచాలని డిమాండ్ చేశారు. ఎంతో కాలంగా పెండింగ్‌లో ఉన్న కాస్మోటిక్ చార్జీలు చెల్లించాలని లేని పక్షంలో ఆంధోళనలు చేపడుతామని వారు తెలిపారు. కార్యక్రమంలో నరేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలు తెలియజేయాలి

**ఆదోని రూరల్,ఆగస్టు 25,ప్రభాతవార్త :** అర్హులైన ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలు తెలియజేసి అందేలా చూసుకోవాల్సిన భాధ్యత పంచాయతీ కార్యదర్శులపై ఉందని ఎంపిడిఓ గీతావాణి అన్నారు. గురువారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయం నందు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల్లో వాలంటరీలు నిర్లక్ష్యంగా పనిచేస్తున్నారని నిర్లక్ష్యం వదిలి ప్రజలకు మంచిసేవలు అందించాలని అలాగే సచివాలయానికి ప్రత్యేక వాలంటరీ సర్వీసులు తీసుకురావాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్‌డి జనార్థన్,ఏఓ శేఖర్,పంచాయతీ కార్యదర్శులు నాగరాజు,చంద్ర,వేణుగోపాల్ రెడ్డి,మంజు,సురేష్,చంద్రకళభాయ్,వనజ,వాలంటరీలు తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేసి..ప్రాణదాతలు కావాలి..!

**పత్తికొండ,ఆగస్టు 25,ప్రభాతవార్త :** ప్రతిఒక్కరు రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని జర్నలిస్ట్ మంజునాథ్ అన్నారు. పత్తికొండకు చెందిన జర్నలిస్ట్ మంజునాథ్‌కు గురువారం జనవిజ్ఞాన వేదిక సంస్థ ఆద్వర్యంలో అనంతపురంలో ఎమ్మెల్సీ వెన్నపూస గోపాల్‌రెడ్డి, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రచార కార్యదర్శి హరిప్రసాద్‌లు మంజునాథ్‌ను శాలువాలు, పూలమాలతో సత్కరించారు. ఇప్పటివరకు 14సార్లు రక్తదానం చేయడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. ప్రతిఒక్కరు రక్తదానంపై అవగాహన పెంపొందించుకుని ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడానికి రక్తదానం చేయాలని మంజునాథ్ పిలుపునిచ్చారు.

## విద్యార్థి నాయకులపై దాడి చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలి

**ఆలూరు,ఆగస్టు 25,ప్రభాతవార్త :** విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని శాంతియుతంగా బంద్ చేస్తూ నిరసన తెలుపుతున్న ఎస్‌ఎఫ్ఐ కృష్ణాజిల్లా కార్యదర్శి పవన్‌పై విచక్షణ రహితంగా దాడిచేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలని మాజీ ఎస్‌ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు మైనా,మండల అధ్యక్షుడు పోతురాజులు అన్నారు. గురువారం పట్టణంలోని డా.బి అంబేద్కర్ సర్కిల్ నందు వారు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని,నూతన జాతీయ విద్యావిధానం రద్దు చేసి పాఠశాల విలీన ప్రక్రియ ఆపాలని,సంక్షేమ హాస్టల్‌లో విద్యార్థులకు మెస్,కాస్మోటిక్ చార్జీలు పెంచాలని,డిఎస్‌సి నోటిఫికేషన్ విడుదల చేసి ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయాలని,పెంచిన బస్‌చార్జీలను వెంటనే తగ్గించాలని వివిధ డిమాండ్లతో విద్యారంగంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని ఈ నెల 23న వామపక్ష విద్యార్థి సంఘాలు బంద్‌కు పిలుపునివ్వడం జరిగిందన్నారు. శాంతియుతంగా చేపట్టిన బంద్ నేపథ్యంలో కృష్ణాజిల్లా కార్యదర్శి పవన్‌పై పోలీసులు దాడి చేయడంతో పవన్ గాయపడి ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరంగా మారిన నేపథ్యంలో విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగిందన్నారు. రాష్ట్రప్రభుత్వం విద్యారంగ సమస్యలు పరిష్కరించడం చేతకాక పోలీసులతో విద్యార్థి నాయకులపై దాడి చేయడం అమానుషమని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. పవన్‌పై దాడి చేసిన పోలీసులను సస్పెండ్ చేయాలని లేనిపక్షంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్ఐ మాజీజిల్లా సహాయ కార్యదర్శి గోవర్దన్,మండల సహాయ కార్యదర్శి గిరిమూర్తి,రవి,విరుపాక్షి,మల్లి,నరసింహ,పవన్,గాదిలింగ తదితరులున్నారు.

## పాఠశాలలో దొంగతనం..

**మద్దికెర,ఆగస్టు 25,ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఎం అగ్రహారం మెయిన్ పాఠశాలలో గుర్తుతెలియని వ్యక్తులు పాఠశాల బాత్‌రూం తాళాలు పగలగొట్టి అందులోని సామాగ్రిని ధ్వంసం చేసి బల్బులు,ఫ్యాన్లు ఎత్తుకెళ్లినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంజినేయులు తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ రోజుమాదిరిగా పాఠశాల తాళం తెరిచి చూడగా పాఠశాలలో వస్తువులు చోరీకి గురైనట్లు గుర్తించామని అయితే అవి నాడు-నేడు పనుల కింద అభివృద్ధి చేసిన పనులల్లో ఫ్యాన్లు,ఇతర సామాగ్రి చోరీకి గురైనట్లు గుర్తించామని అంతేకాకుండ విద్యుత్ సరఫరా కాకుండ వైర్లను కట్ చేయడం జరిగిందన్నారు. ఈ మేరకు మద్దికెర పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశామన్నారు. నింధితులపై చర్యలు తీసుకోవాలనికోరారు.

## పంట నమోదును పరిశీలించిన అధికారులు

**మిడుతూరు,ఆగష్టు 25,ప్రభాతవార్త:** మండలంలోని పీరుసాహెబ్‌పేట గ్రామ పరిధిలోని జరుగుతున్న పంటనమోదు కార్యక్రమాన్ని నందికొట్కూరు డివిజన్ వ్యవసాయ అధికారి విజయశేఖర్ పరిశీలించారు. ప్రతి గ్రామంలో రైతులు వారు వేసిన పంటను ఈ పంటలో నమోదు చేయించుకోవాలని, గ్రామస్థాయి సిబ్బంది రైతు వేసిన పంట దగ్గర వుండి పంట నమోదు చేయాలని అధికారి సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయశాఖ అధికారి పీరునాయక్, వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## రేషన్ సక్రమంగా అందడంలేదు

**పత్తికొండ,ఆగస్టు25,ప్రభాతవార్త:** ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రజలకు రేషన్ బియ్యం సక్రమంగా పంపిణీ జరగడంలేదని సీఎం ప్రతిష్టాత్మకంగా ప్రకటించిన గడప వద్దకు రేషన్ అందిస్తామని ప్రకటించిన మేనిఫెస్టోలోని నవరత్నాలలో ఒకటి రాలిపోయిందని సీపీఐ మండల కార్యదర్శి రాజాసాహెబ్ అన్నారు.సీపీఐ ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ప్రజా పంపిణీ వ్యవస్థలో రేషన్ డీలర్ వద్ద పది నుండి 15రోజులపాటు డీలర్లు పంపిణీ చేసేవారు.అయితే వైకాపా అధికారంలోకి వచ్చినప్పటి నుండి ప్రజల ఇంటి వద్దకు వచ్చి డోర్ డెలివరీ చేస్తామని చెప్పి ప్రభుత్వం వాహనాలను ఏర్పాటు చేయడం జరిగింది.క్షేత్రస్థాయిలో పేదప్రజలకు బియ్యం సక్రమంగా అందడంలేదని డోర్ డెలివరీ వాహనాలు కాలనీలలోకి ఎప్పుడు వస్తాయని తెలియక ప్రజలు ఎదురు చూస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పేదలకు బియ్యం సక్రమంగా అందేలా చూడాలని లేనిపక్షంలో సీపీఐ ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు తిమ్మయ్య,రంగన్న,కాశి,కారన్న,పెద్దఈరన్న,నెట్టేకంటయ్య,ఎంకేసుంకన్న,మాదన్న,మురళీ తదితరులు పాల్గొన్నారు.

## వాహనాల పన్నుపై అవగాహన



**ఆదోనిటౌన్, ఆగస్టు25, ప్రభాతవార్త ;** ఆదోని ఆర్టీఓ కార్యాలయంలో గురువారం భారీ వాహన యజమానులతో వాహన పన్ను బకాయిల గురించి ఆర్టీఓ శివారెడ్డి సమావేశం నిర్వహించారు. వాహన పన్ను కట్టని దాదాపు 165 వాహనాల లిస్టును ఆదోని వాహన తనిఖీ అధికారులకు, వాహన యజమానుల సంఘ సభ్యులకు ఇవ్వడం జరిగింది. ఐదు సంవత్సరాల నుంచి పన్ను కట్టనివాహన రిజిస్ట్రేషన్‌లు అన్నింటినీ రద్దు చేయడం జరుగుతుందన్నారు. పన్ను కట్టని వాహనాలు తనిఖీల్లో పట్టుబడితే 200 శాతం వరకు ఫెనాల్టీ కట్టాల్సి వసు ందని, కావునా వాహన యజమానులందరూ సకాలంలో పన్నులు చెల్లించి రవాణాశాఖకి సహకరించాలన్నారు. ఈ సమావేశంలో మోటార్ వాహన తనిఖీ అధికారులు శిశిరాదీప్తి, సుధాకర్‌రెడ్డి, భారీ వాహనాల యజమానుల సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## కుప్పంలో అన్నక్యాంటీన్ కూల్చివేతను ఖండిస్తున్నాం-తెదేపా

**వెల్దుర్తి,ఆగస్టు25,ప్రభాతవార్త :** చిత్తూరు జిల్లా కుప్పంలో తెదేపా జాతీయ అధ్యక్షులు నారాచంద్రబాబునాయుడు ప్రారంభించాల్సిన అన్నక్యాంటీన్‌ను గురువారం వైకాపా శ్రేణులు కూల్చడాన్ని మండల తెదేపా తరపున ఖండిస్తున్నామని మండల తెదేపా అధ్యక్షులు టి.ఇ.బలరాంగౌడ్ అన్నారు.స్థానిక తెదేపా కార్యాలయంలో బలరాంగౌడ్ మండల తెదేపా నాయకులు,కార్యకర్తలతో కలిసి పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుప్పంలో తెదేపా అధినేత చంద్రబాబు పర్యటనకు వైకాపా అడుగడుగుని అడ్డంకులు సృష్టిస్తుందన్నారు.రెండోరోజు పర్యటనలో భాగంగా పాతబస్టాండ్ వద్ద ఉన్న అన్న క్యాంటీన్‌ను చంద్రబాబు ప్రారంభించాల్సి ఉండగా వైకాపా శ్రేణులు ధ్వంసం చేయడం ఏమిటన్నారు.గత తెదేపా ప్రభుత్వంలో ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆనాడు చేపట్టిన పాదయాత్రను తమ పార్టీ అధినేత, తెదేపా శ్రేణులు ఎవరు అడ్డుకోలేదనే విషయాన్ని ఆయన గుర్తుచేశారు.వైకాపా ప్రభుత్వం కక్షపూరిత చర్యలకు,దౌర్జన్యాలకు పాల్పడుతుందన్నారు.పేద,మధ్యతరగతి కుటుంబీకులకు వైకాపా ప్రభుత్వం చేస్తున్న బాదుడుతో కుటుంబజీవనం కష్టతరమైతుందన్నారు.రాష్ట్రప్రజలంతా వైకాపా చేస్తున్న ఆగడాలను గమనిస్తున్నారన్నారు.రాబోవు రోజుల్లో ప్రజలు తెదేపాకు పట్టం కట్టడం ఖాయమన్నారు.ఈ కార్యక్రమంలో తెదేపా సీనియర్ నాయకులు వీరభద్రుడు,నారాయణగౌడ్,మాజీ జడ్పీటిసి ఐజయ్య,యం.బజారు,మండల తెలుగుయువత అధ్యక్షులు సుధాకర్‌గౌడ్,రాఘవేంద్రగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### కుప్పంలో అన్నా క్యాంటిన్‌ను ధ్వంసం చేసి బాబును అడ్డుకున్న వారిపై చర్యలు తీసుకోవాలి

**నందికొట్కూరు,ఆగష్టు 25,ప్రభాతవార్త:** కుప్పంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ప్రారంభించడానికి సిద్దంగా ఉన్న అన్నా క్యాంటిన్‌ను వైకాపా నాయకులు ధ్వంసం చేయడాన్ని తెలుగుదేశం పార్టీ నాయకులు తీవ్రంగా ఖండించారు. గురువారం స్తానిక పార్టీ కార్యాలయంలో టిడిపి అధికార ప్రతినిధి కాకరవాడ చిన్న వెంకటస్వామి, ఎస్సీ సెల్ నాయకులు జయసూర్య, మాజీ కౌన్సిలర్ ముర్తుజావలి మాట్లాడుతు పేదల కడుపు నింపేందుకు ఏర్పాటు చేసిన కాంటిన్‌ను ధ్వంసం చేయడమంటే పేదల నోటికాడి కూడును మూర్ఖపు ముఖ్యమంత్రి లాగేసుకున్నట్లేనని, పేదవాళ్ళని పట్టించుకోని సి.యం.పెట్టేవారిపై దాడులు చేయించి ఆనంద పడుతున్నాడని, దీనికి ప్రజలు బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయని వారు తెలిపారు. సమావేశంలో టిడిపి నాయకులు చిన్నరాజు, రాజు, కళాకర్ తదితరులు పాల్గొన్నారు.

### చంద్రబాబుపై దాడి చేయడం దారుణం

**ఆస్పరి,ఆగస్టు 25,ప్రభాతవార్త :** కుప్పం నియోజకవర్గంలో అన్నా క్యాంటీన్ ప్రారంభోత్సవానికి వెళ్తున్న టిడిపి అధినేత,మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును అడ్డుకుని అన్నాక్యాంటీన్‌ను వైసిపి నాయకులు ధ్వంసం చేయడం దారుణమని టిడిపి యువ నాయకులు సతీష్‌కుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రమైన ఆస్పరిలో స్థానిక గాంధీ పార్కు ఆవరణలో తెలుగు యూత్ కార్యదర్శి ఉపేంద్ర యాదవ్ అధ్యక్షతన విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ పేదోడి కడుపు నింపాలనే ఆలోచనతో ప్రతిపేదోడి కడుపు సల్లగా ఉండాలని కుప్పంలో అన్నాక్యాంటీన్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి వెళ్లిన టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబునాయుడును అడ్డుకుని అన్నాక్యాంటీన్‌ను రౌడీ మూఖలతో విధ్వంసం సృష్టించడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రాజ్‌గోపాల్,బాబు,షేక్షావలి,కృష్ణ,తెలుగు యువత నాయకులు గోవర్ధన్,షారుక్ తదితరులు పాల్గొన్నారు.

## ముగింపు దశకు ఆలయ పున:నిర్మాణ పనులు

**దేవనకొండ,ఆగస్టు 25,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన దేవనకొండలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయ పున:నిర్మాణ పనులు ముగింపు దశకు చేరుకున్నాయి. ఆలయ గోపురంపై అనేక స్వామి వార్ల విగ్రహాలు పూర్తికాగా శ్రీ వెంకటేశ్వర స్వామి విగ్రహ పనులు వేగవంతంగా పూర్తయ్యాయి. ఆలయ పున:నిర్మాణ పనులు చాలా వేగవంతంగా జరిగేందుకు గ్రామస్తులు,నిర్వాహకుల సహకారంతోనే జరిగాయి.

## ఫాతిమానగర్ అడోరేషన్ అధ్వర్యంలో వాటర్ ప్లాంటు ప్రారంభం

పెగడపల్లి - ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం నర్సింహునిపేట గ్రామంలో గురువారం ఫాతిమానగర్ అడోరేషన్ అధ్వర్యంలో వాటర్ ప్లాంటును ఎంపీపీ గోలి శోభ సురేంధర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ఫాతిమానగర్ అడోరేషన్ స్వచ్ఛంద సేవ సంస్థ అధ్వర్యంలో ప్రజల అవసరాల కోసం బోర్‌లు, వాటర్ ప్లాంట్‌లు, కుట్టు మిషన్‌ల శిక్షణ కార్యక్రమాలలో ముందు ఉంటుందని, అడోరేషన్ సంస్థ ప్రతి నిధులను అభినంధించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నెరువట్ల బాబుస్వామి, రైతు బంధు మండల అధ్యక్షులు ఉప్పుగండ్ల నరేంధర్ రెడ్డి, ఉప సర్పంచ్ చంద్రరెడ్డి, సంస్థ ప్రతినిధులు సిస్టర్ దీప్తి, సిస్టర్ టేసీ, మర్రి మల్లేశం, శ్రీనివాస్ రెడ్డి, రూప, స్రవంతి, ఆరుణ, రమేష్, టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కనుకయ్య, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు. ప్లాంట్‌కు సహకరించిన దాతలు యాళ్ల రాంరెడ్డి, ఎడవెల్లి రాజిరెడ్డి, ఇటిక్యాల మల్లయ్య లకు ప్రజాప్రతినిధులు, సంస్థ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు.

## లేబర్ కోడ్ అమలు చేయవద్దని వినతి

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :




కేంద్ర ప్రభుత్వం 2020, 2021లలో రాష్ట్రాలతో, కార్మిక సంఘాలతో చర్చించకుండా 4లేబర్ కోడ్‌లను పార్లమెంట్‌లో ఆమోదించిందని, లేబర్ కోడ్ అమలు చేయవద్దని కోరుతూ ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో రాష్ట్ర కార్మిక శాఖ ఆధ్వర్యంలో ఆర్డీఓకు గురువారం వినతి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 4లేబర్ కోడ్‌లను కొన్ని రాష్ట్రాలు అమలు చేయమని ప్రకటించాయని, కొన్ని రాష్ట్రాలు ఇంకా ఏ నిర్ణయం తీసుకోలేదన్నారు. తెలంగాణ రాష్ట్రం ఈ లేబర్ కోడ్‌లను అమలు చేయవద్దన్నారు. ఈ లేబర్ కోడ్‌లను అమలు చేయవద్దని దేశంలోని అన్ని కార్మిక సంఘాలు అనేక ఆందోళనలు, సమ్మెలు నిర్వహించాయన్నారు. బీజేపీ విధానాలకు వ్యతిరేకిస్తున్న టీఆర్ఎస్ ప్రభుత్వం కార్మికులకు తీవ్ర నష్టం కలిగించే లేబర్ కోడ్‌లను వ్యతిరేకించాలని, ఈ రాష్ట్రంలో అమలు చేయవద్దని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చింత భూమేశ్వర్, అరెల్లి భీమయ్య, పోషాలు, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి : మున్సిపల్ చైర్మెన్ అన్నం లావణ్యఅనీల్

కోరుట్ల, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న హరితహారంలో భాగంగా పట్టణంలోని వార్డుల ప్రజలకు అందించిన మొక్కలను ప్రతి ఒక్కరు విధిగా నాటి, సంరక్షించాలని మున్సిపల్ చైర్మెన్ అన్నం లావణ్యఅనీల్ అన్నారు. హరితహారం కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని పలు వార్డులోని ప్రజలకు మున్సిపల్ చైర్మెన్‌తో పాటూ ఆయా వార్డుల కౌన్సిలర్లు పలు రకాల మెక్కలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరు అందించిన మొక్కలను నాటాలని, తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న హరితహారం కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో ఆయా వార్డుల కౌన్సిలర్లు జిందం లక్ష్మీనారాయణ, బలిజ పద్మరాజరెడ్డి, సంగ మాలతిలింగం, మొలమూరి అలేఖ్యరాజమురళిలతో పాటూ ఆయా వార్డుల కౌన్సిలర్లు, నాయకులు, మున్సిపల్ సానిటరీ ఇన్స్‌పెక్టర్ గజానంద్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ మహేష్, సీఈఓ సంధ్య, సోమిడి శివ తదితరులు పాల్గొన్నారు.

## ఆల్ఫోర్స్ ఇ - టెక్నో విద్యార్థులకు అత్యుత్తమ ర్యాంకులు

కరీంనగర్ రూరల్, ప్రభాత వార్త:



శ్రీనివాస రామానుజన్ మాథ్స్, సివి రామన్ సైన్స్ ఒలంపియాడ్‌లో ఆల్ఫోర్స్ ఇ - టెక్నో విద్యార్థులకు అత్యుత్తమ ర్యాంకులు సాధించినట్లు ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డా.వి. నరేందర్ రెడ్డి తెలిపారు. గురువారం స్థానిక కొత్తపల్లిలోని ఆల్ఫోర్స్ ఇ - టెక్నో పాఠశాలలో అత్యుత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను చైర్మన్ డాక్టర్ వి. నరేందర్ రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... పాఠశాలకు చెందిన పి. ఆధ్యారెడ్డి రాష్ట్రస్థాయి ప్రథమ ర్యాంకు, యస్. అశీశ్ రాష్ట్రస్థాయి ద్వితీయ ర్యాంకు, కె. నక్షత్రా రెడ్డి రాష్ట్రస్థాయి ద్వితీయ ర్యాంకు, యస్. సుమాక్షిత్యా రాష్ట్ర స్థాయి ప్రథమ ర్యాంకు, టి. హనిత్, డి. వివేక్, డి. హాసిత్ రెడ్డి, యస్. సరణీ చంద్ర, యం. చిన్మయి, పి. జయవర్ధన్, కె. దీక్షారెడ్డి, పి. ధృవ్ ర్యాంకులు సాధించారని తెలిపారు. విద్యా ప్రణాళికలో గణిత, సామాన్య శాస్త్రంలో ప్రత్యేకమైన స్థానం ఉందని, అందులో పట్టు సాధించాల్సిన అవసరం చాలా ఉందని తెలుపుతూ ప్రతి విద్యార్థి ఈ అంశాలలో రాణించే విధంగా కార్యక్ర మాన్ని రూపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎంపీ ధర్మపురి అరవింద్ జన్మదిన వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త :





ఎందరో పసిపిల్లల ప్రధాత, కార్యకర్తల గుండె చప్పుడు, నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ జన్మదిన వేడుకలను కోరుట్ల పట్టణ బీజేపీ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక కల్లూర్‌రోడ్‌లోని శ్రీదుర్గామాత ఆలయంలో ప్రత్యేక పూజలు, ప్రత్యేకార్చనలు చేపట్టారు. అనంతరం ప్రభుత్వ ఆస్పత్రి వద్ద అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా వార్డుల కౌన్సిలర్లు, సీనియర్ నాయకులు, యువ మోర్చా, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విఆర్ఏల సమస్యలు పరిష్కరించాలి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :



విఆర్ఏల సమస్యలు పరిష్కరించాలని జిల్లా సమీకృత కార్యలయంల ఎదుట నిరవధిక సమ్మెలో భాగంగా వంట వార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలు రాజకీయ నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఎం కేసిఆర్ అసెంబ్లీ సాక్షిగా వీఆర్ఏలకు ఉద్యోగ భద్రత పే స్కేలు జీవో, అర్హులైన వారికి ప్రమోషన్లు అమలు చేస్తానాని హామి ఇవ్వడం జరిగిందన్నారు. ఎలాంటి ప్రకియా జరగడం లేదని, సమస్యలు పరిష్కరం చేయడం లేదని అరోపించారు. నిత్యవసర సరుకులు పెరగడం వల్ల అర్ధిక ఇబ్బందులు గురి అవుతుందని అన్నారు. దళితులే ఎక్కువగా విఆర్ఏలుగా ఉన్నారని, వీరిపై ఎందుకింత వీవక్షత చూపుతున్నారని అన్నారు. 32 రోజుల నిరవధిక సమ్మె చేరుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కేవిపిఎస్ జిల్లా కమిటి నాయకులు దిలిప్, ప్రసాద్, రవి కుమార్, ఎర్రవేల్లి నాగరాజు, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రణాళిక సంఘం ఉపాధ్యాక్షుడికి శుభాకాంక్షలు తెలిపిన నాయకులు

మల్యాల, ప్రభాత వార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్ గురువారం కరీంనగర్‌లో నూతనంగా నిర్మించిన భవనంలో గృహప్రవేశం జరిపారు. ఈ సందర్భంగా మల్యాల మండలం టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జనగాం శ్రీనివాస్ ఆయనను కలిసి పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు చీటి రాజేందర్ రావుతో పాటు పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సమక్షంలో టిఆర్ఎస్ లో చేరిన యువకులు

మల్యాల, ప్రభాత వార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సిఎం కేసీఆర్ చేపడుతున్న అనేక ప్రజా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీలోకి చేరుతున్నారని చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. గురువారం మల్యాల మండలం తక్కలపల్లి గ్రామానికి చెందిన పలువురు యువకులు ఎమ్మెల్యే సమక్షంలో టిఆర్ఎస్ పార్టీలో చేరారు. మల్యాల సర్పంచ్ మిట్టపల్లి సుదర్శన్, మండల టిఆర్ఎస్ అధ్యక్షులు జనగాం శ్రీనివాస్, తక్కలపల్లి సర్పంచ్ గొడుగు కుమారస్వామి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## బాలల హక్కులను హరిస్తే చర్యలు తప్పవు

### - తహాశీల్దార్ శ్రీనివాస రావు

శంకరపట్నం, ప్రభాత వార్త:



బాలల హక్కులను హరిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని శంకరపట్నం తహాశీల్దార్ గూడూరి శ్రీనివాస రావు అన్నారు. గురువారం మండల అడ్వైజర్ బోర్డు సమావేశం తహాశీల్దార్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా తహాశీల్దార్ శ్రీనివాస రావు మాట్లాడుతూ... బాలల రక్షణకై ప్రభుత్వం చైల్డ్ హెల్ప్ లైన్ ఏర్పాటు చేసిందని, బాలల హక్కులకు ఎవరు భంగం కలిగించిన, బాల బాలికలను ఇబ్బందులకు గురిచేసిన 1098 టోల్‌ఫ్రీ నెంబర్‌కు ఫోన్ ద్వారా సమాచారం అందిస్తే ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందని సూచించారు. ఈ సమావేశంలో మండల వైద్య అధికారి సయ్యద్ షాకీర్ అహ్మద్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ రాజశ్రీ, 1098 జిల్లా అడ్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

## పద్మశాలిలు రాజకీయంగా ఎదగాలి



సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త :

పద్మశాలిలు రాజకీయంగా ఎదగాలని పద్మపీఠం పద్మపీఠం పొలిటికల్ అర్గానేజషన్ వ్యవస్థాపకులు కొక్కుల భాస్కర్ అన్నారు. గురువారం ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన సమావేశంలో కొక్కుల భాస్కర్ మాట్లాడుతూ మునుగోడు బై ఎలక్షన్‌లో పద్మశాలిలకు టికేట్ ఇవ్వలని డిమాండ్ చేశారు. పద్మశాలలను రాజకీయంగా అవకాశం కల్పించడం లేదని అన్నారు. 119 అంసెబ్లి స్థానాలలో పద్మశాలి అభ్యర్థులు లేక పోవడం బిసి రాజకీయ శాపంగా మారిందన్నారు. మునుగోడు పద్మశాలి నాయకులతో చర్చిండం జరుగుతుందని పద్మశాలిలలకు టికేట్ ఇచ్చేల ఉద్యమం చేస్తాం అన్నారు. ఈ సమావేశంలో మునుగోడు పద్మశాలి నాయకులు చెరుకు జనార్ధన్, చెరుకు మల్లయ్య, వెంకటేశ్వర్లు, నాగభూషణం, మాజి మున్సిపల్ చెర్మన్ అడెపు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## రోగికి రక్తదానం చేసి ఆదుకున్న యువకుడు

మల్యాల, ప్రభాత వార్త:

మల్యాల మండల కేంద్రానికి చెందిన దశరథం అనే వ్యక్తి అనారోగ్యంతో బాధపడుతూ జగిత్యాల ఆసుపత్రిలో చేరగా ఆయనకు అత్యవసరంగా రక్తం అవసరం ఉందని వైద్యులు చెప్పడంతో గురువారం రోగి బంధువులు మల్యాలలోని చిరంజీవి అభిమాన సంఘం అధ్యక్షులు దూడం రామాంజనేయులను సంప్రదించారు. దీంతో ఆయన మల్యాలలకు చెందిన

## ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు సంఘీభావం తెలిపిన టిబిజికెఎస్ నాయకులు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



నిజామాబాద్ ఎమ్మెల్సీ, టిబిజికెఎస్ గౌరవ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితపై లిక్కర్ కుంభకోణం అసత్యపు ఆరోపణలు ఖండిస్తూ, బిజెపి కార్యకర్తలు కల్వకుంట్ల కవిత ఇంటిపై దాడి చేయడాన్ని వ్యతిరేకిస్తూ ఆమెను టిబిజికెఎస్ అధ్యక్షులు బి.వెంకట్రావ్, ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్య గురువారం కలిసి సంఘీభావం తెలిపారు. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఇంటిపై బిజెపి దాడిని వారు తీవ్రంగా ఖండించారు. బిజెపి గుండాలు దాడికి తెగబడటం హేయమైన చర్యని అన్నారు. కెసిఆర్ బిడ్డలా కాకుండా తెలంగాణ ఆడబిడ్డగా రాష్ట్రం కోసం కవిత పోరాటం చేశారని, ఆమె ఇంటిపై రాళ్ల వేసిన బిజెపి నాయకుల చర్య అప్రజాస్వామికమని, దౌర్జన్యాలకు దిగే వారికి ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

## మృతురాలి కుటుంబానికి పరామర్శ

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండలం అడవీ శ్రీరాంపూర్ గ్రామ బిజెపి సీనియర్ నాయకులు మూగ మధునయ్య, మల్లేష్‌ల తల్లి మూగ లక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను బిజెపి రాష్ట్ర నాయకులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి గురువారం పరామర్శించారు. ఈ సందర్భంగా మృతురాలి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. కుటుంబానికి ఓదార్చి ధైర్యం చెప్పారు. ఆయన వెంట మండల కన్వీనర్ బిరుదు గట్టయ్య, ఎల్లంకి సత్యనారాయణ తదితరులున్నారు.

## సమస్యల పరిస్కారానికి రాష్ట్ర ప్రణాళికసంఘం ఉపాధ్యాక్షున్ని కలిసిన టిఆర్ఎస్‌నాయకలు

గంగాధర,ప్రభాతవార్త...



గంగాధర మండలం మంగపేట గ్రామ సమస్యలు పరిస్కరించాలంటూ మండల టిఆర్ఎస్ నాయకులు రాష్ట్ర ప్రణాళికసంఘం ఉపాద్యాక్షులు బోయినపల్లి వినోద్‌కుమార్‌ను గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు.. మంగపేట గ్రామంలో సమస్యలు అధికంగా ఉన్నాయని వాటిని పరిస్కరించాలని విన్నవించుకున్నారు. ఈసందర్భంగా స్పందించి సెప్టెంబర్‌నెలలో గ్రామాన్ని సందర్శిస్తానని తెలినట్లు పేర్కొన్నారు. ఈకారక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు శ్రీరాం మధూకర్, టిఆర్ఎస్‌పార్టి మండలాధ్యక్షులు మేచినేణి నవీన్‌రావు, సర్పంచ్‌లు, తదితరులు పాల్గొన్నారు.

## వాహనాల తనిఖీ

ముత్తారం, ప్రభాతవార్త.



మండలంలోని ఖమ్మంపల్లి, సందరెల్లి, జిల్లాలపల్లి గ్రామాల్లో ముత్తారం ఎస్ఐ బేతి రాములు ఆధ్వర్యంలో గురువారం పోలీసులు తనిఖీలు నిర్వహించారు. మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు తనిఖీలు చేపడుతున్నట్లు తెలిపారు. అనుమానితుల నుంచి సమాచారాన్ని సేకరిస్తున్నట్లు తెలిపారు. ఆయన వెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## నేరాల సంఖ్యను తగ్గించడంలో పోలీసుల సేవలు భేష్

సుల్తానాబాద్,ప్రభాతవార్త :



నేరాల సంఖ్యను తగ్గించడంలో పోలీసుల సేవలు ఎంతో ఉందని నార్త్ జోన్ డీజీ నాగిరెడ్డి అన్నారు. సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆయన స్టేషన్లోని రికార్డులను పరిశీలించారు. పోలీసులతో మాట్లాడి డ్యూటీకి సంబంధించిన వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్టేషన్ ఆవరణంలో డీజీ నాగిరెడ్డి మొక్కలను నాటారు. ప్రజలకు అందుబాటులో పోలీసులు నిరంతరం ఉంటూ సేవలు అందిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో రామగుండం ఇన్చార్జ్ సీపీ సత్యనారాయణ, డీసీపీ చెన్నూరి రూపేష్, ఏసీపీ సారంగపాణి, పెద్దపల్లి, సుల్తానాబాద్ సీఐలు ప్రదీప్, ఇంద్రసేనారెడ్డి లు ఉన్నారు.

## నూతన బస్టాండ్‌కు ఎమ్మెల్యే శంకుస్థాపన

మంథని రూరల్ - ప్రభాతవార్త



మంథని నుండి కాటారం వెళ్లే ప్రధానరహదారి పైన ఉన్న వెంకటాపూర్ గ్రామ క్రాస్‌రోడ్డు వద్ద ఎసిడిపి నిధుల నుండి మంజూరైన బస్‌షెల్టర్ నిర్మాణానికి గురువారం ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంథని - కాటారం ప్రధాన రహదారిపైన ఉన్న వెంకటాపూర్ క్రాస్‌రోడ్డుపైన బస్‌షెల్టర్ లేకపోవటంతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని ప్రజల విజ్ఞప్తుల మేరకు ఇక్కడ ఎసిడిపి నిధులు రూ.2లక్షలతో బస్‌షెల్టర్ నిర్మాణం చేపట్టుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అద్యక్షుడు సెగ్గెం రాజేశ్, వెంకటాపూర్ మాజీ ఎంపిటిసి కుదుదుల వెంకన్న, ఆరెంద మాజీ సర్పంచ్ రాజిరెడ్డి , నాయకులు జంజర్ల శేఖర్, ఆజీంఖాన్, బండారి ప్రసాద్, నాగుల రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత

ముత్తారం, ప్రభాతవార్త.



ఇటీవల అనారోగ్యానికి గురై ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొంది పెద్దపల్లి జడ్పి చైర్మన్ ద్వారా సిఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకున్న మండలంలోని హరిపురం గ్రామానికి చెందిన తాడూరి మల్లయ్యకు 29,500 రూపాయలు, ఎగుర్ల చేరాలుకు 14వేల రూపాయల చెక్కులు మంజూరు అయ్యాయి. ఈ మేరకు హరిపురం గ్రామ సర్పంచ్ వేల్పూరి సంపత్ రావు లబ్ధిదారులకు గురువారం చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో తెరాసా ఎస్సీ సెల్ గ్రామ శాఖ అధ్యక్షులు అడ్డూరి మోహన్, తెరాసా యూత్ గ్రామ అధ్యక్షులు కూస వెంకటేష్, ఉపాధ్యక్షులు తాడూరి రమేష్, వార్డు సభ్యులు తిరుపతి, కిషన్ రెడ్డి, మల్లయ్య, కార్యకర్తలు మల్లేష్, సంపత్, రాజ్‌కుమార్, అశోక్, ఓదెలు, రాము, చందర్, చంద్రమౌళి తదితరులున్నారు.

## వ్యవసాయ పనులకు వెళ్లుతూ అనంత లోకాలకూ...

### -ద్విచక్ర వాహనం అదుపు తప్పి రైతు మృతి

### -నిజామాబాద్‌లో విషాదం

కోనరావుపేట, ప్రభాతవార్త



వ్యవసాయ పనులకు వెళ్లుతున్న యువ రైతు ద్విచక్ర వాహనం అదుపు తప్పి అక్కడిక్కడే మృతి చెందిన ఘటన నిజామాబాద్ గ్రామంలో విషాదాన్ని నింపింది. పోలీసుల, స్థానికుల వివరాల ప్రకారం.. మండలంలోని నిజామాబాద్ గ్రామానికి చెందిన నిషాని రాజు(40) అనే యువ రైతు ద్విచక్ర వాహనం అదుపు తప్పి మృతి చెందాడు. గురువారం తన నిజామాబాద్ ఇంటి నుంచి రాజు తన ద్విచక్రవాహనం పై కనగర్తి గ్రామ సమీపంలో ఉన్న పంట చేను వద్దకు వెళ్లాడు. అక్కడి నుంచి ధర్మారం వైపు వెళ్లుతుండగా ద్విచక్ర వాహనం అదుపు తప్పి పరుపు బండ పై పడడంతో రాజు అక్కడిక్కడే మృతి చెందాడు. రాజు యేడాది క్రితమే గల్ఫ్ నుంచి వచ్చి వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. రాజుకు భార్య సంధ్య, రెండు నెలల కొడుకు ఉన్నాడు. మృతుని భార్య సంధ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రమాకాంత్ వివరించారు. మృతిని కుటుంబాన్ని అన్ని విధాలుగా అదుకుంటామని వైస్ ఎంపీపీ వంగపల్లి సుమలత తెలిపారు.

## రైతులతో ముఖాముఖి

ముత్తారం, ప్రభాతవార్త.



మండల కేంద్రంలోని రైతు వేదికలో కృషి విజ్ఞాన కేంద్రం రామగిరిఖిల్లా వారు రైతులతో ముఖాముఖి కార్యక్రమాన్ని చేపట్టారు. కెవికె శాస్త్ర వేత్త డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ... పంటలలో చీడ పీడలు, కోళ్ల పెంపకం, చిరు ధాన్యాల, బిస్కెట్ల తయారీపై వివరించారు. మండలంలోని ముత్తారం, దరియాపూర్, సీతంపేట గ్రామాల్లో ఉద్యాన పంటలు ఉండటం వల్ల ఈ మూడు గ్రామాలను దత్తత తీసుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎఓ శ్రీకాంత్, సర్పంచ్ తూటి రజిత రఫీ, వైస్ ఎంపిపి సుదాటి రవీందర్ రావు, ఓడేడు ఎంపిటిసి పోతుపెద్ది కిషన్ రెడ్డి, డైరెక్టర్ అల్లం పాపయ్య, రైతు ఉత్పత్తి దారుల సంఘం సభ్యులు, ఎఇఓ ప్రియ, రైతులున్నారు.

## విద్యార్థులకు స్కాలర్ షిప్‌ల అందజేత

పాలకుర్తి, ప్రభాతవార్త.



మండలంలోని కుక్కలగుడూర్ గ్రామంలోని జడ్పిహెచ్‌ఎస్ పాఠశాలలో శ్రీ ఆంజనేయ ఫర్టిలైజర్ వారి ఆధ్వర్యంలో బయోస్టడ్ ఇండియా లిమిటెడ్ కంపెనీ వారి బయోజిమ్ 36వ వార్షికోత్సవం సందర్భంగా గ్రామంలోని 10 మంది విద్యార్థులకు ఒక్కొక్కరికి 2500 రూపాయల చొప్పున ప్రగతి స్కాలర్ షిప్‌ను గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో బయో స్టడ్ కంపెనీ డిస్ట్రిబ్యూటర్ శ్రీణివాస్, జెలేందర్, ప్రధానోపాధ్యాయులు మల్లేశం, సర్పంచ్ చందర్, కంపెనీ టెర్రోటరీ మెనేజర్ తిరుపతి, గ్రామ రైతులున్నారు.

# బిజేపి టిఆర్ఎస్ స్వార్థ రాజకీయాలతోనే అశాంతి అలజడులు

**- కెసిఆర్ కుటుంబ రాజకీయాల కోసం తెలంగాణ రాష్ట్రాన్ని తాకట్టు పెడుతున్నారు.**
**-టిపిసిసి అధికార ప్రతినిది మేడిపల్లి సత్యం**

చొప్పదండి ప్రబాతవార్త:

కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తే కెసిఆర్ తన కుటుంబ స్వార్థ రాజకీయాల కోసం తెలంగాణ రాష్ట్రాన్ని రావణ కాష్టంగా మార్చేందుకు కుట్రలు చేస్తున్నారని గురువారం కొడిమ్యాల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇంచార్జీ మేడిపల్లి సత్యం మాట్లాడుతూ ఓ కుటుంబం కోసం కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఇవ్వలేదని అన్నారు. కాని నేడు అధికారాన్ని అడ్డం పెట్టుకుని యావత్తు తెలంగాణ ప్రజలను కులం, మతం పేరిట విద్వేషాలు వైషమ్యాలు రెచ్చగొట్టేందుకు కుట్రలు చేస్తున్నారని అన్నారు. నాడు తెలంగాణ రాష్ట్ర సాదన పేరిట యువత ప్రాణాలు బలిగొన్న కెసిఆర్ కుటుంబం నేడు అధికారాన్ని నిలబెట్టుకునేందుకు ప్రజల మద్య విద్వేషాలు రెచ్చగొట్టె ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ సోనియా గాందీ తెలంగాణ ఇచ్చిందని తెలంగాణ ప్రజల చిరకాల కోరిక నేరవేర్చేందుకు కాని కెసిఆర్ కుటుంబ రాజకీయాల కోసం కాదనే విషయం మర్చిపోవద్దని అన్నారు. కెసిఆర్ పాలన పట్ల వ్యతిరేకత పెరిగినప్రతి సారి సెంటిమెంట్ రాజకీయాలు చేయడం కొత్త కాదని, టిఆర్ఎస్ తోడుగా బిజెపి జత కలిసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరి గోగురి మహిపాల్‌రెడ్డి, మండల కాంగ్రెస్ అద్యక్షులు చిలువేరి నారాయణ గౌడ్, వర్కింగ్‌ప్రెసిడెంట్ గడ్డం జీవన్ రెడ్డి, ఎంపటిసి సభ్యులు జామల్పూరి రాజేందర్, వార్డు సభ్యులు చిలువేరి ప్రసాద్, ఎడమల జితేందర్ రెడ్డి, మాజీఎంపిటిసి చంద్రమోహన్‌రెడ్డి, ఫ్యాక్స్ డైరెక్టర్ మల్లేశం, మాజీ ఫ్యాక్స్ వైస్ చైర్మెన్ అంజాగౌడ్, కిసాన్ సెల్ అద్యక్షులు రాఘవరెడ్డి, నాయకులు కంచర్ల రవి, వండ్లకొండ హన్మండ్లు, బండి లక్ష్మిరాజం, ముమ్మాడి స్వామి, జంగ మల్లేశం, దొమకొండ నర్సయ్య, పులి రవీందర్ గౌడ్, పిడుగు లక్ష్మారెడ్డి, దాసరి లక్ష్మణ్, యూత్ కాంగ్రెస్ నాయకులు వెంకి సోమా, గుడి రమణారెడ్డి, ఎన్ఎస్‌యుఐ మండల అద్యక్షులు సింగిరెడ్డి వినోద్, జామల్పూరి నిఖిల్, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## ఓదెల మల్లన్న సన్నిధిలో సామూహిక లక్ష బిల్వర్చన

ఓదెల, ప్రభాత వార్త:



ఓదెల మండలం పెద్దపల్లి జిల్లాలోనే అతిపెద్ద శైవ క్షేత్రమైన ఓదెల శ్రీ భ్రమరాంబ మల్లిఖార్జున స్వామి దేవస్థానంలో గురువారం శ్రావణ మాసం మాస శివరాత్రి పర్వదినం సందర్భంగా సామూహిక లక్ష బిల్వర్చన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 150 మంది దంపతులచే లక్ష బిల్వర్చన ఆలయ అర్చకులు డి. వీరభద్రయ్య వారి బృందంచే కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు లక్ష బిల్వర్చన సందర్భంగా ఉదయం నుంచి ఆలయంలో మేలుకొలుపు, పుణ్యాహవాచనం, స్వామివారికి అభిషేకాలు నిర్వహించి, యజ్ఞో హోమాలు చేశారు. భక్తులచే సామూహిక లక్ష బిల్వర్చన కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రతితో ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా సుల్తానాబాద్ సేవాసమితి వారు భక్తులకు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. గోదావరిఖని వాస్తవ్యులు కన్నూరి రాజమల్లు సుగుణ దంపతులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా ఆలయ ఈవో బి. సదయ్య చైర్మన్ మేకల మల్లేశం యాదవ్ ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రేణుకాదేవి, మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, ఆలయ కమిటి సభ్యులు మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్, కర్రె కుమార్, ఆలయ జూనియర్ అసిస్టెంట్ ముద్దసాని కుమారస్వామి, ఓదెల గ్రామ పంచాయితీ కో ఆప్షన్ సభ్యులు ఆకారపు సదానంద చారి, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 48 గంటల మహాదర్నాలో ఇల్లందకుంట వీఆర్ఏలు

ప్రభాతవార్త, ఇల్లందకుంట :



వీఆర్ఏల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర వీఆర్ఏ జేఏసి ఇచ్చిన పిలుపు మేరకు గురువారం కరీంనగర్ కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహించిన 48 గంటల మహా ధర్నాలో ఇల్లందకుంట వీఆర్ఏలు పాల్గొని తమ నిరసనను తెలియజేశారు. ఈ సందర్భంగా ఇల్లందకుంట మండల వీఆర్ఏ జేఏసి చైర్మన్ భైరుమల్ల తిరుపతి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసిఆర్ గతంలో ఇచ్చిన హామీలైన పేస్కేల్ జీవో, అర్హత కలిగిన వీఆర్ఏలకు పదోన్నతులు, 55 సంవత్సరాలు నిండిన వీఆర్ఏల వారసులకు ఉద్యోగాలు, మరణించిన వీఆర్ఏల వారసులకు కారుణ్య నియామకాలను వెంటనే అమలు చేయాలని, లేని పక్షంలో సమ్మెను మరింత ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏ జేఏసి కోచైర్మన్ పంజాల జనార్థన్, ప్రధాన కార్యదర్శులు భైరుమల్ల సంపత్, ముద్రబోయిన రవికుమార్, కోశాధికారులు దర్గుల మధుకర్, కోడం పోచమ్మ, సమన్వయకర్తలు భోగం విష్ణువర్ధన్, చదువు విక్రమ్‌రెడ్డి, కనుమల్ల మల్లయ్య, ధార కౌసల్య, ఎమ్‌డి సర్వర్, మాదాసు రమ, గూడెపు కవిత, నేరెళ్ళ అనూష, పర్లపల్లి కనుకయ్య, గుత్తికొండ లింగయ్య, మైలగాని సారయ్య, గుత్తికొండ సంపత్, మీనుగు సదానందం, చింత కొమురయ్య, కర్నె రమేష్, చర్లపల్లి కవిత, పెనుకుల రాయమల్లు తదితరులు పాల్గొన్నారు.

## బాసర ఐఐటి విద్యార్థి మరణం ముమ్మాటికి ప్రభుత్వ హత్యే

**- చొప్పదండి అసెంబ్లి ఇంచార్జీ అడ్వకేట్ మంద రవీందర్**

కొడిమ్యాల ప్రభాతవార్త:



బాసర ఐఐటిలో సురేష్ రాథోడ్ విద్యార్థి మరణానికి నిరసనగా కొడిమ్యాల మండల కేంద్రంలో అంబేద్కర్ కూడలిలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా నియోజక వర్గ ఇంచార్జీ అడ్వకెట్ మంద రవీందర్ హాజరై మాట్లాడుతూ వెంటనే విద్యాశాఖమంత్రి రాజీనామా చేయాలని, విద్యార్థి మరణం పట్ల అత్యున్నత స్థాయి విచారణ జరపాలని విద్యార్థి కుటుంబానికి యాబై లక్షల నష్ట పరిహారం చెల్లించాలని ముఖ్యమంత్రి ఐఐటి బాసరకు వచ్చి విద్యార్థుల సమస్యలు పరిష్కారించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం విద్యా వ్యవస్థను బ్రస్టు పట్టించడంలో బాగంగా బాసర ఐఐటిని నిర్లక్ష్యం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సైదాల దుర్గయ్య, మండల నాయకులు బెక్కమ్ మధు, పెంట మల్లేశం, చిట్టిపాక రాకేష్,కొలపురం సాయి, శివ, గోరేమియా, అభిలాష్, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా శివపార్వతుల కళ్యాణం

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలం మామిడాలపల్లి గ్రామంలో శివపంచాయతనం ఆంజనేయ స్వామి ఆలయంలో ఆలయ అర్చకులు లచ్చయ్య శర్మ ఆధ్వర్యంలో గురువారం శివ పార్వతుల కళ్యాణం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా కళ్యాణం వేద పండితులు వేద మంత్రోచ్చారణ వాయిద్యాల మధ్య ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బండ సుజాత కిషన్ రెడ్డి, ఎంపిటిసి మూల రజిత పుల్లారెడ్డి, వార్డు సభ్యులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన పెద్దకుర్మపల్లి యువకులు

చొప్పదండి ప్రబాతవార్త:



మండల పరిధిలోని పెద్దకుర్మపల్లి గ్రామానికి చెందిన పలువురు యువకులు చొప్పదండి కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇంచార్జీ మేడపల్లి సత్యం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోవు కాలంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలపడేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్‌లో నంగి సంపత్, పుల్ల కనుకయ్య, నంగి రాజు, కూకట్ల శ్రీనివాస్, భైర కరుణాకర్, కూకట్ల అనిల్, నంగి హరీష్, ఎండి రంజాన్‌లు చేరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అద్యక్షులు ఇప్పశ్రీనివాస్ రెడ్డి, నాయకులు బోడపట్ల రాజేష్, కూకట్ల రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

## బాసర ఐఐటీ విద్యార్థి మరణం ముమ్మాటికీ ప్రభుత్వ హత్యే

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త:



బాసర ఐఐటీలో సురేష్ రాథోడ్ విదా ్యర్థి మరణానికి నిరసనగా గురువారం జగిత్యాల జిల్లా కేంద్రంలో ఆర్డివో ఆఫీస్ దగ్గర నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బిఎస్పీ జగిత్యాల జిల్లా ఇన్చార్జులు చిర్ర శంకర్ మద్దెల నారాయణ మాట్లాడుతూ ప్రభుత్వాన్ని వెంటనే విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని, విద్యార్థి మరణం పట్ల అత్యున్నత స్థాయి విచారణ జరపాలని, విద్యార్థి కుటుంబానికి 50 లక్షల నష్ట పరిహారం చెల్లించాలని, ముఖ్యమంత్రి ఐఐటీ బాసరకు వచ్చి విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా ఉపాధ్యాక్షుడు దేవ్ సింగ్ రాథోడ్, నాయకులు సాలయ్య, నల్లాల శ్రీనివాస్, బొల్లారపు సతీష్, శంకర్, రాజు, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్య దృష్టికి వచ్చిన వెంటనే స్పందించిన రాజారాంపల్లి సర్పంచ్

పెగడపల్లి - ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలంలోని రాజారాంపల్లి గ్రామానికి చెందిన సర్పంచ్ సాయిని సత్తమ్మ ప్రజల ఇబ్బందులు తమ దృష్టికి రాగానే త్వరగా స్పందించి మర్మత్తుల పనులు చేపట్టిన సర్పంచ్‌కు గ్రామ ప్రజలు జేజేలు కొడుతున్నారు. వివరాలలోకి వెళితే రాజారాంపల్లి గ్రామంలోని గిరిజన తండాలో మూల మలుపు వద్ద గల బావి కొత్తగా పోసిన సీసీ రోడ్డు వలన బావి చుట్టు ఉన్న గోడ క్రిందికి అయి ప్రమాదకరంగా ఉందని సర్పంచ్ సాయిని సత్తెమ్మ, టిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు సాయిని రవి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించి బావి చుట్టు గోడ నిర్మించి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. సమస్యలను ఆర్థం చేసుకొని త్వరగా స్పందించిన గ్రామ సర్పంచ్‌కు తండా వాసులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ఉచిత వైద్య శిబిరంలో 150 మందికి పరీక్షలు

జగిత్యాల టౌన్ , ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా చల్గల్ గ్రామంలో గురువారం రోజున గ్రామ పంచాయితీ ఆవరణంలో సిఎస్కె ఫౌండౌషన్ ఆద్వర్యంలో కెల్విన్ హాస్పిటల్ కరీంనగర్ వారు ఉచిత వైద్య శిబిరం నిర్వహించగా 150 మంది పేషెంట్లుకు బిపి,షుగర్ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కెల్విన్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డా.సురేష్ కుమార్,చింత డా.వి.శ్రీనివాస్ మార్కెటింగ్ మేనేజింగ్,ఎడవెల్లి అనిల్,సజీల్,పిఆర్ఓ ఆరెల్లి గంగాధర్,కెల్విన్ హాస్పిటల్ సిబ్బంది,గ్రామ సర్పంచ్ ఎల్ల గంగానర్సు రాజన్న,ఎఎంసి వైస్ చైర్మన్ ఎండి ఆసిఫ్,వార్డు మెంబర్లు,తరాల వెంకటేష్,నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం ఆద్వర్యంలో పుణ్యస్మృతి దివాస్

జగిత్యాల అర్బన్, ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లాలోని ప్రజాపిత బ్రహ్మకుమారి ఈశ్వరీయ విశ్వవిద్యాలయం జగిత్యాల శాఖ వారి ఆద్వర్యంలో దాది ప్రకాష్ మని 15 సంవత్సరాల పుణ్యస్మృతి దివాస్ ఘనంగా నిర్వహించడం జరిగింది. ఇందులో జగిత్యాల ముఖ్య సంచాలిక మంజు అక్కయ్య,బ్రహ్మకుమారి సోదరి సోదరులు దాదిజీకి శ్రద్ద సుమాంజలి అర్పించడం జరిగింది.

## మోడల్ స్కూల్ విద్యార్థినులను అభినందించిన ఫ్యాక్స్ చైర్మెన్

కొడిమ్యాల ప్రభాతవార్త:



మండల కేంద్రంలోని ప్రభుత్వ మోడల్ స్కూల్, జూనియర్ కళాశాల విద్యార్థునులను కొడిమ్యాల ఫ్యాక్స్ చైర్మెన్ మేనేని రాజనర్సింగరావు గురువారం తన పుట్టిన రోజు సందర్బంగా సన్మానించారు. మోడల్ స్కూల్ విద్యార్థినీలు మిట్టపల్లి విష్ణుప్రియ కొడిమ్యాల మండల కేంద్రానికి చెందిన కంచర్ల ఆశ్రితలు బాసరలోని త్రిబుల్ ఐటికి ఎంపికి కావడం పట్ల ఫ్యాక్స్ చైర్మెన్ హర్షం వ్యక్తం చేస్తూ తన పుట్టినరోజు సందర్బంగా విద్యార్థినులకు శాలువా కప్పి అభినందించారు. మోడల్ స్కూల్కు తల్లిదండ్రులకు కొడిమ్యాల మండలానికి మంచి పేరు తీసుకురావాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి పర్లపల్లి ప్రసాద్, ఎంపిటిసి లక్ష్మణ్, ప్రిన్సిపాల్ బి మోహన్, నాయకులు పులి వెంకటేష్, నసీరుద్దిన్, సుకూర్, అంకం రాజేశం, బైరి వెంకటి, గంగరాజన్, ప్రబుదాస్, ఆనందం, దీకొండ శేఖర్, ఉపాధ్యాయులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## బాధితుడికి ఆర్థిక సాయం అందజేత

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :

మండలంలోని వేములకుర్తి గ్రామానికి చెందిన ఆశోక్ అనారోగ్యంతో బాధపడుతుండగా, దాతల సహకారంతో వచ్చిన రూ.50వేలను గ్రామ పంచాయితీ కార్యదరి శ్రీకాంత్ బాధితుడు ఆశోక్ తల్లికి గురువారం ఆందజేశారు. కాగా ఆనారోగ్యంతో తలకు శస్త్రచికిత్స అవసరముండగా అతడిది నిరుపేద కుటుంబం కావడంతో విషయం తెలుసుకున్న శ్రీకాంత్ సోషల్ మీడియాలో దాతల సాయం కోరగా...పలువురు దాతలు స్పందించి అందజేసిన రూ.50వేలను ఆశోక్ కుటుంబ సభ్యులకు అందజేశారు. సాయం అందించిన వారిలో కుంబాల నారాయణ, కొత్తూర్ ఉదయ్, మాట్ల రవితేజ యువకులున్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త:

జగిత్యాల పట్టణ 33వ వార్డుకు చెందిన చెట్టే హన్మక్క,గంగం లింబయ్య మనుమడు లింబరాజు ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.అలాగే అంతర్గాం గ్రామానికి చెందిన పల్లపు నాంపెల్లి రోడ్డు ప్రమాదంలో మరణించగా వారి కుటుంబ సభ్యులను జగిత్యాల జిల్లా ఆసుపత్రిలో పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం రాయికల్ మండలం అయోధ్య గ్రామానికి చెందిన వార్డ్ మెంబర్ రాజేంధర్ కొడుకు మారుతి ఆత్మహత్య చేసుకొని మరణించగా వారి కుటుంబాన్ని జగిత్యాల జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో పరామర్శించారు.అటు తరువాత పట్టణానికి చెందిన వర్తక సంఘం అధ్యక్షులు ఎర్రవెల్లి సురేష్ అనారోగ్యంతో భాద పడుతుండగా వారిని పరామర్శించారు.అనంతరం



9వ వార్డుకు చెందిన రామాలయ డైరెక్టర్ హనుమంత రావు,అశోక్ రావు తల్లి మరణించగా వారి కుటుంబ సభ్యులను,అదే విధంగా అంతర్ గ్రామ టిఆర్ఎస్ నాయకులు ఏలూరు శ్రీనివాస్, సత్యంల తల్లిదండ్రులు గంగారాం,సరస్వతి అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.వెంట కౌన్సిలర్లు బండారి రజని నరేంధర్,కోరే గంగమల్లు,పిట్టా ధర్మరాజు,కుసరి అనిల్,సమిండ్ల శ్రీనివాస్,పట్టణ పార్టీ ఉపాద్యాక్షులు ఒల్లెం మల్లేషం,క్యాదసు నాగయ య్య, కూతురు శేఖర్,బుచ్చి లింగం,గట్టు రాజు,ఎఎంసి చైర్మన్ నక్కల రాధ రవీంధర్ రెడ్డి,వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, కౌన్సిలర్స్ వోద్ది శ్రీలత రామ్మోహన్ రావు,కప్పల శ్రీకాంత్, బొడ్గా జగదీష్,రామాలయ చైర్మన్ బ్రహ్మోండ భేరి నరేశ్,వైశ్య సంఘం అధ్యక్షులు మంచాల కృష్ణ,ఎస్సి,ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులు టివి సూర్యం, సత్యంరావు,వొంటిపులి



రాము,చెన్న రాము, అనిల్, అయెధ్య సర ్పంచ్ జీవన్,సురేంధర్ నాయక్, ఆలూరు మాజీ సర్పంచ్ గంగాధర్, నాయకులు సురేష్, రఘు,అంతర్గాం గ్రామ నాయకులు, తదితరులు ఉన్నారు.

## దళితబంధు పథకం పార్టీ ఫిరాయింపుల పథకంగా మారింది

చొప్పదండి ప్రబాతవార్త:

చొప్పదండికి చెందిన బిజేపి ప్రజా ప్రతినిధులు నాయకులను దళితబంధు పథకం తాయిలాల ఎర చూపిస్తూ ప్రలోభాలకు గురి చేస్తూ టిఆర్ఎస్ పార్టీలోకి చేర్చుకోవడం నకు దళిత బందు లాంటి పథకాలను ఎమ్మెల్యే వాడుకోవడం దురదృష్టకరమని దళితబందు పథకం చొప్పదండిలో పార్టీ ఫిరాయింపుల పథకంగా మారిపోయిందని బిజేపి జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ ఎద్దేవా చేశారు. టిఆర్ఎస్ లో చేరితే దళితబందు పథకం ఇతర తాయిలాలు అందజేస్తామనిబిజేపి ప్రజా ప్రతినిధులను నాయికులను ప్రలోభాలకు గురి చేస్తూ బిజేపి వారి ఇళ్ల చుట్టూ టిఆర్ఎస్ నాయకులు టూరిస్టుల్లా తిరుగుతున్నారని బిజేపిని ఖాళీ చేయడం మీ జేజమ్మతరం కూడా కాదని టిఆర్ఎస్ నాయకులను ఆయన హెచ్చరించారు. ఒక్కొ బిజేపి కార్యకర్త టిఆర్ఎస్లోని వందమంది కార్యకర్తలతో సమానమని టిఆర్ఎస్ నాయకులు బిజేపి నాయకులను ప్రలోభాలకు గురి చేసే చౌకబారు పనులు మాని అభివృద్ధిపై దృష్టి సారించాలని హితువు పలికారు. ఈ కార్యక్రమంలో బిజేపి పట్టణ అద్యక్షులు బత్తిని ప్రశాంత్, యువమోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు మంచికట్ల మల్లేష్, యువమోర్చా పట్టణ అద్యక్షులు తాడూరి శివకృష్ణ, నాయకులు గుండేటి శివశంకర్, రాజన్నల తిరుపతి, వడ్లూరి సుధాకర్, ఏముండ్ల రాకేష్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వేమన బుద్దారెడ్డి జయంతి వేడుకలు

మెట్పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



పట్టణంలోని ఇంద్రనగర్లో వేమన బుద్దారెడ్డి 370వ జయంతి వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా బివైఎం రాష్ట్ర అధ్యక్షుడు దయ్య రఘువీర్ మాట్లాడుతూ మూడాఛారాలు, కుల విద్వేషాలు, మత విద్వేషాలకు వ్యతిరేకంగా ఎన్నో గొప్ప పదాలు రాసి గొప్ప సంస్కర్తగా పేరు గాంచాడాని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సురేంధర్, పిపిఎల్ రాష్ట్ర నాయకులు గంగాధర్, రాసమల్ల రమేష్, సోమిడి శివ, రేవంత్, విక్కి, సోమిడి రాక్షత్, పవన్, విద్యార్థులు, సంఘ నాయకులు పాల్గొన్నారు.

## లక్ష్మీపురం సర్పంచ్ కు పితృవియోగం



కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :

కాల్వశ్రీరాంపూర్ మండలంలోని లక్ష్మీపురం గ్రామా సర్పంచ్ బండ రవీందర్రెడ్డి తండ్రి బండ రాజు రెడ్డి గురువారం సాయంత్రం మరణించాడు. గ్రామ ప్రజలుప్రతినిధులు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.

## దేశానికే ఆదర్శం రైతు పథకాలు

### -ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్రావు

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :



దేశంలో ఆదర్శ పథకాలు రైతుభీమా, రైతు బంధు పథకాలు అని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్రావు తెలిపారు. గురువారం మండలంలోని గోధూర్, తిమ్మాపూర్, తిమ్మాపూర్ తండా గ్రామాలలో ఎమ్మెల్యే విద్యాసాగర్రావు పర్యటించారు. ఈ సందర్భంగా గోధూర్, తిమ్మాపూర్ గ్రామాలలో ఇటీవల ఇద్దరు రైతులు మృతి చెందగా ఆయా గ్రామాలలో కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే రైతు భీమా చెక్కులను పంపిణీ చేశారు. అలాగే తిమ్మాపూర్ గ్రామంలో అంబేద్కర్ సంఘ భవనం ప్రహారీ గోడ నిర్మాణానికి నిధులు మంజూరు కాగా సంబంధించిన ప్రోసిడింగ్ కాపీని సంఘ సభ్యులకు అందజేశారు. అనంతరం తిమ్మాపూర్ తండాలో సిసిరోడ్లు, డ్రైనేజీల నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్లు, ఎంపిటిసిలు, సింగిల్ విండో చైర్మెన్లు, టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## బాధితుడికి ఆర్థిక సాయం అందజేత

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :

మండలంలోని వేములకుర్తి గ్రామానికి చెందిన ఆశోక్ అనారోగ్యంతో బాధపడుతుండగా, దాతల సహకారంతో వచ్చిన రూ.50వేలను గ్రామ పంచాయితీ కార్యదరి శ్రీకాంత్ బాధితుడు ఆశోక్ తల్లికి గురువారం ఆందజేశారు. కాగా ఆనారోగ్యంతో తలకు శస్త్రచికిత్స అవసరముండగా అతడిది నిరుపేద కుటుంబం కావడంతో విషయం తెలుసుకున్న శ్రీకాంత్ సోషల్ మీడియాలో దాతల సాయం కోరగా...పలువురు దాతలు స్పందించి అందజేసిన రూ.50వేలను ఆశోక్ కుటుంబ సభ్యులకు అందజేశారు. సాయం అందించిన వారిలో కుంబాల నారాయణ, కొత్తూర్ ఉదయ్, మాట్ల రవితేజ యువకులున్నారు.

## నూతన సిసిరోడ్డు నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేసిన ఎమ్మెల్యే

మెట్పల్లి - ప్రభాతవార్త :



పట్టణంలోని రిటైర్డ్ ఉద్యోగుల సంఘ భవనం వద్ద నూతన సిసిరోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే కల్వ కుంట్ల విద్యా సాగర్రావు గురువారం శంఖుస్థాపన చేశారు. అనంతరం రిటైర్డ్ ఉద్యోగుల సంఘ సభ్యులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో రిటైర్డ్ ఉద్యోగ సంఘ భవనానికి నిధులు కేటాయించడం జరిగిందని వారి కోరిక మేరకు రూ.150,000లతో సిసి రోడ్డు నిర్మాణ పనులు కూడా ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ రాణవేని సుజాత సత్యనారాయణ, వైస్చైర్మెన్ చంద్రశేఖర్రావు, కౌన్సిలర్, రిటైర్డ్ ఉద్యోగుల సంఘ అధ్యక్షుడు నేమూరి కొమ్ముల రాజేశ్వర్రావు, నంద గోపాల్, అందె కొండగట్టు, నర్సయ్య, అక్కనపల్లి రాజేశ్వర్, గంగాదర్లు పాల్గొన్నారు.

# వీధి వ్యాపారుల సముదాయాలను సందర్శన

**- నిజమైన వ్యాపారులకు షాపులు అందజేస్తాం**
**- ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**



**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త:** జగిత్యాల పట్టణంలోని గొల్లపల్లి మండలంలో రోడ్డులో నిర్మిస్తున్న వీధి వ్యాపార సముదాయాలను గురువారం సందర్శించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.ఎమ్మెల్యే మాట్లాడుతూ గొల్లపల్లి రోడ్డులో 25 మంది వ్యాపారులు రోడ్డు వెడల్పులో భాగ ంగా వారికి కేటాయిస్తున్న షెడ్లు గతంలో షెడ్లు ఇతర నాయకులు పేరు మీద ఉంది.అధిక ధరలకు ఇతరులకు ఇవ్వడం దృష్టికి వచ్చిందని నిజమైన వీధి వర్తకులు టీ కొట్టు,నాయి బ్రాహ్మణ,సెల్ పాయింట్ ఇలా 40 మందికి అందజేయటం కొసం షెడ్లు నిర్మాణం చేపట్టడం జరిగిందని అన్నారు.కొందరు నాయకులు గతంలో రోడ్డును ఆక్రమించి నిర్మాణం చేపట్టిన పట్టించుకోలేదని నేడు ప్రభుత్వ నిధులతో పేద వీధి వ్యాపారుల కోసం రోడ్డు వెడల్పు చేసి నిర్మాణం చేపడితే అడ్డుతగిలారని అయినా రాష్ట్ర స్థాయి అధికారులతో మాట్లాడి మళ్లీ కొత్త కాంట్రాక్టర్‌తో పనులు మొదలు పెడుతున్నాం అని ఎడతెరిపి లేకుండా వర్షాల వల్ల కొంత ఆలస్యం అయిందని అన్నారు.ట్రాన్స్ ఫార్మర్ కూడా కొంత రోడ్డుపై ఉందని మున్సిపల్ నిధులతో పక్కన నిర్మాణం చేపడుతామని అన్నారు.జగిత్యాల పట్టణంలో దాదాపు 1000 మీటర్ల కోర్టు,పోలీస్ క్వార్టర్,ఆర్‌డివో ఆఫీస్, ఫారెస్ట్,టౌన్‌హాల్,పార్కు,ఫైర్ ఆఫీస్,మహిళ డిగ్రీ కళాశాల,ఓల్డ్ హైస్కూల్, సివిల్ హాస్పిటల్ ఇలా నిర్మాణాలు చేపట్టి రంగుల చిత్రాలు వేసి డ్రైనేజి నిర్మాణం చేపట్టి,లైట్లు,ఏర్పాటు చేశామని అన్నారు.వీధి వ్యాపార సముదాయ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,కౌన్సిలర్లు చుక్క నవీన్,కోరే గంగమల్లు,పిట్ట ధర్మరాజు, కుసరి అనిల్,నాయకులు సమిండ్ల శ్రీనివాస్,బండారి నరేందర్, కూతురు శేఖర్,పట్టణ పార్టీ ఉపాధ్యక్షులు వోల్లెం మల్లేషం,అధికారుల పాల్గొన్నారు.



# నర్సింగాపూర్ వాసికి డాక్టరేట్

**వీణవంక, ప్రభాత వార్త:** వీణవంక మండలం నర్సింగాపూర్ గ్రామానికి చెందిన పోతరవేన తిరుపతికి గురువారం కాకతీయ యూనివర్సిటీ డాక్టరేట్ ప్రదానం చేశారు. పోతరవేన తిరుపతి కాకతీయ చరిత్ర విభాగంలో గొల్లలు ఆచారాలు, పండగలు అనే అంశంపై పరిశోధన చేసినందున 22వ స్నాతకోత్సవంలో గవర్నర్ తమిళ సౌందార్ రాజన్ కెయు వైస్ ఛాన్సలర్ ఆచార్య టి. రమేష్‌ల చేతుల మీదుగా తిరుపతి డాక్టరేట్ అందుకున్నారు.



# ప్రజా సంగ్రామ యాత్రతో కెసిఆర్ గుండెల్లో దడ



**రామడుగు, ప్రభాతవార్త:** తెలంగాణ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ చేపట్టిన ప్రజాసంగ్రామ యాత్రతో ముఖ్యమంత్రి కెసిఆర్ గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయని బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్‌విఎస్‌ఎస్ ప్రభాకర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని వైశ్య భవన్‌లో జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ తెలంగాణ అంటే ఆ నలుగురు మాత్రమే కాదని, మూడున్నర కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్ష అని పేర్కొన్నారు. ఇటీవల జరిగిన దుబ్బాక, హుజురాబాద్ ఉప ఎన్నికల్లో ప్రజలు ముఖ్యమంత్రి కెసిఆర్‌కు చుక్కలు చూపించారన్నారు. బిజెపి జైత్రయాత్రతో ముఖ్యమంత్రి కెసిఆర్‌కు కంటిమీద కునుకు లేకుండా పోయిందన్నారు. మూడో విడత ప్రజాసంగ్రామ యాత్ర ఈనెల 27న హన్మకొండలో నిర్వహించే బహిరంగ సభతో ముగుస్తుందని తెలిపారు. జిల్లా ఉపాధ్యక్షుడు మేకల ప్రభాకర్ యాదవ్, తాళ్లపెల్లి శ్రీనివాస్, ఒంటెల కర్ణాకర్‌రెడ్డి, రాంకిషన్, జన్నారం విద్యాసాగర్, చంటి జితేందర్, అంజిబాబు , పర్శరాములు పాల్గొన్నారు.

# వీఆర్ఏల గోడు పట్టించుకోండి

**- ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కు వినతి**



**కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతవార్త:** పేస్కేలు, పదోన్నతులు, వారసులకు ఉద్యోగాల జీవో విడుదల చేయాలని కోరుతూ వీఆర్ఏల జేఏసీ జిల్లా చైర్మన్ నలువాల మల్లేశం, డైరెక్ట్ రిక్రూట్‌సంఘం జిల్లా అధ్యక్షుడు చెట్టి రవిల ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట చేపట్టిన నిరవధిక సమ్మె 32వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా వీఆర్ఏల జేఏసీ ఆధ్వర్యంలో తమ గోడు వినాలని కోరుతూ గురువారం రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్‌కు వినతి పత్రం సమర్పించారు. రెండేళ్ల క్రితం ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రకటించిన పేస్కేల్, పదోన్నతులు, వారసులకు ఉద్యోగాల హామీలతో ఉద్యోగ భద్రత ఆశతో జీవిస్తున్నామన్నారు. రెవెన్యూలో వివిధ రకాల కీలకమైన పనులు చేస్తూ చాలీ చాలని వేతనాలతో దుర్భర జీవితాలను గడుపుతున్నామని ఆవేదన వ్యక్తం చేసారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వీఆర్ఏలకు ప్రకటించిన జీవోలు అమలు చేయాలని కోరారు. ఈ సందర్భంగా వినోద్‌కుమార్ స్పందిస్తూ రెండు, మూడు రోజుల్లోగా ప్రభుత్వంతో చర్చిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో రాష్ట్ర జేఏసీ నాయకులు వంగూరు రాములు, జిల్లా జేఏసీ సెక్రటరీ కిన్నెర కొమురయ్య, కన్వీనర్ పూరెల్ల మధు, కో కన్వీనర్ నలువాల సాయికిషోర్, బొల్లం సంపత్‌వర్మ, నీర్ల రేవంత్, గాజుల తిరుపతి, గాండ్ల నవీన్‌కుమార్, అనిల్, అవినాష్, అంజె రవీందర్, రాజు, గోనెల సంపత్, హరీష్, టి.రాములు, చాతర్ల నరేష్, పద్మారావు, అజిత, చందన, స్వాతి తదితరులున్నారు.

# రాజన్న సిరిసిల్ల ఎస్పీ ప్రొఫైల్ ఫోటోతో నకిలీ ఇన్‌స్టాగ్రాం ఖాతా కలకలం

**- డబ్బులు కావాలని పలువురికి ఇన్‌స్టాగ్రామ్ ఖాతా ద్వారా మెసేజ్‌లు**
**- ఎవరూ స్పందించవద్దని ఎస్పీ రాహుల్ హెగ్డే సూచన**




**సిరిసిల్ల క్రైమ్, ప్రభాతవార్త :** రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే ఫోటోతో నకిలీ ఇన్‌స్టాగ్రామ్ ఖాతా సృష్టించిన సైబర్ నేరగాళ్లు గురువారం ఉదయం నుండి పలువురికి మెసేజ్‌లు పంపుతూ డబ్బులు డిమాండ్ చేస్తున్నారు. డబ్బులు అడిగితే స్పందించవద్దని జిల్లా ఎస్పీ అన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. గురువారం తన ప్రొఫైల్ ఫోటోతో కూడిన నకిలీ ఇన్‌స్టాగ్రామ్ నుండి మెసేజ్‌లు వచ్చాయనే విషయం తన దృష్టికి వచ్చిందని తెలిపారు. ఎవరైనా జిల్లా అధికారులను గానీ, ప్రజాప్రతినిధులను గానీ ప్రజలను గానీ డబ్బులు అడిగితే స్పందించవద్దని, వెంటనే సమాచారం ఇవ్వాలని జిల్లా ఎస్పీ ప్రకటనలో పేర్కొన్నారు.

# ప్రత్యేక పూజలు నిర్వహించిన జిఎం



**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** సింగరేణి ఆర్జీ 2 నుంచి ఆర్జీ 3కి బదిలీపై వెళ్తున్న జిఎం టి.వెంకటేశ్వర్ రావు గురువారం స్థానిక వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆయన వెంట పలువురు అధికారులున్నారు.

## వార్త కథనానికి స్పందన

# చదువుకు సాయం అందింది

**- అరవింద్‌కు అండగా మాజీ జడ్పీటీసీ శ్రీకుమార్ - స్కూటర్ అందించేందుకు ముందుకు**



**కోనరావుపేట,ప్రభాతవార్త:** ఉన్నత చదువులు చదువుకునేందుకు అరవింద్‌కు సాయం అందింది. అరవింద్ కాలేజీకు వెళ్లేందుకు స్కూటర్ ఇచ్చేందుకు అపన్నహస్తం ముందుకు వచ్చింది. పదిరోజుల్లో అరవింద్‌కు స్కూటర్ అందిస్తామని మాజీ జడ్పీటీసీ చెన్నమనేని శ్రీకుమార్ తెలిపారు. గురువారం "వార్త" దినపత్రికలో ' చదువుకుంటా సాయం చేయండి' అనే కథనం ప్రచురితం కావడంతో స్పందించిన శ్రీకుమార్ రూ.80 వేల విలువగల స్కూటర్‌ను పది రోజుల్లో అందిస్తామన్నారు. అరవింద్ చదువుకునేందుకు నిత్యం కాలేజీకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా స్కూటర్ పై వెళ్లవచ్చన్నారు. ఇంతకుముందుక ధర్మారం గ్రామానికి చెందిన జ్యోతి, నిజామాబాద్ గ్రామానికి చెందిన రామచంద్రంలకు సైతం స్కూటర్‌లను అందజేయడం జరిగిందన్నారు. చదువుకునేందుకు కాలేజీకు వెళ్లేందుకు స్కూటర్ అందజేస్తున్న శ్రీకుమార్‌కు అరవింద్‌తో పాటు తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

# నేడు సీనియర్ సివిల్ కోర్టును ప్రారంభించనున్న హైకోర్టు చీఫ్ జస్టిస్ ఉజ్జల్ భూయాన్

**వేములవాడ, ప్రభాతవార్త :** వేములవాడ పట్టణంలోని బాలానగర్ కోర్టు భవనంలో ఇటీవల మంజూరైన సీనియర్ సివిల్ కోర్టును శుక్రవారం ఉదయం హైకోర్టు చీఫ్ జస్టిస్ ఉజ్జల్ భూయాన్ వర్చువల్ విధానంతో ప్రారంభిస్తున్నట్లు బార్ అసోసియేషన్ అధ్యక్షులు వేముల సుధాకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి గుడిసె సదానందంలు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా పోర్టు పోలియో జడ్జ్ హైకోర్టు జడ్జి ఎ.సంతోష్‌రెడ్డి, జస్టిస్ శ్రీనివాస్‌లు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎన్.ప్రేమలత, జూనియర్ సివిల్ జడ్జి ప్రతీక్ సిహాగ్‌లు హాజరవుతారని పేర్కొన్నారు.

# దేశ సంరక్షణ కోసం పాటుపడే పార్టీ బిజెపి

- ప్రజల సంక్షేమమే నా ప్రథమ కర్తవ్యం - గ్రామాలలో పార్టీ భలోపేతమే నా లక్ష్యం
- కార్యకర్తలు సైనికునివలే పనిచేయాలి
- ప్రతి గ్రామంలో శివాజి విగ్రహాలు, బిజెపి జెండాలు ఏర్పాటు
- బిజెపి నేత డా.శైలేంధర్ రెడ్డి



**జగిత్యాల బ్యూరో, ప్రబాతవార్త:** దేశ సంరక్షణ ప్రధాన ధ్యేయంగా పాటుపడే పార్టీ బిజెపి అని,అలాంటి పార్టీలో చేరడం తనకు గర్వకారణంగా ఉందని బిజెపి నేత,ప్రముఖ దంత వైద్య నిపుణులు డా.ఎడమల శైలేంధర్ రెడ్డి అన్నారు.బిజెపి అగ్రనేత,కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా సమక్షంలో ఈ నెల 21న బిజెపిలో చేరిన శైలేంధర్ రెడ్డి గురువారం మొట్టమొదటి సారిగా జగిత్యాల పట్టణంలో పార్టీ కార్యకర్తలు,అభిమానులతో గొల్లపల్లి రొడ్డులోగల ఎబి కన్వేన్షన్‌లో సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోడీ భారతదేశాన్ని ప్రపంచంలోనే శక్తివంతమైన దేశంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నారని,గతంలో చిన్న చిన్న దేశాలకు కూడా భయపడే స్థాయి నుండి మన భారతదేశాన్ని అగ్ర దేశాలకు సైతం తలవంచని దేశంగా శక్తివంతంగా తయారు చేసింది బిజెపి ప్రభుత్వం అని అన్నారు. నిజమాబాద్ ఎంపి దర్మపురి అర్వింద్, రాష్ట్ర చేరికల కమిటి చైర్మన్, హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కరీంనగర్ ఎంపి బండి సంజయ్ అద్వర్యంలో బిజెపి చేరానని, దేశం కోసం,ధర్మం కోసం కృషి చేసే పార్టీలో నన్ను ఆహ్వానించిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షాకు కృతజ్ఞతలు తెలిపారు.జగిత్యాల నియోజకవర్గంలో బిజెపి పార్టీని శక్తివంతం చేసేందుకు తన వంతు కృషి చేస్తానని, ప్రజాసంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తానని, నియోజక వర్గంలోని ప్రజలకు ఎలాంటి అపద వచ్చిన ముందుండి వారి సమస్యలు పరిష్కరించి, వారికి అండగా ఉంటానని, ప్రతి గ్రామంలో బిజెపి జెండాతో పాటు, శివాజి విగ్రహాలు ఏర్పాటు చేస్తానని, పెర్కొన్నారు. నిజామాబాద్ ఎంపి దర్మపురి అరవింద్ జన్మదినాన్ని పురస్కరించుకొని డా.శైలేందర్ రెడ్డి ఆద్వర్యంలో పార్టీ కార్యకర్తలు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. సారంగాపూర్, బీర్పూర్,రాయికల్ మండలాల నుండి వచ్చిన పార్టీ కార్యకర్తలు,అభిమానులు శైలేంధర్ రెడ్డిని శాలువాలతో,పుష్ప గుచ్చాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మ్యాన మహేష్,తిరుపతి,దశరథ రెడ్డి,కొక్కు గంగాధర్, వీరబత్తిని అనిల్ కుమార్, మదన్మోహన్, వేణు, రవితేజ, నారపాక అశోక్, వివిధ మండలాలకు చెందిన బిజెపి కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.



# జిల్లా పశువైద్య,పశు సంవర్దక శాఖ అధికారి బదిలీ వీడ్కోలు సన్మానం



**జగిత్యాల బ్యూరో, ప్రబాతవార్త:** జగిత్యాల జిల్లా పశువైద్య,పశు సంవర్ధక శాఖ అధికారిగా మహబూబ్‌బాద్ జిల్లాలో పనిచేస్తున్న అసిస్టెంట్ డైరెక్టర్ డా.ఎస్ఎల్ మనోహార్‌ను పూర్తి స్థాయి అదనపు భాద్యతలపైన జగిత్యాల జిల్లా పశువైద్య,పశు సంవర్ధక శాఖ అధికారిగా విధులు చేపట్టారు.గత 5 నెలలుగా విశిష్ట సేవలు అందించి జనగాం జిల్లా పశువైద్య,పశు సంవర్ధక శాఖ అధికారిగా బదిలీపై వెళ్లడం పట్ల బుదవారం జిల్లా కార్యాలయంలో వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్‌లు కందుకూరి పూర్ణ చందర్ ఆయనను ఘనంగా శాలువాతో సత్కరించి సన్మానించారు.ఈ కార్యక్రమంలో లైవ్‌స్టాక్ అసిస్టెంట్‌లు ఖాళిక్, రాజలింగం, కంప్యూటర్ ఆపరేటర్ ప్రసాద్, రాజేంధర్, ఆజం తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకై మట్టిగణపతులే వాడాలి



**కరీంనగర్ కల్చరల్, ప్రభాతవార్త:** పర్యావరణ పరిరక్షణకై ప్రతి ఒక్కరు మట్టి గణపతులు వాడాలని సిపి సత్యనారాయణ పిలుపునిచ్చారు. గురువారం భరోసా స్వచ్ఛంద సంస్థ, జై గణేశ భక్తి సేవా సమితి సంయుక్త ఆద్వర్యంలో రూపొందించిన పోస్టర్‌ను గురువారం సిపి ఆవిష్కరించారు. మట్టి గణపతి, జలవనరులకు మేలు చేస్తుందన్నారు. వివిధ రకాల రసాయనాలతో తయారైన గణపతి విగ్రహాలతో కాలుష్యం పెరిగి ముప్పు సంభవిస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ మట్టి గణపతినే పూజించాలన్నారు. భరోసా సంస్థ అధ్యక్షుడు అక్కినపల్లి నాగరాజు, బాద్యులు మల్యాల వేణుగోపాల్, బొడ్ల సంతోష్, జంజీరాల వేణు తదితరులున్నారు.

# విద్యార్థులు పట్టుదలతో చదవాలి

## పెద్దపల్లి డీఈవో మాధవి



**ఎలిగేడు,ప్రభాతవార్త :** ఎలిగేడు విద్యార్థులు పట్టుదలతో చదివి తల్లిదండ్రుల కలలు నిజం చేయాలని పెద్దపల్లి డీఈవో మాధవి అన్నారు.గురువారం ఎలిగేడు మండలం నర్సాపూర్ సుల్తాన్‌పూర్ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. యుపిఎస్ నర్సాపూర్ పాఠశాలలో మన ఊరు మనబడి కింద నిర్మిస్తున్న గదులను పరిశీలించి త్వరగా పూర్తిచేయాలని సూచించారు. విద్యార్థులకు ఉచితంగా గణిత బుక్స్‌ను డీఈవో మాధవి చేతుల మీదుగా అందజేశారు. విద్యార్థులు ఒక లక్ష్యం పెట్టుకుని కష్టపడి చదవాలని సూచించారు. సుల్తాన్‌పూర్ పాఠశాలను తనిఖీ చేసి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థుల పుస్తకాలను బుక్స్‌ను పరిశీలించారు. విద్యార్థులను దత్తత తీసుకొని 100 శాతం ఫలితాలు వచ్చేలా ఉపాధ్యాయులు సూచించారు. వీరి వెంట ఎంఈవో కవిత ప్రధానోపాధ్యాయులు సుదర్శన్ వెంకటేశ్వరరావు,రెడ్డి టిఎస్ సుల్తాన్పూర్ హెచ్ఎం సంతోష్‌రెడ్డి,సిఆర్పి లక్ష్మీనారాయణతో పాటు ఉపాధ్యాయులు ఉన్నారు.

# కళ్యాణ లక్ష్మీ షాది ముబారక్ చెక్కుల పంపిణీ వేగవంతం చేయాలి

- పెండింగ్‌లో ఉన్న ప్రజావాణి సమస్యలను పరిష్కరించాలి
- ధరణి సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలి - జిల్లా కలెక్టర్ జి.రవి



**జగిత్యాల బ్యూరో, ప్రబాతవార్త:** కళ్యాణ లక్ష్మీ షాది ముబారక్ చెక్కుల పంపిణీ వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జి.రవి అధికారులకు ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి అధికారులతో జూమ్ వెబ్ కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ జి.రవి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కళ్యాణ లక్ష్మి,షాది ముబారక్ చెక్కుల పంపిణీలలో జాప్యం ఎందుకు జరుగుతుందని, ఆలస్యం జరగకుండా వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను అడిగి తెలుసుకున్నారు.ధరణి ద్వారా ఆన్‌లైన్‌లో వచ్చిన ధరఖాస్తులను పరిష్కరించాలని ఎమ్మార్వోలకు ఆదేశించారు.ఏఏ గ్రామాలలో ఏఏ సర్వే నంబర్లు జన్యూన్ గా ఉన్నాయో మీసేవా ఆపరేటర్‌తో కలిసి ఫీల్డ్ వెరిఫికేషన్ చేసి రిపోర్ట్ సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ధరణిలో పేరు మార్పు,భూమి వర్గీకరణ మార్పు,భూమిరకం మార్పు,భూమి వినియోగాన్ని నాలా నుండి వ్యవసాయానికి మార్చాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు.ప్రజావాణి ద్వారా వచ్చిన సమస్యలు పెండింగ్‌లో లేకుండా వేగవంతంగా పరిష్కరించాలని అధికారులకు ఆదేశించారు. బిఎల్‌వోలకు ఎన్నికల గురించి శిక్షణ కార్యక్రమం చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ మీటింగ్‌లో అదనపు కలెక్టర్ బిఎస్ లత, ఎల్‌డియం వెంకట్‌రెడ్డి, ఏడిమైన్స్ విజయ్ కుమార్,జిల్లా వ్యవసాయ అధికారి సురేష్, ఆర్‌డివోలు, కలెక్టరేట్ సుపరిడేంట్లు, అధికారులు, తహాశీల్దార్లు, నాయాబ్ తహాశీల్దార్లు పాల్గొన్నారు.

# పోటీ పరీక్షల ఉచిత శిక్షణ దరఖాస్తులకు సెప్టెంబర్ 3 వరకు గడువు

**జగిత్యాల బ్యూరో, ప్రబాతవార్త:** బీసీ స్టడీ సర్కిల్ ఆద్వర్యంలో గ్రూప్ 3,4 డిఎస్సీ గురుకులం టీచర్ ఉద్యోగాల పోటి పరీక్షల ఉచిత శిక్షణ దరఖాస్తులకు సెప్టెంబర్ 3 వరకు గడువు పెంచుతున్నట్లు జగిత్యాల జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి సాయిబాబా ఒక ప్రకటనలో తెలిపారు.సంబందిత వెబ్‌సైట్‌లో జగిత్యాల జిల్లాకు చెందిన అభ్యర్థులు ధరఖాస్తు చేసుకోవాలని అన్నారు.మరిన్ని వివరాలకు 08782268686 ను సంప్రదించాలని సూచించారు.

# మట్టి ఒడ్డెర కుల సంఘ భవనానికి నిధులు మంజూరు చేసిన మంత్రి కొప్పుల ఈశ్వర్

**గొల్లపల్లి, ప్రబాతవార్త:** కరీంనగర్‌లో సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ క్యాంపు కార్యాలయంలో గొల్లపల్లి పట్టణానికి చెందిన మట్టి ఒడ్డెర కులస్థులు కలిసి వారి కుల సంఘ భవనానికి నిధులు మంజూరు చేయాలని కోరగా వెంటనే స్పందించి మంత్రి కొప్పుల ఈశ్వర్ 5 లక్షల రూపాయలు మంజూరు చేస్తామని హామీ ఇవ్వడంతో మట్టి ఒడ్డెర కుల సంఘం సభ్యులు మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సమావేశంలో గొల్లపల్లి వైస్ ఎంపిపి ఆవుల సత్యం,మట్టి ఒడ్డెర సంఘ పెద్దలు శివరాత్రి సమ్మయ్య,ఒర్పు యాదగిరి,వరికుప్పల సమ్మయ్య,రవి తదితరులు 50 మంది ఉన్నారు.



# వాహనదారుల ఇక్కట్లు.. పాలకులకు పట్టవా

- తెగిన కాజ్‌వే పై వాహనాల రాకపోకలు - మరమ్మతులు మరిచిన అధికారులు



**కోనరావుపేట,ప్రభాతవార్త:** వాన కాలంలో ప్రారంభంలో కురిసిన భారీ వర్షాలకు మూలవాగు పై కాజ్‌వేలు కూలిపోయాయి. వాహనదారులకు రాకపోకలకు నిత్యం ఇక్కట్లు పడుతున్నారు. సిరిసిల్ల నుంచి నిమ్మపల్లికి వెళ్లె ప్రధాన రహదారి పై ఉన్న కాజ్‌వే పూర్తిగ కొట్టుకుపోయింది. దీంతో ఆ గ్రామానికి వెళ్లెందుకు కోనరావుపేట మీదుగా చుట్టూ తిరిగి వెళ్లె పరిస్థితి నెలకొంది. అదేవిధంగా మండలంలోని మామిడిపల్లి–నిజామాబాద్ గ్రామాల మధ్య ఉన్న మూలవాగు పై ఉన్న కాజ్‌వే పూర్తిగా కొట్టుకుపోయింది. మామిడిపల్లి మీదుగా ప్రముఖ పుణ్యక్షేత్రమైనా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి వెళ్లెందుకు భక్తులు నిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ద్విచక్రవాహనదారులు మాత్రం కూలిన కాజ్‌వే పై నిత్యం సర్కస్ ఫీట్‌లు చేయాల్సిన దుస్థితి ఏర్పడింది. కొంతమంది అదుపు తప్పి కింద పడిన సందర్భాలు ఉన్నాయి. ఇప్పటికైనా పాలకులు స్పందించి,కూలిపోయిన కాజేవెలకు మరమ్మతులు చేయాలని వాహనదారులు కోరుతున్నారు.

# బహిరంగ సభకు భారీగా తరలిరండి

**-ప్రజలంతా బీజేపీ వైపే చూస్తున్నారు**

**-బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్**

తిమ్మాపూర్, ప్రభాతవార్త:

ప్రజాసంగ్రామ యాత్ర ముగింపు సందర్భంగా ఈనెల 27న హన్మకొండలో జరిగే బహిరంగ సభకు ప్రజలు భారీగా తరలిరావాలని మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ పిలుపునిచ్చారు. బహిరంగ సమావేశాన్ని ఉద్దేశించి కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం మక్తపల్లిలో గురువారం సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో అవినీతి, అక్రమాలు పెరిగిపో యాయని ఆరోపించారు. ప్రజాప్రతి నిధులు పరిపాలనను మర్చిపోయి ధనార్జనలో మునిగిపోయారని విమర్శించారు. రాష్ట్ర ప్రజలంతా బీజేపీ నేత్రుత్వంలోని దేశ ప్రధాని



నరేంద్రమోడీ నాయకత్వం వైపే చూస్తున్నారని పేర్కొన్నారు. బండి సంజయ్ నేత్రుత్వంలో జరుగుతున్న ప్రజా సంగ్రామయాత్రకు ప్రజలంతా బ్రహ్మరథం పడుతున్నారని తెలిపారు. బీజేపీ బలోపేతంగా తయ్యారయ్యేందుకు కార్యకర్తలు కృషి చేయాలని పేర్కొన్నారు. అనంతరం దళితమోర్చా, బీజేవైఎం అధ్యక్షుడు ఆయనను శాలువాతో సన్మానించారు. ఈసమావేశంలో జిల్లా ఈసీ సభ్యులు తమ్మిశెట్టి మల్లయ్య, బూట్ల శ్రీనివాస్, మావురపు సంపత్, ప్రధాన కార్యదర్శులు కిన్నెర అనిల్, గొట్టిముక్కుల తిరుపతిరెడ్డి, ఉపాధ్యక్షుడు వైద్యుల వెంకట్‌రెడ్డి, తమ్మనవేణి రాజుయాదవ్, పబ్బ తిరుపతి, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి బోనాల మోహన్, అధికార ప్రతినిధి వేల్పుల రవీందర్‌యాదవ్, ఓబీసీ మోర్చా జిల్లా క్యాదర్శి ఎర్రోజు లక్ష్మణ్, దళిత మోర్చా అధ్యక్షుడు ఎల్కపల్లి స్వామి, బీజేవైఎం అధ్యక్షుడు గడ్డం అరుణ్, కిసాన్ మోర్చా ఈసీ మెంబర్ కొయ్యడ శ్రీనివాస్‌గౌడ్, రేగుల శ్రీనివాస్, నేదునూరి సుమలత, బుర్ర శ్రీనివాస్‌గౌడ్, ఆవుల వేణుయాదవ్, ఐల రాజశేఖర్, అన్నాడి రమణారెడ్డి, పడాల సారయ్య, ఎలుక మురళి, దుండె వీరశేఖర్, మాదన మహేష్, మామిడి రాజు, దుర్సెట్టి అజయ్, గొల్లపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మానకొండూర్ ఎమ్మెల్యే డా.రసమయి బాలకిషన్ పరామర్శ

తిమ్మాపూర్, ప్రభాతవార్త:



తిమ్మాపూర్ మండల టీఆర్ఎస్ పార్టీ యువత ప్రధాన కార్యదర్శి వంగల శ్రీనివాస్‌రెడ్డి తల్లి ప్రమీలమ్మ ఇటీవల మరణించగా గురువారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి తమ సానుభూతి తెలిపిన రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్, మానకొండూర్ ఎమ్మెల్యే డా.రసమయి బాలకిషన్ ఆయనతో పాటు టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రావుల రమేష్, మాజీ డైరెక్టర్ కేతిరెడ్డి దేవేందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## నగరంలో ఎలాంటి ర్యాలీకి అనుమతి లేదు

**టౌన్ ఏసిపి తుల శ్రీనివాస్‌రావు**

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:



నగరంలో ఎలాంటి ర్యాలీలకు పోలీసులు అనుమతి ఇవ్వలేదని, ఎవరైనా ర్యాలీ నిర్వహించడానికి వస్తే అదుపులోకి తీసుకుంటామని టౌన్ ఏసిపి తుల శ్రీనివాసరావు తెలిపారు. కొంత మంది సోషల్ మీడియాలో శుక్రవారం ర్యాలీ నిర్వహించు కునేందుకు పోలీసులు అనుమతిని ఇచ్చారని వైరల్ చేస్తున్న విషయం తమ దృష్టికి వచ్చిందని, దానిలో ఎలాంటి వాస్తవం లేదని స్పష్టం చేశారు. ప్రస్తుత శాంతి భద్రలను దృష్టిలో ఉంచుకుని వివిధ పార్టీల ర్యాలీలకు అనుమతిని నిరాకరించడం జరిగిందన్నారు. ఇప్పటికే కొంతమందిపై నిఘా ఉంచినట్లు తెలిపారు. శాంతి భద్రత విఘాతం కలిగిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

## ఘనంగా బిపి మండల్ జయంతి వేడుకలు

చందుర్తి, ప్రభాతవార్త :



బహుజన రిజర్వేషన్ కోసం నిరంతరం పోరాటం చేసిన బిపి మండల్ 104వ జయంతి వేడుకలను చందుర్తి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిపి మండల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు విక్కుర్తి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ సామాజిక న్యాయ సూత్రధారి బిందేశ్వరీ ప్రసాద్ మండల్ 1918 నుండి 1982 వరకు బీహార్ రాష్ట్ర రెండవ బీసీ ముఖ్యమంత్రిగా, పార్లమెంట్ సభ్యుడిగా జిల్లా మెజిస్ట్రేట్‌గా, జాతీయ బీసీ కమిషన్ చైర్మన్‌గా సేవలందించారన్నారు. ఈ దేశ జనాభాలో సగానికిపైగా ఉన్న ఓబీసీలకు మేలు చేసిన మహనీయుడు బిందేశ్వర్ ప్రసాద్ మండల్ అని కొనియాడారు. కేంద్రంలో విద్య, ఉద్యోగాల్లో బీసీలకు 27 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ఆయన చైర్మన్‌గా ఉన్న మండల్ కమిషన్ ప్రతిపాదించిందని, ఇది జాతీయ 2వ బీసీ కమిషన్. మండల్ దేశ వ్యాప్తంగా పర్యటించి 1980 డిసెంబర్ 31న 40 సూచనలు చేస్తూ నివేదిక సమర్పించారని, 40 సూచనల్లో కేవలం రెండయిన 1993 నుండి కేంద్రంలో విద్య, ఉద్యోగ 27 శాతం రిజర్వేషన్లు, 2008 నుండి ఉన్నత విద్యాసంస్థల్లో 27 శాతం రిజర్వేషన్లు పొందడానికి క్రిమిలేయర్‌తో బాటు సవాలక్ష ఆంక్షలు ఉండడంతో ఇప్పటికీ ఓబిసిలకు సరైన న్యాయం జరగలేదని, 28 ఏళ్ల నుండి రిజర్వేషన్లు ఉన్నా ఇంకా కేంద్రంలో 10 శాతం కూడా ఓబీసీ ఉద్యోగులు లేరంటే పాలకులు దుర్నీతి అర్థం చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరేష్, ముఖేష్, రవి, చంద్రకళ, సాహితీ, స్వప్న, మమత విద్యార్థులు పాల్గొన్నారు.

## కారోబార్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా మారెల్ల రాజేష్

చిగురుమామిడి, ప్రభాతవార్త



గ్రామపంచాయితీల్లో పనిచేసే కారోబార్లు అండ్ సిబ్బంది యూనియన్ అసోసియేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడిగా చిగురుమామిడి మండలం సీఎం కేసీఆర్ దత్తత గ్రామం చిన్నముల్కనూర్‌కు చెందిన మారెల్ల రాజేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. కరీంనగర్‌లోని అంబేద్కర్ స్టేడియంలో రాష్ట్ర తెలంగాణ గ్రామపంచాయితీ కారోబార్ అండ్ సిబ్బంది యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు గాదరబోయిన సంతోష్, ప్రధాన కార్యదర్శి బింగి గణేష్ గార్ల అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడి ఎన్నిక జరిగినట్లు వారు తెలిపారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు మారెల్ల రాజేష్ మాట్లాడుతూ కారోబార్లు, గ్రామపంచాయితీ కార్యాలయాల్లో పనిచేసే సిబ్బంది సమస్యల పరిష్కారం కొరకు నిరంతరం పాటుపడతానని, తనపై నమ్మకం ఉంచి జిల్లా అధ్యక్షుడిగా ఎన్నుకున్న రాష్ట్ర కమిటీకి రాజేష్ కృతజ్ఞతలు తెలిపాడు. చిగురుమామిడి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన కారోబార్లు రాజేష్‌ను ఈ సందర్భంగా అభినందించారు.

## ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

తిమ్మాపూర్, ప్రభాతవార్త:



తిమ్మాపూర్ మండల కేంద్రంలో గత సోమవారం డబుల్ బెడ్ రూం ఇండ్ల పంపిణీ జరిగిన విషయం తెలిసిందే. అయితే ఇందులో అర్హులకు కాకుండా అనర్హులకు ఇండ్లు ఇవ్వడంపై బీఎస్పీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మండల కేంద్రంలో రాజీవ్ రహదారిపై గురువారం ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ దిష్టిబొమ్మను దహనం చేశారు. అనర్హులకు కేటాయించిన ఇండ్లను తిరిగి తీసుకొని అర్హులకు ఇవ్వాలని ఆపార్టీ నియోజకవర్గ ఇంచార్జి సంగుపట్ల మల్లేశం డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కార్యదర్శి మాతంగి మల్లయ్య, తిమ్మాపూర్ మండల కన్వీనర్లు వద్దిరాల అభిలాష్, గుర్రం సత్యనారాయణ, రేణిగుంట సెక్టార్ నాయకులు ఎలగందుల సదానందం, తిమ్మాపూర్ సెక్టార్ నాయకులు వేల్పుల పోశయ్యయాదవ్, బొర్ర మల్లయ్య, మాతంగి వెంకటస్వామి, బొర్ర పద్మ, బొర్ర పోచవ్వ, మహిళలు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మా తాగుబోతు నాన్నపై కేసు పెట్టండి సారు అంటూ ఠాణా మెట్లెక్కిన బుడ్డోడు

ముస్తాబాద్, ప్రభాతవార్త :



మండల కేంద్రానికి చెందిన సుంకపాక బాలకిషన్ అనే వ్యక్తి వ్యాన్ డ్రైవర్‌గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. బాలకిషన్‌కు భార్య దీపిక, కుమారుడు భరత్(9), కూతురు శివాణి(5)లు ఉన్నారు. కాగా బాలకిషన్ మాద్యానికి బానిసై నిత్యం భార్య మౌనికతో పాటు పిల్లలను వేధింపులకు గురిచేస్తున్నాడని రోజు ఇదే క్రమంలో వేధింపులు ఉండడంతో తల్లిపడుతున్న బాధను భరించలేని తొమ్మిదేళ్ల కుర్రాడు పోలీసు ఠాణా మెట్లెక్కాడు. ఎస్ఐ వెంకటేశ్వర్లును కలిసి తన తల్లితో పాటు సోదరిని మానాన్న నిత్యం వేధిస్తున్నాడని నాన్నపై కేసు పెట్టాలని వెల్లడించారు. బుడ్డోడు చెప్పిన మాటలతో ఎస్ఐ కుటుంబ సభ్యులను ఠాణాకు పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించారు. నేరుగా పోలీస్ స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేసిన ఆ బుడ్డోడిని ఎస్ఐ వెంకటేశ్వర్లుతో పాటు పలువురు అభినందించారు.

## జీవో 69ను రద్దు చేయాలి

**- విశ్వబ్రాహ్మణ ఐక్య సంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతి**

రుద్రంగి, ప్రభాతవార్త :




ప్రభుత్వ జీవో నెంబర్ 69ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ విశ్వబ్రాహ్మణ ఐక్య సంఘం ఆధ్వర్యంలో మండల తహసీల్దార్‌కు గురువారం వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో 59 ద్వారా విశ్వకర్మల చేతివృత్తులు నిర్వీర్యం అవుతున్నాయన్నారు. వెంటనే జీవోను రద్దు చేసి 2016లో ఉన్న 55జీవోను అమలు పరచాలని కోరారు. యాదవులకు గొర్రెలు, మత్స్యకారులకు చేపలు, నేతన్నలకు ఉపాధి, గౌడన్నలకు ఫించన్లు, దళితులకు దళితబంధు, నాయి బ్రాహ్మణులకు రజకులకు కరెంటు సబ్సిడీ కల్పిస్తూ అన్ని కులాలకు మేలు చేసిన ప్రభుత్వం విశ్వకర్మలను మాత్రం మరిచిపోయిందన్నారు. ఇప్పటివరకు విశ్వకర్మలకు రాష్ట్ర ప్రభుత్వం ఎలాంటి ఉపాధి అవకాశాలు, ఫించన్లు ఇవ్వలేకపోయిందన్నారు. విశ్వకర్మలకు ఫించన్లు ఉద్యోగాలు సబ్సిడీలు, 2 వేల కోట్లతో విశ్వకర్మల కార్పోరేషన్ ఏర్పాటు చేయాలని కోరారు.

## బిజెపి, టిఆర్ఎస్‌లు రైతులతో చెలగాటమాడుతున్నాయి

### -బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేంధర్‌రెడ్డి

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :



షుగర్ ఫ్యాక్టరీ, పసుపు బోర్డు విషయంలో బిజెపి, టిఆర్ఎస్‌లు రైతులతో చెలగాటమాడుతున్నాయని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేంధర్‌రెడ్డి ఆరోపించారు. గురువారం పట్టణంలోని కాంగ్రెస్ కార్యాలయంలో ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ బిజెపి, టిఆర్ఎస్‌లు కలిపి పరిష్కరించవలసిన విషయంలో ఈ రెండు పార్టీలు ఒకరిపై ఒకరు నిందలు వేస్తూ రైతులను రెచ్చగొడుతూ పబ్బం గడుపుకుంటున్నాయని ఆరోపించారు. ఈ రెండింటి కాంగ్రెస్ పార్టీ సుదీర్ఘ పోరాటం చేయడానికి రైతులతో కలిసి కార్యాచరణ రూపొందిస్తున్నట్లు తెలిపారు. షుగర్ ఫ్యాక్టరీ, పసుపు బోర్డు విషయంలో రైతులు చేసే ప్రతి పోరాటానికి కాంగ్రెస్ మద్దతు తెలుపుతుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఆధికారంలోకి వస్తే షుగర్ ఫ్యాక్టరీని తెరిపించడంతో పాటు పసుపుకు రూ.12వేల మద్దతు ధరతో పసుపు బోర్డు ఏర్పాటు చేస్తామని కాంగ్రెస్ పార్టీ రైతు డిక్లరేషన్‌లో రాహుల్‌గాంధీ, రేవంత్‌రెడ్డిలు ప్రకటించారాని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ,మండలాధ్యక్షుడు జెట్టిలింగం, తిప్పిరెడ్డి అంజిరెడ్డి, నాయకులుకొమ్ముల సంతోష్‌రెడ్డి, రాంప్రసాద్, చైతన్య, అబ్దుల్లాలు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటిలో మొక్కలు నాటి సంరక్షణ చర్యలు చేపట్టాలి

### -ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



ప్రతి ఇంటిలో మొక్కలు నాటి వాటికి సంరక్షణ చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు తెలిపారు. హరితహారంలో భాగంగా పట్టణంలోని 19,21,26 వార్డులలో ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు ఒక్కొ ఇంటికి 6మొక్కల చొప్పున పూలమొక్కలు, పండ్ల మొక్కలను గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మెట్‌పల్లి మున్సిపాలిటిలో అన్ని వార్డులలో ఇంటింటికి ఆరు మొక్కల చొప్పున పండ్ల, పూల మొక్కలు ప్రతి ఇంటికి నాటాలని, మొక్కల సంరక్షణ బాధ్యత కూడా ఇంటి యాజమానులు తీసుకోవాలన్నారు. తెలంగాణ రాష్ట్రం అంతటా పచ్చతోరణం చేయాలనే ఉద్దేశ్యంతో, సంకల్పంతో పకడ్బందీగా చేస్తున్న మంచి కార్యక్రమాన్ని రాబోయే తరానికి మంచి కలుషితం లేని గాలి, వాతావరణాన్ని అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత సత్యనారాయణ, వైస్‌చైర్మెన్ చంద్రశేఖర్‌రావు, కమీషనర్ సమ్మయ్య, కౌన్సిలర్ భీమనాతి సత్యనారాయణ, చర్లపల్లి రాజేశ్వర్‌గౌడ్, ఆర్పీలు, వార్డు ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్ట్‌లకు ఇళ్ళ స్థలాలు వెంటనే ఇవ్వాలి

### -మెట్‌పల్లి మాజీ ఎమ్మెల్యే కొమొరెడ్డి రాములు

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



జర్నలిస్ట్‌లకు ఇళ్ళ స్థలాలు ఇవ్వాలని సుప్రీంకోర్టు ఛీఫ్ జస్టిస్ ఎన్వి రమణ తీర్పులో చెప్పారాని, కోరుట్ల నియోజకవర్గంలోని 4 మండలాల్లో జర్నలిస్ట్‌లకు ఇళ్ళుగాని ఇళ్ళ స్థలాలు గాని ప్రభుత్వం ఒక నెల రోజులో కేటాయించాలని మెట్‌పల్లి మాజీ ఎమ్మెల్యే కొమొరెడ్డి రాములు ప్రభుత్వాన్ని గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్ట్‌లకు ఇళ్ళ స్థలాలను ప్రభుత్వం కేటాయించాలని ఇది వరకే పలుమార్లు విన్నవించామని, కానీ ప్రభుత్వం ఎదో ఒక కుంటి సాకు చెబుతూ నిరుపేద జర్నలిస్ట్‌ల నిర్లక్ష్యం చేసిందని ఆగ్రహించారు. ఇప్పటికైనా ప్రభుత్వం సుప్రీంకోర్టు గౌరవించి చిన్నపెద్ద అనే తేడా లేకుండా జర్నలిస్టులందరూ లబ్ది పొందేలా ప్రభుత్వం సత్వరమే చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే జర్నలిస్ట్‌లకు సంఘీభావంగా నేడు మెట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ధర్నా చేపడుతున్నట్లు తెలిపారు. ఇట్టి ధర్నాకు కాంగ్రెస్ శ్రేణులు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.

## అప్పుల బాధతో యువకుడి ఆత్మహాత్య

ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :



అప్పుల బాధతో యువకుడు ఆత్మహాత్య చేసుకున్న సంఘటన గురువారం మండల కేంద్రంలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం...మండల కేంద్రానికి చెందిన నేమూరి నవీన్(30) జీవనోపాధి నిమిత్తం బెహరన్ వెళ్ళగా అక్కడ చాలిచాలనీ జీతంతో పని చేస్తూ ఇబ్బందులు ఎదుర్కొని స్వగ్రామానికి తిరిగి వచ్చాడు. చేసిన అప్పులకు వడ్డీలు పెరిగిపోవడంతో మళ్ళీ గల్ఫ్ వెళ్ళాలని అనుకున్న తరుణంలో కరోనాతో వెళ్ళలేక పోయాడు.. దీంతో చేసిన అప్పులు కట్టలేక మనస్థాపానికి గురై ఉరి వేసుకున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కాగా మృతుడికి భార్య, ఆరు సంవత్సరాలు, ఆరు సంవత్సరాల కూతురు ఉంది. మృతుని కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## ఘనంగా నిజామాబాద్ ఎంపి అర్వింద్ జన్మదిన వేడుకలు

మెట్‌పల్లి - ప్రభాతవార్త :

నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడు అర్వింద్ ధర్మపురి పుట్టినరోజును పురస్కరించుకుని బిజెపి పట్టణాధ్యక్షుడు బొడ్ల రమేష్ ఆధ్యక్షతన కోరుట్ల



నియోజకవర్గ యువ నాయకుడు సురభి నవీన్‌కుమార్ ఆధ్వర్యంలో పట్టణంలోని 14వ వార్డు సమీపంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నోట్‌బుక్స్‌లను సుమారు 300కు పైగా విద్యార్థులకు గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సురభి నవీన్‌కుమార్ మాట్లాడుతూ రాబోయే రోజులలో ఇలాంటి అనేక కార్యక్రమాలు చేపడుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దొనికెల నవీన్, బిజెపి, బిజెవైఎం నాయకులు, కౌన్సిలర్ మర్రి పోచయ్య, చెట్లపల్లి సుఖేందర్‌గౌడ్, యాదగిరి బాబు, తోకల గంగనర్సయ్య, బండారి రమేష్, మద్దెల లావణ్య, పీసరి నర్సయ్య, మనోజ్, సుంకెటి విజయ్, బైన ప్రశాంత్, బొడ్ల గౌతమ్, ఆర్మూర్ రంజిత్, కలికోట శ్రీకాంత్, విజయ్‌లు పాల్గొన్నారు.

**బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి సమక్షంలో రక్తదానం....**

నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడు అర్వింద్ ధర్మపురి పుట్టినరోజును పురస్కరించుకుని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి సమక్షంలో బిజెవైఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు కోరుట్ల రాజు ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ హాస్పిటల్‌లో పెషెంట్లకు గురువారం పండ్లు పంపిణీ చేశారు. అనంతరం రక్తదాన శిబిరం నిర్వహించగా మాజీ జడ్పిటిసి జెఎన్.సునీత , డా.వెంకట్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రక్తదానం చేయడానికి ముందుకు వచ్చిన యువకులకు అభినందనలు తెలుపుతూ రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన కోరుట్ల రాజుకు బిజెపి తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ ఇట్టి రక్తదాన కార్యక్రమాలు చేయడం మంచి కార్యక్రమమని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కొమొరెడ్డి శేషు, లింగారెడ్డి, హరికృష్ణ, రాహుల్, రాజేష్, తదితరులు



పాల్గొన్నారు.

**మల్లాపూర్‌లో...**

నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడు అర్వింద్ ధర్మపురి పుట్టినరోజును పురస్కరించుకుని కోరుట్ల నియోజకవర్గ యువ నాయకుడు సురభి నవీన్‌కుమార్ ఆధ్వర్యంలో మల్లాపూర్ మండల కేంద్రంలో ఎస్టి గిరిజన మిని గురుకుల పాఠశాలలో విద్యార్థులకు నోట్‌బుక్స్, మెటిరియల్స్, కూర్చీలు, ఫ్యాన్స్ ఇతర సామాగ్రిని గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండలాధ్యక్షుడు ముద్దం సత్యనారాయణగౌడ్, బిజెవైఎం నాయకులు ప్రశాంత్, నాయకులు నవీన్‌రెడ్డి, వెంకటేష్‌యాదవ్, లక్ష్మి, అంజయ్య, మల్లేష్, గోపిడి, శ్రీనివాస్‌రెడ్డి, సోమరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## బాసర ఐఐటి విద్యార్థి మృతి ముమ్మాటికి ప్రభుత్వ హత్యే

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :



బాసర ఐఐటిలో సురేష్ రాథోడ్ విదా ్యర్థి మృతి ముమ్మాటికి ప్రభుత్వ హత్యేనని ఇట్టి ఘటనను నిరసిస్తూ పట్టణంలోని ఆర్డీఒ కార్యాలయం దగ్గర బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం గురువారం చేపట్టారు. ఈ సందర్భంగా బిఎస్పి నియోజకవర్గ అధ్యక్షుడు గోరుమంతుల ప్రభాకర్ మాట్లాడుతూ వెంటనే విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని, విద్యార్థి మృతి పట్ల అత్యున్నత స్థాయి విచారణ జరపాలన్నారు. విద్యార్థి కుటుంబానికి రూ.50లక్షల నష్ట పరిహారం చెల్లించాలన్నారు. అలాగే సిఎం ఐఐటి బాసరకు వచ్చి విద్యార్థుల సమస్యలు పరిష్కారించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం విద్యావ్యవస్థను భ్రష్టు పట్టించడంలో భాగంగా బాసర ఐఐటి నిర్లక్ష్యంగా ప్రభుత్వం వ్యవహరిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఎస్పి నాయకులు బర్ల సంతోష్, రాజేశ్వర్, బర్ల శంకర్, గద్దెల బాలరాజు, నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఆకాష్ బైజూస్ ఆద్వర్యంలో అందరికీ విద్య

### నవంబర్‌లో నేషనల్ టాలెంట్ హంట్ పరీక్ష

కరీంనగర్ ఎడ్యుకేషన్, ప్రభాతవార్త:

ప్రతిష్టాత్మకమైన నేషనల్ టాలెంట్ హంట్ పరీక్ష-2022 (ఆంథే)లో భాగంగా 2 వేల మంది నిరుపేద, బాలికా విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లను అందించడంతో పాటు ఉచితంగా నీట్, జేఈఈ శిక్షణ అందించేందుకు బాలికా సాధికారిత దిశగా అందరికీ విద్యను ఆకాష్ బైజూస్ ప్రారంభించిందని ఇనిస్టిట్యూట్ అసిస్టెంట్ డైరెక్టర్ సుమన్‌గౌడ్, ఏరియా బిజినెస్ మేనేజర్ పింకు ప్రసాద్, బ్రాంచ్ మేనేజర్ శ్రీనివాస్‌లు వెల్లడించారు. ఆజాదీ కా భారత ప్రభుత్వ




అమృత్ మహోత్సవంలో బాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గురువారం కరీంనగర్‌లోని స్థానిక ఆకాష్ బైజూస్ ఇనిస్టిట్యూట్‌లో సంబంధిత లోగోను, పోస్టర్‌ను ఆవిష్క రించి మాట్లాడారు. ప్రారంభం నుంచి ఇప్పటివరకు 33 లక్షల మంది విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందించామన్నారు. 9 వ తరగతి నుంచి 12 వ తరగతి చదువుతున్న నిరుపేద కుటుంబాలకు చెందిన విద్యార్థులు, ముఖ్యంగా బాలికలలో 2 వేల మందికి ఉచితంగా నీట్, జేఈఈ కోచింగ్‌ను అందించనుందని వివరించారు. ఇన్స్టిట్యూట్ ప్రతిష్టాత్మకమైన ఈ పరీక్షను నవంబర్ 6 నుంచి 13 మధ్య కాలంలో దేశవ్యాప్తంగా ఆన్‌లైన్‌తో పాటుగా ఆఫ్‌లైన్‌లో కూడా నిర్వహించనున్నారని తెలిపారు.దేశంలో దాదాపు 285పైగా కేంద్రాలున్నాయని వివరించారు. వైద్య, ఇంజనీరింగ్ విద్యనభ్యసించాలనే ఆసక్తి కలిగిన వారికి ఇది ఎంతో ప్రయోజనకరమన్నారు.

## వార్డు కౌన్సిలర్‌ను సస్పెండ్ చేయాలని అంబేద్కర్ విగ్రహానికి కాంగ్రెస్ వినతి

మెట్‌పల్లి - ప్రభాతవార్త :



పట్టణంలోని 23వ వార్డు కౌన్సిలర్ ఒజ్జల బుచ్చిరెడ్డి అవినీతికి పాల్పడుతున్నాడాని కౌన్సిలర్ బుచ్చిరెడ్డిని మున్సిపల్ చైర్‌పర్సన్, కమీషనర్‌లు సస్పెండ్ చేసేలా దీవెనలు అందిం చాలని కోరుతూ అంబేద్కర్ విగ్రహానికి గురు వారం కాంగ్రెస్ నాయకులు గురువారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎండి రైసోద్దీన్, అందె గంగాధర్, ఎర్రోల్ల హన్మండ్లు, బర్ల సంతోష్, ప్రభాకర్, పొట్టగోపి, లక్ష్మి, నర్సయ్య, రాజమోహన్, ఆఫీజ్, రియాజ్, నజీం, సల్మాన్, జాకీల్, ఆజారుద్దీన్, అనంతం, తదితరులు పాల్గొన్నారు.

# కానిస్టేబుల్ ప్రిలిమినరీ రాత పరీక్షకు పకడ్బందీ ఏర్పాట్లు

- జిల్లా ఎస్పీ డి ఉదయ్‌కుమార్‌రెడ్డి



ఆదిలాబాద్, ప్రభాతవార్త

ఈనెల 28న రాష్ట్ర వ్యాప్తంగా కానిస్టేబుల్ ప్రిలిమినరీ రాత పరీక్ష నిర్వహించనున్నారు. అందులో భాగంగానే ఆదిలాబాద్ జిల్లాలో ఆదిలాబాద్ పట్టణంలో 29 సెంటర్లలో, ఉట్నూర్‌లో 20 సెంటర్లలో ఈ పరీక్ష నిర్వహిస్తున్నారు. ఈ ప్రిలిమినరీ రాత పరీక్షకు జిల్లా వ్యాప్తంగా 16,477 మంది అభ్యర్థులు హాజరుకానున్నారు. ఈసందర్భంగా స్థానిక పోలీసు హెడ్ క్వార్టర్స్ సమావేశ మందిరంలో ఆదిలాబాద్‌లో పరీక్ష నిర్వహించే సూపరింటెండెంట్, అబ్జర్వర్, బయోమెట్రిక్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా ఎస్పీ డి. ఉదయ్ కుమార్‌రెడ్డి పాల్గొని తగు సూచనలు చేశారు. అదే విధంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పరీక్షా రాసే అభ్యర్థులు కచ్చితంగా హాల్ టికెట్ వెనకాల పొందుపర్చిన నియమ నిబంధనలను కచ్చితంగా పాటించాలని సూచించారు. ఈకార్యక్రమంలో అడిషనల్ ఎస్పీలు ఎస్ శ్రీనివాస్, సి. సమయ్‌జాన్‌రావు, రీజినల్ కో ఆర్డినేటర్ ప్రొఫెసర్ జాకీర్ హుస్సేన్, ఏఆర్ డీఎస్పీ ఎం. విజయ్‌కుమార్, ఆర్ఐడి వెంకటి, కమ్యూనికేషన్ సిబ్బంది పాల్గొన్నారు.



## రాజసింగ్‌కు అండగా హిందులంతా ఉంటాం

- నల్ల పద్మాకర్‌రెడ్డి

ఆదిలాబాద్, ప్రభాతవార్త

రాజసింగ్‌కు అండగా హిందులంతా ఉంటామని హిందూ ఉత్సవ సమితి నాయకులు నల్లా పద్మాకర్‌రెడ్డి అన్నారు. హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రాజాసింగ్‌కు మద్దతుగా మండల కేంద్రంలో డప్పులతో వెంకటేశ్వర స్వామి ఆలయం నుంచి బస్టాండ్ వరకు ర్యాలీని నిర్వహించారు. జైశ్రీరామ జై శివాజీ జై రజాసింగ్ అంటూ నినాదాలను ఒరెత్తించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ డెమోక్రసీలో ప్రతి ఒక్కరూ సమానంగా న్యాయం జరగాలన్నారు. అక్బర్ ఒవైసీ గతంలో హిందూ దేవుళ్లను నీచంగా తిట్టి హిందువులను మతం పేరుతో ఎన్నో మరణహోమాలు చేశారని, వారికి ఎటువంటి శిక్ష పడలేదని, ఎమ్మెల్యే రాజాసింగ్ హిందువులు కోసం హిందూ ధర్మాన్ని ముందుకు తీసుకెళ్తే హిందువుల కోసం ప్రతిక్షణం కష్టపడే వ్యక్తిపై ఆరోపణలు చేస్తూ అరెస్ట్ చేస్తూ న్యాయవాది బెల్ కోసం వెళ్తున్నప్పుడు కూడా న్యాయవాదిని చంపుతామని బెదిరింపులు కూడా వచ్చాయని హిందువులు ప్రతి ఒక్కరూ మేలుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో తలమడుగు హిందూ ఉత్సవ సమితి నాయకులు పద్మాకర్‌రెడ్డి, రవీందర్ అభిరామ్‌రెడ్డి, శ్రీకాంత్, ప్రేమేందర్‌రెడ్డి, శ్రీనురెడ్డి, సాయి, శ్రీకాంత్, రమకాంత్, చందు, రవికాంత్, గ్రామ యువకులు పాల్గొన్నారు.

## పాత్రికేయుల నూతన కార్యవర్గాన్ని సన్మానించిన బలరాం జాదవ్

నేరడిగొండ, ప్రభాతవార్త

మండల పాత్రికేయుల నూతన కార్యవర్గాన్ని బుధవారం సూర్యగార్డెన్‌లో ఎన్నుకున్నారు. ఈసందర్భంగా గురువారం తెలంగాణ రాష్ట్ర అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ ఘనంగా శాలువాలతో సన్మానించారు. బలరాం మాట్లాడుతూ పత్రిక పాత్రికేయుల పాత్ర సమాజంలో కీలక పాత్ర పోషిస్తుందని, సమాజాన్ని అభివృద్ధి వైపు అడుగులేసేలా వారు వార్తలు ఉంటాయన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు సుభాష్, అనిల్, అశోక్, బీజేపీ ప్రధాన కార్యదర్శి సాబ్లె సంతోష్‌లు పాల్గొన్నారు.



## ప్రభుత్వమే విద్యార్థి కుటుంబానికి రూ.50లక్షల ఆర్థిక సాయం అందజేయాలి

ఆదిలాబాద్, ప్రభాతవార్త

బాసర ఐఐటీలో ఆత్మహత్య చేసుకున్నటువంటి రాథోడ్ సురేష్ కుటుంబానికి న్యాయం జరగాలని ఆ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని బీఎస్పీ జిల్లా ఆధ్వర్యంలో రాస్తారోకో కార్యక్రమం నిర్వహించారు. విద్యానగర్ బీఎస్పీ కార్యాలయం నుంచి ర్యాలీ మొదలుకొని బస్టాండ్ వరకు ర్యాలీ చేపట్టారు. అనంతరం బీఎస్పీ నాయకులు మాట్లాడుతూ గత నెల రోజుల క్రితం కలుషిత ఆహారం తిని వరంగల్‌కు చెందిన విద్యార్థి ఇటీవల మరణించినప్పటికీ యూనివర్సిటీ పరిస్థితి చక్కదిద్దకపోవడం సిగ్గు చేటన్నారు. ఈప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిచి పేద విద్యార్థులు చదువుకుంటున్నటువంటి బాసర ఐఐటీలోని సమస్యలను పరిష్కరించాలన్నారు. రాథోడ్ సురేష్ ఆత్మహత్యకు బాధ్యత వహిస్తూ విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలన్నారు. ఆ కుటుంబానికి 50లక్షల ఆర్థిక సాయం చేయాలన్నారు. ఈకార్యక్రమంలో డీఎస్పీ జిల్లా ఇన్‌చార్జి రత్నాపూర్ రమేష్, అధ్యక్షులు గడుగు మహేందర్, ఉపాధ్యక్షులు లక్ష్మీకాంత్, కార్యదర్శి మిలేంద్యాక్షే, ఆదిలాబాద్ అసెంబ్లీ ప్రెసిడెంట్ రాజ్‌కుమార్, కోశాధికారి అరవింద్, నాయకులు పోచన్న, సృజన్, అరుణ్, సురేష్, సునీల్ పాల్గొన్నారు.



## చికిత్స పొందుతూ యువకుడు మృతి

సిరికొండ, ప్రభాతవార్త



చిమంగుడి గ్రామానికి చెందిన రాథోడ్ మంగులాల్ యొక్క ఏకైక పుత్రుడు రాథోడ్ రాజేశ్ (25) చికిత్స పొందుతూ మృతి చెందాడు. వివరాలు ఇలా ఉన్నాయి. రాథోడ్ మంగులాల్ ఈనెల 23న ఉదయం తల్లిదండ్రులతో చిన్న గొడవ జరిగింది. మనస్తాపం చెందిన చేనులోకి వెళ్లి పురుగుల మందు తాగాడు. ఈవిషయం తెలుసుకున్న కుటుంబీకులు వెంటనే రిమ్స్ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఈనెల 25న మృతి చెందాడు. ఈమేరకు ఎస్సై పి. నీరేష్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ఆదిలాబాద్ వార్త



## సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

- ఎమ్మెల్యే రేఖానాయక్

సిరికొండ, ప్రభాతవార్త

ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే రేఖానాయక్ అన్నారు. గురువారం మండలంలోని ధర్మసాగర్, కొండాపూర్ గ్రామాల్లో పింఛన్లను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి డబుల్‌బెడ్ రూమ్‌లు అందజేస్తామన్నారు. అనంతరం కొండాపూర్ చెరువు వరద నీటితో పూర్తిగా నిండి చెరువుకు గండి పడడంతో చేపలు పిల్లలు కొట్టుకపోయాయని మత్స్యకారులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. నష్టపరిహారం ఇప్పించాలని, చెరువుకు మరమ్మతులు చేయించాలని ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ అమృత్‌రావు, సర్పంచ్ లక్ష్మీ, టీఆర్ఎస్ నాయకులు బిక్కు, బాసీర్, బాలాజీ, సునీల్, నగేష్, మారుతి, మార్కెట్ చైర్మన్ శ్రీరాం నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## అందుబాటులో ఎరువులు

నేరడిగొండ, ప్రభాతవార్త

మండల కేంద్రంలో సొసైటీ సంఘంలో డీఏపీ 5టన్నులు, కిసన్ యూరియా 20 టన్నులు, 20.20.13. 10 టన్నులు, 16.20.13 5 టన్నులు, 15.15.15. 09 టన్నులు, పొటాష్ 10 టన్నులు అందుబాటులో ఉన్నాయని పీఏసీఎస్ అధ్యక్షులు సాబ్లె కిషోర్ ప్రకటనలో తెలిపారు. అవసరమైన వారు నేరడిగొండ మండల సొసైటీ సంఘంలో ఉన్నాయని తెలిపారు.

## జ్యోతిర్లింగాన్ని దర్శించుకున్న మార్నింగ్ వాకింగ్ గ్రూప్ సభ్యులు

ఆదిలాబాద్, ప్రభాతవార్త

గుజరాత్‌లోని ద్వారక నాగేశ్వర జ్యోతిర్లింగాన్ని గురువారం ఆదిలాబాద్ జిల్లా మార్నింగ్ వాకింగ్ గ్రూప్ సభ్యులు దర్శించుకున్నారు. అనంతరం బెట్ ద్వారకలోని ద్వారక దిష్‌ను సందర్శించారు. ఈకార్యక్రమంలో తలమడుగు జడ్పీటీసీ గోక గణేష్‌రెడ్డి, కె. పున్నారావ్, నాందేవ్‌గౌడ్, కొండ గంగాధర్, బి. కేశవ్‌రెడ్డి, కె. రాజేశ్వర్, ఎ. రాజేశ్వర్, ఈ ప్రకాష్‌రావ్, రామ్‌రెడ్డి, రమేశ్ పాల్గొన్నారు.



# నిరుపేదలకు అండగా కేసీఆర్ ప్రభుత్వం

**- ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి**

లోకేశ్వరం, ప్రభాతవార్త

అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స చేయించుకోలేని ధీనస్థితిలో ఉన్న వారికి కేసీఆర్ ప్రభుత్వం అండగా నిలిచి చూయూతని అందిస్తుందని ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి అన్నారు. లోకేశ్వరం మండలంలోని జోహార్‌పూర్ గ్రామ వారి అయిన వినోద్‌కుమార్ బ్రెయిన్ ట్యూమర్‌తో బాధపడుతూ చూపు కోల్పోయిన హైదరాబాద్‌లో చికిత్స చేయించుకునేందుకు మండల తెరాస ఎస్సీ సెల్ అధ్యక్షుడు దిగంబర్ సహకారంతో ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి రాష్ట్ర రాష్ట్ర ప్రభుత్వం తరపున ఎల్ఓసి రూ. 2.50 లక్షలు మంజూరు చేయించి గురువారం ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి అతిథిగృహంలో బాధితుని కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో ఎందరో నిరుపేద రకరకాల వ్యాధుల, రోగాల బారిన పడి చికిత్స చేయించుకునేందుకు స్తోమత లేక కొట్టు మిట్టాడుతున్న వారి కోసం రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య శ్రీ ముఖ్యమంత్రి సహాయనిధి, తదితరాల ద్వారా ఆర్థిక సహాయం అందించి అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. వినోద్‌కుమార్‌కు చికిత్స చేయించుకునేందుకు డబ్బులు మంజూరు చేయించినందుకు ఎమ్మెల్యే విఠల్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.



బాధిత కుటుంబ సభ్యులకు చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి

# అధికారులకు విధుల్లో బదిలీలు సహజం

**- సీనియర్ సివిల్ జడ్జి అర్పితరెడ్డి**

లక్షెట్టిపేట, ప్రభాతవార్త

ప్రభుత్వ శాఖల్లో విధులు నిర్వహిస్తున్న అధికారులకు విధి నిర్వహణల్లో బదిలీలు సహజంగా జరుగుతాయని లక్షెట్టిపేట సీనియర్ సివిల్ జడ్జి అర్పితరెడ్డి అన్నారు. లక్షెట్టిపేట రోడ్లు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం నూతనంగా బాధ్యతలు చేపట్టిన సివిల్ జడ్జి అర్పితరెడ్డి స్వాగతోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జూనియర్ సివిల్ జడ్జిలు లక్ష్మణాచారి, సుమన్‌గేవాల్, న్యాయవాదులు జడ్జికి పుష్పగుచ్చాలతో స్వాగతం పలికి శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఇదే కోర్టులో ఇంచార్జి జడ్జిగా పనిచేసిన సీనియర్ జడ్జి ఉదయ్ కుమార్‌ను సన్మానించి వీడ్కోలు పలికారు. అనంతరం ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జిలు పి.లక్ష్మణాచారి, సుమన్ గ్రేవాల్, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ పాల్ సుధాకర్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గడికొప్పుల కిరణ్, ఉపాధ్యక్షుడు గాండ్ల సత్యనారాయణ, ఏజీపీ పద్మ, న్యాయవాదులు రాజేశ్వరావు, భూమారెడ్డి, కొమ్మిరెడ్డి సత్తన్న, రాజారాంరెడ్డి, గోవింద్‌రావు, కారుకూరి సురేందర్, అక్కల శ్రీధర్, ఎస్.రవీందర్, నళినికాంత్, షఫిక్ రహ్మతుల్లా, సత్యాగౌడ్, ఆర్.ప్రకాశం, కుడెల్లి అశోక్, చాతరాజు, మల్లికార్జున్, శివశంకర్, తాజోద్దీన్, రవిరాజ్, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి అర్పితరెడ్డి

# సక్షమ్ ఆధ్వర్యంలో నేత్రదాన పక్షోత్సవాలు



మాట్లాడుతున్న నందన కరుణాకర్

ముధోల్,ప్రభాతవార్త

మండల కేంద్రమైన ముధోల్‌లోని అక్షర పాఠశాలలో విద్యార్థులకు గురువారం సక్షమ్ ఆధ్వర్యంలో 37వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కాంబ ఇంచార్జి నందన్ కరుణాకర్ మాట్లాడుతూ నేత్రదానం మహాదానం అని పేర్కొన్నారు. నేత్రదానం పై అవగాహన కల్పిస్తే చూపు లేనివారు అంధకార ప్రపంచాన్ని నేత్రదాతల నయనాలతో ఆస్వాదిస్తారని అన్నారు. ప్రతీ సంవత్సరము ఆగస్టు 20 నుండి జాతీయ నేత్రదాన ప్రచార పక్షోత్సవాలు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. అనంతరం పాఠశాల జీవితంలో ఓ చిన్న వెలుగు నేత్రదానమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సక్షమ్ గౌరవ అధ్యక్షుడు నూకల విజయ్‌కుమార్, ఇందూర్ విభాగ్ కార్యదర్శి మహేష్, వాసస్ఐ బ్యాంకు మేనేజర్ అరవింద్, పాఠశాల ప్రిన్సిపల్ సాయికుమార్, ఉపాధ్యాయులు సిందే మహాదవ్, విజయ్ కుమార్ పాల్గొన్నారు.

# అనగారిన వర్ణాల వేగుచుక్క అన్నా బావుసాటె

లోకేశ్వరం, ప్రభాతవార్త

బడుగు బలహీనవర్గాలలో పోరాటపటిమను నింపిన వేగుచుక్క అన్నాబావుసాఠె అని జిల్లా పరిషత్ మాజీ అధ్యక్షుడు లోకం శ్యాంసుందర్ అన్నారు. లోకేశ్వరం మండలంలోని నగర్ పుస్పూర్ గ్రామాలతో పాటు ఆయా గ్రామాలలో సాహిత్య సామ్రాట్ అన్నాబావు సాఠె 102వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మండల తెరాస నాయకులు మాట్లాడుతూ అన్నాబావు సాఠె మహారాష్ట్రలోని ఒక నిరుపేద కుటుంబంలో జన్మించారని, దళిత జాతిలో చైతన్యం తీసుకురావడానికి పోరు విత్తనాలు నాటిన విప్లవ వేత్త, పెత్తందారుల దోపిడి వ్యవస్థపై ఉక్కుపాదం మోపడానికి అహర్నిశలు కష్టపడి ఎన్నో రచనలు , కవితలు వాసి భారత సమాజానికి అంకితం చేశారని,యువతకు హితవు పాలికారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు సంగేమ్ నర్సయ్య, లక్ష్మీపురం నరేందర్ రెడ్డి, మండల తెరాస కన్వీనర్ శ్యాంసుందర్, నాయకులు మెండె శ్రీధర్, మాజీ సింగిల్ విండో చైర్మన్ తుంగెన లక్ష్మణరావు, ఎంపిటిసి జైసాగర్‌రావు, తెరాస సోషల్ మీడియా అధ్యక్షుడు బండి ప్రశాంత్, ఉప సర్పంచ్ ముస్తాఫా యువకులు, మహిళలు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.





## విద్యార్థి మృతికి కారకుడైన ఉపాధ్యాయుడిపై చర్యలు తీసుకోవాలి

ముధోల్,ప్రభాతవార్త

రాజస్థాన్ రాష్ట్రంలో జరిగిన దళిత విద్యార్థి ఇంద్రకుమార్ మేఘ్వాల్ దాయన హత్యను ఖండిస్తూ గురువారం భైంసా పట్టణంలో భీమ్ ఆర్మీ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. అంబేద్కర్ విగ్రహం ముందు విద్యార్థి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా భీమ్ ఆర్మీ నిర్మల్ జిల్లా అధ్యక్షుడు హౌజేకర్ ప్రకాష్ మాట్లాడుతూ విద్యార్థి దాహం తీర్చుకోనేందుకు కుండలో ఉన్న నీరు త్రాగాడని పాఠాలు బోధించే ఉపాధ్యాయుడు విచక్షణ రహితంగా కొట్టగా 24 రోజులు చికిత్స పొందుతూ చివరికి ఆగస్టు 14న మృతిచెందాడని తెలిపారు. మృతికి కారణమైన ఉపాధ్యాయుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. విద్యార్థి కుటుంబానికి న్యాయం జరగాలని ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో భీం ఆర్మీ ఉపాధ్యక్షుడు అవినాష్, భీమ్ ఆర్మీ వర్కింగ్ ప్రెసిడెంట్ జేంగ్మే సాహెబ్‌రావు, ప్రధాన కార్యదర్శి పవార్ సాయినాథ్, భీమ్ ఆర్మీ ముధోల్ అసెంబ్లీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

లక్షెట్టిపేట, ప్రభాతవార్త



లక్షెట్టిపేట పట్టణంలోని ఆద్దబోర్ హెచ్‌పి పెట్రోల్ బంక్ సమీపంలో ఎన్‌హెచ్ 63పై జరిగిన రోడ్డు ప్రమాదంలో సుబ్బారావు (72) అనే వ్యక్తి మృతిచెందాడు. మృతుడు ఉత్కూర్ ఆంధ్రబోర్‌లో నివాసం ఉంటాడు. వెంకటేశ్వర రైస్ మిల్లులో ఆపరేటర్‌గా పనిచేస్తుంటాడు. రోజు మాదిరిగా సైకిల్‌పై రైస్ మిల్లులో పనికి వెళ్తుండగా హెచ్‌పి పెట్రోల్ బంక్ వద్ద (ఏపి20ఎన్1359) నెంబర్ గల సాంట్రోకారు వెనుకాల నుండి ఢీ కొనడంతో సుబ్బారావు అక్కడికక్కడే మృతిచెందాడు. ప్రమాదంకు కారణమైన కారును పోలీస్‌స్టేషన్‌కు తరలించి కారు నడుపుతున్న డ్రైవర్ అబ్దుల్ నబిపై కేసు నమోదు చేయడం జరిగిందని లక్షెట్టిపేట ఎస్ఐ డి. చంద్రశేఖర్ తెలిపారు.

## వీఆర్ఏలకు పేస్కేల్ జీవోను విడుదల చేయండి

ముధోల్,ప్రభాతవార్త

ప్రభుత్వం వీఆర్ఏలకు పే స్కేల్ జీవోను విడుదల చేయాలని వీఆర్ఏ సంఘం ముధోల్ మండల అధ్యక్షుడు వరగంటి రాము అన్నారు. గురువారం మండల కేంద్రమైన ముధోల్‌లోని తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో జిల్లా కేంద్రానికి తరలి వెళ్లే ముందు మాట్లాడుదూరు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. వీఆర్ఏలకు పే స్కేల్ జీవోను వెంటనే విడుదల చేయాలని పేర్కొన్నారు. అదేవిధంగా అర్హులైన వారికి ప్రమోషన్ కల్పించడంతో పాటు 55 సంవత్సరాలు పైబడిన వారి వారసులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్ఏల సంఘం ఉపాధ్యక్షుడు గంగాధర్, సాయినాథ్, ధమ్మమిత్ర, తదితరులు పాల్గొన్నారు.



# కారుణ్య నియామకాలతో యువతకు ఉపాధి

✦ ఉద్యోగులు రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించాలి ✦ యువ ఉద్యోగులు సంస్థ పురోభివృద్ధికి కృషి చేయాలి
✦ శ్రీరాంపూర్ జియం బి.సంజీవ రెడ్డి





నస్పూర్, ప్రభాతవార్త

దక్షిణ భారత దేశానికే తలమానికం అయిన సింగరేణి సంస్థ కారుణ్య నియామకాలతో ఎంతో మంది యువతీ, యువకులకు ఉపాధి కల్పింస్తుందని శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ బి.సంజీవ రెడ్డి అన్నారు. గురువారం జియం కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 40 మంది అభ్యర్థులకు జియం నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా జియం మాట్లాడుతూ కారుణ్య నియామకాల ద్వారా విధుల్లో చేరుతున్న వారు సర్ఫేస్‌లో లైట్ జాబ్ కోసం ప్రయత్నించకుండా, గైర్హాజరు కాకుండా తమ విధులను సక్రమంగా నిర్వహిస్తూ సంస్థ పురోభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. సింగరేణిలో రెండవ తరానికి ఉద్యోగాలు రావడం అదృష్టంగా భావించాలని, యువ ఉద్యోగులు తమ తల్లిదండ్రులతో పాటు అత్త,మామలను బాగోగులు చూసుకోవాలన్నారు. సంస్థ సి అండ్ ఎండి దిశానిర్దేశంలో సింగరేణి కంపెనీ ప్రగతి పథంలో ముందుకు సాగుతుందని, ప్రతిఒక్క ఉద్యోగి రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించడానికి కృషి చేయాలన్నారు. యువ ఉద్యోగులు సీనియర్ ఉద్యోగుల సలహాలు, సూచనలు తీసుకుంటూ వృత్తిలో నైపుణ్యాన్ని సాధించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరారు. శ్రీరాంపూర్ ఏరియాలో ఇప్పటి వరకు 2949 మంది అభ్యర్థులకు, సింగరేణి వ్యాప్తంగా 9978 మంది అభ్యర్థులకు కారుణ్య నియామక పత్రాలు జారీ చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధికారుల సంఘం నాయకులు వి.దేవేందర్ రెడ్డి, ఏజియం (ఫైనాన్స్) మురళీధర్, డిజియం (సివిల్) శివ రావు, డిజియం (పర్సనల్) పి.గోవింద రాజు, సీనియర్ పర్సనల్ అధికారులు అరవింద రావు, కాంతారావు, రాజేశ్వర్ రావు, రాజేష్, ప్రకాష్, జియం కార్యాలయ పిట్ సెక్రెటరీ పివి రావు, పిఓఏ బాపయ్య, డిప్యూటి సూపరింటెండెంట్ మాటేటి వెంకట రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ పనులను సత్వరమే పూర్తిచేయాలి

- సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ మల్లికార్జున్

ఆసిఫాబాద్, ప్రభాతవార్త

మండలంలో చేపట్టిన పెండింగ్ పనులను సత్వరమే పూర్తిచేయాలని ఎంపీపీ మల్లికార్జున్ అధికారులకు సూచించారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీడీఓ శశికళ అధ్యక్షతన నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో పాల్గొని మాట్లాడారు. మొదటగా కొన్ని శాఖలకు చెందిన అధికారులు తమ నివేదికలను చదివి వినిపించారు. అనంతరం ఎంపిపి మాట్లాడుతూ మండల అభివృద్ధికి అధికారులు కృషిచేయాలని తెలిపారు. ఈ పెండింగ్ పనులను పూర్తిచేయడానికి ప్రజా ప్రతినిధులు అధికారులతో కలిసి పనిచేయాలని సూచించారు. ప్రతీ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులను సమన్వయం చేసుకున్నప్పుడే ప్రజలతో మమేకమై పనిచేసే అవకాశం లభిస్తుందన్నారు. ఈ సమావేశంలో వైస్ ఎంపిపి మంగ, ఎంపిటిసిలు మల్లేష్, లింగు, సింగిల్‌విండో చైర్మన్ అలిబిన్ అహ్మద్, కోఆప్షన్ సభ్యుడు అమానుల్లా, ప్రభుత్వ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## సమస్యలపై అసహనం వ్యక్తం చేసిన ప్రజా ప్రతినిధులు

ఆసిఫాబాద్, ప్రభాతవార్త



సమస్యలు పరిష్కరించడంలో అధికారులు చొరవ చూపడం లేదని నిరసిస్తూ మండలంలోని ప్రజా ప్రతినిధులు మండల సర్వసభ్య సమావేశాన్ని బహిష్కరించారు. గురువారం ఉదయం జిల్లా కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ సమావేశంలో ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశంలో ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ప్రజా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు అధికారుల నుండి శాశ్వత పరిష్కారాలు కాకపోవడం, గత సమావేశంలో చర్చించిన సమస్యలను పరిష్కారం చూపడంలో అధికారులు పూర్తిగా విఫలమయ్యారని దీనిని నిరసిస్తూ మధ్యాహ్నం సర్వసభ్య సమావేశాన్ని బహిష్కరించారు. ఈ సందర్భంగా మండలంలోని సర్పంచ్‌లు మాట్లాడుతూ వివిధ గ్రామ పంచాయతీల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని, గత సర్వసభ్య సమావేశంలో సమస్యలు చెప్పినప్పటికి నేటికి పరిష్కరించకుండా ఎక్కడ వేసిన గొంగలి అక్కడే ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు గత సమావేశంలో చర్చించిన అంశాలకు పరిష్కారం దొరకకపోవడంతో సమావేశాన్ని బహిష్కరించాల్సి వచ్చిందన్నారు. అధికారులు సమస్యలను పరిష్కరించేలా ప్రయత్నం చేయాలని లేని పక్షంలో గ్రామాల్లో తిరగడం కష్టంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా విద్యుత్‌శాఖ, మిషన్ భగీరథతో పాటు పలుశాఖల అధికారులు తమను కనీసం పట్టించుకోవడం లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచ్‌లు శ్రీనివాస్, భీమేష్, వినోద్, బాబురావు, వరలక్ష్మి, సీత,కౌసల్య, తదితరులు ఉన్నారు.

## కలెక్టర్ ఆకస్మిక పర్యటన

ఆసిఫాబాద్, ప్రభాతవార్త



బెజ్జూర్ మండలంలోని ఊట్‌సారంగపల్లి గ్రామ పంచాయతీలో గురువారం జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ ఆకస్మీకంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలో గత కొన్ని రోజుల క్రితం డయేరియా వ్యాపించడంతో గ్రామంలోని పలు కాలనీల్లో పర్యటించి పారిశుధ్య పనులను పరిశీలించారు. గ్రామస్థులకు పారిశుధ్యంపై అవగాహన కల్పించారు. గ్రామంలోని చేతిపంపు నీరు త్రాగడం వల్లనే డయేరియా వ్యాపించిందని అట్టి చేతిపంపును మూసివేసి ప్రజలంతా భగీరథ నీటిని కాచి చల్లార్చి తాగాలని సూచించారు. అనంతరం గ్రామంలోని జిల్లా పరిషత్ సెకండరి పాఠశాల, గిరిజన బాలుర ఆశ్రమోన్నత పాఠశాలను సందర్శించి పిల్లలను పలు విషయాలపై ప్రశ్నలు అడిగి వారు సరైన సమాధానాలు ఇవ్వకపోడంతో ఉపాధ్యాయుల బోధనపై అసహనాన్ని వ్యక్తం చేశారు. పిల్లలకు కనీస సామర్థ్యాలను పెంపొందించి నాణ్యమైన విద్యను అందించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. వారి వెంట తహసీల్దార్ జామీర్, ఎంపీడీఓ మాధవి, ఈసి గోవర్ధన్, పెసా ఉపాధ్యాక్షుడు కొడిపె విశ్వేశ్వర్, గ్రామ కార్యదర్శి రాకేష్ ఉన్నారు.

## ఘనంగా బిపి మండల్ జయంతి

ఆసిఫాబాద్, ప్రభాతవార్త



బీసిల ఆరాధ్యదైవం, సంస్కరణ ఆధ్యుడు బిందేశ్వర వర ప్రసాద్ (బిపి మండల్) జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గురువారం పట్టణంలోని బిసి సంక్షేమ సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బీపి మండల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బీసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు రూప్‌నార్ రమేష్ మాట్లాడుతూ బిపి మండల్ ఆశయాలను కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రణయ్‌కుమార్, నాయకులు నాగరాజు, మారుతి,తరుణ్, ఆకాష్, రమేష్, తదితరులు ఉన్నారు.

## అన్ని వర్గాల అభివృద్ధే టీఆర్ఎస్ ప్రభుత్వ ధ్యేయం

కౌటాల, ప్రభాతవార్త

కౌటాల మండలంలోని బోదంపల్లి గ్రామంలో 57 ఏళ్ల నిండిన కొత్త ఆసరా పెన్షన్ పంపిణి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జడ్పి వైస్ చైర్మన్ కోనేరుకృష్ణారావు పాల్గొని 30 మంది లబ్దిదారులకు కొత్త పెన్షన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీఆర్ఎస్ ప్రభుత్వం వృద్ధులకు, వికలాంగులకు, వితంతువులకు, చేనేత కార్మికులకు, గీతాకార్మికులకు, పింఛన్ అందిస్తున్న ప్రభుత్వం టీఆర్ఎస్ ప్రభుత్వం అని దేశంలోనే ఎక్కడ లేని విధంగా బీడి కార్మికులకు ఆసరా పింఛన్ అందిస్తున్న ఏకైక రాష్ట్ర తెలంగాణ రాష్ట్రమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపి విశ్వనాథ్, సర్పంచ్ రెడ్డి శంకర్, ఎంపిటిసి మనీష్, ఆర్ఎస్ఎస్ మండల అధ్యక్షుడు నేర్పల్లి బ్రహ్మయ్య, తెరాస మండల అధ్యక్షుడు ఆదె వసంత్‌రావు, పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్,యూత్ అద్యక్షుడు రవీందర్‌గౌడ్, నాయకులు రాజ్‌కుమార్, గోవింద్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# మంచిర్యాల వార్త



## ప్రైవేటీకరణ, కాంట్రాక్టీకరణకు వ్యతిరేకంగా కార్మికవర్గం ఏకం కావాలి

– సింగరేణిలో మితిమీరిన రాజకీయ జోక్యం
– ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి సీతారామయ్య

నస్పూర్, ప్రభాతవార్త



సింగరేణిలో జరుగుతున్న ప్రైవేటీకరణ, కాంట్రాక్టీకరణకు వ్యతిరేకంగా కార్మికవర్గం ఏకం కావాలని ఏఐటియుసి ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి సీతారామయ్య పిలుపునిచ్చారు. గురువారం శ్రీరాంపూర్ ఏరియాలోని ఎస్సార్పీ3,3ఏ గనిపై పిట్ కార్యదర్శి మరుళీ చౌదరి ఆధ్వర్యంలో నిర్వహించిన గేట్ మీటింగ్‌కు సీతారామయ్య ముఖ్య అతిథిగా హాజరై కార్మికులను ఉద్దేశించి మాట్లాడుతూ గత ఆర్థిక సంవత్సరంలో కంపెనీకి వచ్చిన లాభాల్లో కార్మికులకు 35 శాతం వాటా ప్రకటించాలన్నారు. రాబోయే సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల్లో ఏఐటియుసి ఒంటరిగానే పోటీ చేస్తుందని, తెబొగకాసంతో ఎలాంటి పొత్తులు ఉండవని స్పష్టం చేశారు. వెంటనే గుర్తింపు ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. సింగరేణిలో రాజకీయ జోక్యం మితిమీరిపోయిందని, తద్వారా సంస్థ మనుగడే ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం ఉందన్నారు. సింగరేణి సంస్థకు చెందిన వేల కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం వాడుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి ప్రధాన కార్యదర్శి ఎస్కె బాజీ సైదా, బ్రాంచి కార్యదర్శి ఎం.కొమురయ్య, చంద్రమోహన్, మురళీ చౌదరి, దాడి రాజయ్య, నాగభూషణం, నవీన్ రెడ్డి, తౌటం మల్లేస్, బట్టూరి శ్రీకాంత్, విక్కీ, ప్రభాకర్, రామోజి, కొంరయ్య, గోపి, సురేష్, లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే విద్యార్థి మృతి

- బీజేపి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్

బెజ్జూర్, ప్రభాతవార్త



బెజ్జూర్ మండలంలోని మొగవెల్లి గ్రామానికి చెందిన ఆలం రాజేష్ అనే విద్యార్థి పెంచికల్‌పేట్ మండలంలోని ఎల్లూర్ ఆశ్రమ పాఠశాలలో చదువుతూ మృతిచెందడంతో గురువారం విద్యార్థి కుటంబాన్ని బీజేపి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాస్ పరామర్శించి వారికి ఆర్థిక సహాయాన్ని అందించారు. అనంతరం వారితో మాట్లాడుతూ పాఠశాల సిబ్బంది నిర్లక్ష్యంతోనే విద్యార్థి మృతిచెందాడని అన్నారు. విద్యార్థికి జ్వరం వచ్చిన పాఠశాల సిబ్బంది పట్టించుకోకపోగా తల్లిదండ్రులకు సమాచారం అందించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించినందుకు మృతికి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకొని కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపి మండల అధ్యక్షుడు సోయం చిన్నయ్య, దళిత మోర్చా జిల్లా ఉపాధ్యాక్షుడు కుమ్మరి తిరుపతి, నాయకులు లింగాల శంకరయ్య, తాళ్ల రామయ్య, సీతారాం, బీజేవైఎం మండల అధ్యక్షుడు రమేష్, జిల్లా ఉపాధ్యాక్షుడు సుధాకర్, ఇతర బీజేపి నాయకులు ఉన్నారు.

## మహ్మద్ ప్రవక్తపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్యేపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

కెరమెరి, ప్రభాతవార్త

గతనెల 21న మహ్మద్ ప్రవక్తపై గోషామాల్ ఎమ్మెల్యే రాజాసింగ్ అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు చట్టపరంగా ఆయనపై చర్య తీసుకుని శిక్షించాలని కెరమెరి ముస్లీం నాయకులు గురువారం ఏఎస్ఐ బాల్‌సింగ్‌కు ఫిర్యాదు చేశారు. వీరి వెంట షేక్ ఫెరోజ్, నవీన్ దేశ్‌ముఖ్, హాఫీజ్, హైదర్ మొల్‌సాబ్, ఎండి ఖాలిద్, ఎజాజ్ హైమద్, అబ్దుల్ కలీం, మదర్సా అలాం, ముస్లీం కమీటి సభ్యులు ఉన్నారు.

# అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలి

**- జడ్పీ చైర్‌పర్సన్ కోవలక్ష్మి**

కెరమెరి,ప్రభాతవార్త

అధికారులు,ప్రజా ప్రతినిధులు తమ తమ గ్రామ పంచాయతీల్లో సమస్యలపై సమన్వయంతో పనిచేస్తేనే అభివృద్ధి సాధ్యపడుతుందని జడ్పి చైర్‌పర్సన్ కోవలక్ష్మి అన్నారు. గురువారం ఎంపిపి పెందూర్ మోతిరాం అధ్యక్షతన ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఏఓ మాట్లాడుతూ మండలంలోని అర్హులైన ప్రతీ రైతుకు రైతుభీమా అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రైతు భీమా పథకంలో దరఖాస్తు చేసుకున్న రైతులు మరణించిన రైతు కుటుంబాలకు రూ. 5లక్షల పరిహారం అందిస్తున్నామన్నారు. మండలంలో జరుగుతున్న వ్యవసాయ అభివృద్ధి పనులపై తన నివేదికను వివరించారు. పీఆర్ఏఓ స్టేఫెన్ మాట్లాడుతూ మారుమూల గ్రామాల్లో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణాలు పూర్తిచేసినట్లు తెలిపారు. ఐకేపి ఏపీఎం జగదీశ్వర్ మాట్లాడుతూ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో మండలంలోని మహిళా సంఘాలకు రుణాలు ఇస్తున్నట్లు తెలిపారు. అనంతరం తహసీల్దార్ సమీర్‌హైమద్‌ఖాన్, వైద్యాధికారి వెంకటేష్, అటవీశాఖ అధికారి జ్ఞానేశ్వర్, ఏపీఓ మల్లయ్య సభ్యుల ముందు తమ తమ నివేదికను వినిపించారు. పలు గ్రామాల్లో చేపడుతున్న రోడ్డు పనులు, విలేజ్‌పార్కు పనులను అటవీశాఖ అధికారులు అడ్డు పడుతున్నారని పలువురు సర్పంచ్‌లు సభ దృష్టికి తీసుకెళ్లారు. అందుకు స్పందించిన జడ్పి చైర్‌పర్సన్ ఖాళీగా ఉన్న స్థలాలలో పార్కు ఏర్పాటుకు కృషిచేయాలన్నారు. వైద్యాధికారి వెంకటేష్ సరిపడ స్టాఫ్‌నర్సులు లేకపోవడం వల్ల వైద్య సేవల్లో ఇబ్బందులు ఏర్పడుతున్నాయని అన్నారు. ఐదు స్టాఫ్ నర్సు పోస్టులు ఖాళీగా ఉండడంతో ముగ్గురు మాత్రమే పనిచేస్తున్నట్లు సభ దృష్టికి తీసుకెళ్లారు. మండలంలోని నలుగురు గర్భిణి స్త్రీలు రక్త హీనతతో బాధపడుతున్నారని వారికి ప్రత్యేక చికిత్స అందిస్తున్నామన్నారు. ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న అధికారులు ప్రజల్లోకి తీసుకెళ్లడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, రైతుభీమా, కళ్యాణలక్ష్మి, షాదిముబారక్, ఆసరా పెన్షన్‌లాంటి పథకాలపై ప్రజలకు వివరించాలన్నారు. ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి పనులపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. దీంతో సమస్యలపై అధికారులు పరిష్కరించేందుకు అవకాశం ఉంటుందన్నారు. మిషన్ భగీరథ పథకం ద్వారా సరఫరా అయ్యే మంచినీరు రావడం లేదని వెంటనే భగీరథ తాగునీరు అందించేలా చర్యలు చేపట్టాలని ప్రజా ప్రతినిధులు సభ దృష్టికి తీసుకెళ్లారు. పలు రోడ్లు, వంతెన పనులు నిలిచిపోయి గ్రామాలకు వెళ్లే రవాణా సౌకర్యం త్వరలో పూర్తిచేయాలని కోవలక్ష్మి అధికారులకు సూచించారు. అనంతరం గ్రంథాలయ చైర్మన్ కనక యాదవరావు మాట్లాడుతూ మండల అభివృద్ధిలో ప్రజా ప్రతినిధులు, అధికారులే కీలకమని, సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి దుర్పత బాయి, ఎంపిపి మోతిరాం, వైస్ ఎంపిపి అబ్దుల్ కలాం, ఎంపీడీఓ సత్యనారాయణగౌడ్, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, అన్నిశాఖల అధికారులు పాల్గొన్నారు.



కుమ్రంభీం ఆసిఫాబాద్
వార్త



## టిజిపి బ్యాంక్ డిపాజిట్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

**- తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ సాయిచరణ్**

కాగజ్‌నగర్‌రూరల్,ప్రభాతవార్త



తెలంగాణ గ్రామీణ బ్యాంక్ డిపాజిట్ మేళాను బ్యాంక్ ఖాతాదారులు,రైతులు, ప్రజలు సీనియర్ సిటిజన్‌లు సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ రాస్పల్లి శాఖ మేనేజర్ సాయిచరణ్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ తెలంగాణ గ్రామీణ బ్యాంకులో పొదుపు చేసి అత్యధిక వడ్డీని పొందాలని, ఫిక్స్ డిపాజిట్‌లపై ఓవర్‌డ్రాఫ్ట్ సౌకర్యం ఉందని అన్నారు. ముఖ్యంగా సహస్ర డిపాజిట్ పథకం ద్వారా ఇతరులకు 6.10శాతం మరియు 60 సంవత్సరాలు పై బడిన వారికి సీనియర్ సిటిజన్‌లకు 6.60శాతం వడ్డీ చెల్లించడం జరుగుతుందన్నారు. అలాగే శ్రావణ లక్ష్మి పథకం చివరి తేది సెప్టెంబర్ 30 వరకు కొనసాగుతుందని బంగారు ఆభరణాలపైన పది నిమిషాలలో రుణం మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ అవకాశాన్ని ప్రతీ ఖాతాదారుడు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పూర్తి వివరాలకు బ్యాంక్ శాఖాధికారిని సంప్రదించాలని పేర్కొన్నారు.



పంటల వివరాల నమోదును పరిశీలిస్తున్న ఏఓ రామకృష్ణ

## పంటల వివరాలు నమోదు చేసుకోవాలి

**- మండల వ్యవసాయాధికారి రామకృష్ణ**

కాగజ్‌నగర్‌రూరల్,ప్రభాతవార్త

ప్రతీరైతు సీజన్ వారిగా ఏఏ పంటలు పండిస్తున్నారో సర్వే నెంబర్ వివరాలతో నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి రామకృష్ణ అన్నారు. గురువారం మండలంలోని అందవెల్లి గ్రామ శివారులో సర్పంచ్ గంగన్నతో కలిసి పంటల నమోదు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలోని రైతులు సర్వే నంబర్ల వారిగా గ్రాప్ బుకింగ్ యాప్‌లో ఆయా గ్రామాల ఏఈఓలను కలిసి వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు. రైతులు ఏఈఓలు పొలాల వద్దకు వచ్చినప్పుడు అందుబాటులో ఉండి తమ పంటల వివరాలను నమోదు చేసుకోవాలన్నారు. దీని వల్ల రైతులు తమ పంటలను అమ్ముకునే సమయంలో ఇబ్బందులు ఉండవన్నారు. అనంతరం రైతుల పంట పొలాలను పరిశీలించి పలు సూచనలు, సలహాలు చేశారు. వారి వెంట ఏఈఓ యువరాణి, రైతులు ఉన్నారు.

## మున్నూరుకాపు జర్నలిస్టుల జిల్లా కార్యవర్గం ఎన్నిక

ఖానాపూర్‌రూరల్,ప్రభాతవార్త

నిర్మల్ జిల్లాలోని మున్నూరు కాపు జర్నలిస్టుల అందరి ఆమోదంతో నూతన మున్నూరు కాపు జర్నలిస్టుల కార్యవర్గంను ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా రాం మహేష్ పటేల్, గౌరవ సలహా సభ్యులుగా కొండూరు రవీందర్ పటేల్, పూసల పోశెట్టి పటేల్, అధ్యక్షులుగా గుమ్ముల అశోక్ పటేల్, ప్రధాన కార్యదర్శిగా నెరల్ వార్ కృష్ణ పటేల్, కోశాధికారిగా పుప్పాల శేఖర్ పటేల్, ఉపాధ్యాక్షులుగా సిరిపురం నాగరాజు పటేల్, గాండ్లు రాజశేఖర్ పటేల్, కుంట శ్రీనివాస్ పటేల్, కార్యదర్శులుగా కోమటిపట్టి వేణుగోపాల్ పటేల్, గణేష్ పటేల్, ద్యావరశెట్టి మదు పటేల్, సంయుక్త కార్యదర్శులుగా పెంట రంజిత్ కుమార్ పటేల్, గడబోయిన అశోక్ పటేల్ కార్యవర్గ సబ్యులు గడబోయిన మహేందర్ పటేల్, మోగిలి నర్సయ్య పటేల్, ఈర్ల సాయందర్ పటేల్, కూన రాజ్‌కుమార్ పటేల్, డి. భోజన్న పటేల్, సుతారి శంకర్ పటేల్‌లు ఎన్నికయ్యారు.

## విద్యార్థి కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకోవాలి

ఆసిఫాబాద్,ప్రభాతవార్త

ఎల్లూర్ పాఠశాలలో పదో తరగతి చదువుతూ జ్వరంతో మృతిచెందిన రాజేష్ కుటుంబానికి అన్ని విధాలుగా న్యాయం చేయాలంటూ విద్యార్థి,యువజన సంఘాల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. గురువారం జిల్లా కేంద్రంలో ఆశ్రమ పాఠశాల వద్ద విద్యార్థి, యువజన సంఘం నాయకులను పోలీసులు కట్టడి చేశారు. పాఠశాలల బంద్ నిర్వహించిన అనంతరం సంఘాల నాయకులు కలెక్టరేట్ ముట్టడికి బయల్దేరారు. కలెక్టరేట్‌కు కూతవేటు దూరంలో సంఘాల నాయకులు, విద్యార్థులను పోలీసులు అడ్డుకున్నారు. పోలీసులు విద్యార్థులకు నచ్చజెప్పడానికి ప్రయత్నించినప్పటికి కలెక్టర్ రాహుల్‌రాజ్ రావాలని భీష్మించుకుని కూర్చున్నారు. ఈ క్రమంలో పోలీసులు ఏర్పాటు చేసిన బారికేడ్లను విద్యార్థి సంఘాల నాయకులు తొలగించే ప్రయత్నం చేయడంతో పోలీసులు వారిని అడ్డుకున్నారు. జిల్లాలో ఆదివాసి విద్యార్థి మృతిచెందితే కనీసం అధికారులు, ప్రజా ప్రతినిదులు స్పందించకపోవడం దారుణమన్నారు. ఇప్పటికైనా మృతుడి కుటుంబానికి రూ. 15లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించి ఇంట్లో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. విద్యార్థి, వివిధ సంఘాల నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకుడు సాయికృష్ణ, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కార్తిక్, టీఎస్ఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యాక్షుడు సాయిరాం, కాంగ్రెస్ యువజన సంఘం నాయకుడు మహ్మద్ ఆసీఫ్, పీడిఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతి, తదతరులు పాల్గొన్నారు.



విద్యార్థి సంఘాల నాయకులను చెదరగొడుతున్న నాయకులు




## కేసుల దర్యాప్తులో నాణ్యత పెంచాలి

**– జిల్లా ఎస్పీ సరేష్‌కుమార్**

ఆసిఫాబాద్,ప్రభాతవార్త

కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని పోలీసు ఏఆర్ హెడ్‌క్వార్టర్స్‌లో గురువారం జిల్లా ఎస్పి కె.సురేష్‌కుమార్ పోలీసు అధికారులు శాంతిభద్రతలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్‌స్టేషన్ వారిగా పెండింగ్‌లో ఉన్న కేసుల దర్యాప్తు వివరాలను ఎస్‌హెచ్‌ఓలను అడిగి వివరణ తీసుకున్నారు. దీర్ఘకాలికంగా వివిధ కారణాలతో పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరగా దర్యాప్తు చేసి పరిష్కరించాలని సూచించారు. గ్రేవ్ కేసెస్, నాన్‌గ్రేవ్ కేసెస్, మాదకద్రవ్యాలు, ఫోక్సో చట్టం, తదితర అంశాలపై ప్రత్యేకంగా చర్చించారు. సంచలనం సృష్టిస్తున్న కేసుల్లో జిల్లా సాంకేతిక నిపుణులు, సీసీఎస్ పోలీసుల సహాయం తీసుకోవాలని సూచించారు. జిల్లాలో గంజాయి సాగు సరఫరా వినియోగంపై ప్రత్యేక శ్రద్ధ వహించి గంజాయి రహిత జిల్లాగా చేయడానికి కృషిచేయాలని సూచించారు. మత సామరస్యానికి భంగం కల్గించే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని, జిల్లాలోని మారుమూల ప్రాంతాల్లో అపరిచిత వ్యక్తుల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండేలా చూసుకోవాలని అధికారులకు తెలిపారు. ప్రజలకు ఇబ్బందులు ఉంటే డయల్ 100కు కాల్ చేసేలా పోలీసు కళాజాత బృందం ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పిలు అడ్మిన్ అచ్చేశ్వర్‌రావు, ఏఆర్ భీంరావు, డీఎస్పిలు శ్రీనివాస్, కరుణాకర్, సీఐలు, ఎస్ఐలు, జిల్లాలోని పోలీసు అధికారులు పాల్గొన్నారు.

# సిఎం కెసిఆర్ పర్యటనకు అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలి

**- కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** నూతన సమీకృత కలెక్టరేట్ భవన ప్రారంభోత్స వానికి వస్తున్న సిఎం కెసిఆర్ పర్యటనకు అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సంగీత సత్యనారాయణ సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో సిఎం కెసిఆర్ పర్యటన నేపథ్యంలో తీసుకోవాల్సి న చర్యలపై అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ప్రోటోకాల్ ప్రకారం శిలాఫలకాలు ఉండేలా పర్యవేక్షించాలని కలెక్టర్ అదనపు కలెక్టర్‌కు సూచించారు. నూతన సమీకృత కలెక్టరేట్‌లో పచ్చదనం పెంపొందించేలా ఆకర్షణీయమైన మొక్కలు నాటాలని కలెక్టర్ జిల్లా అటవీ శాఖ అధికారికి ఆదేశించారు. మున్సి పాలిటీలు, గ్రామాల వారీగా రహాదారికి ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను, చెత్తా చెదారం పూర్తి స్థాయిలో తొలగించి ఆకర్షణీమైన మొక్కలు నాటాలని కలెక్టర్ ఆదేశించారు. సిఎం కాన్వాయలో ఆధునిక సౌకర్యాలతో కూడిన అంబులెన్స్ అందుబాటులో ఉంచాలని, సమీకృత కలెక్టరేట్ భవనం, బహిరంగ సభ స్థలాలలో మాస్కులు, శానిటైజర్ అందుబాటులో ఉంచాలని, ప్రత్యేక మెడికల్ క్యాంప్‌లు సిద్ధం చేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లా కలెక్టర్ ఛాంబర్‌లో సర్వమత ప్రార్థనలు జరిగేలా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు. నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో కుర్చీలు, ఫ్లెక్సీ, పబ్లిక్ అడ్రస్ సిస్టం, ఎసి, డెకరేషన్ ఏర్పాట్లను పర్యవేక్షించాలని జిల్లా పంచాయతీ అధికారి జడ్పి సీఈవోలకు కలెక్టర్ సూచించారు. సిఎంతో వచ్చే మంత్రులు, ఉన్నతాధికారులకు అవసరమైన చర్యలు పకడ్బందీగా చేపట్టాలని, సిఎం పర్యటనకు పకడ్బందీగా చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ లక్ష్మినారాయణ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా అధికారులు తదితరులున్నారు.

# సిఎం సభకు భారీ బందోబస్తు

**- అడిషనల్ డిజి నాగిరెడ్డి**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** తెలంగాణ ముఖ్యమంత్రి పర్యటన కోసం పెద్దపల్లి జిల్లా కేంద్రంలో భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు మల్టీజోన్ వన్ అడిషనల్ డిజి నాగిరెడ్డి పేర్కొన్నారు. ఈ నెల 29న ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రారంభించే కలెక్టరేట్ భవనాన్ని, సభ స్థలి ప్రదేశంను ఇన్‌ఛార్జి సిపి సత్యనారాయణతో కలిసి పరిశీలించారు. బందోబస్తుపై అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సిఎం పర్యటన నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి సిపి సత్యనారాయణ, డిసిపిలు రూపేష్, అఖిల్ మహాజన్, ఎసిపి సారంగపాణి, సిఐలు ప్రదీప్ కుమార్, అనిల్ కుమార్‌తోపాటు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# హరితహారం,సానిటేషన్ పనులు పరిశీలించిన అదనపు కలెక్టర్ అరుణశ్రీ



**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త:** సమీకృత కలెక్టరు సముదాయ భవనము ముఖ్యమంత్రి కెసిఆర్ చే త్వరలో ప్రారంభించనుండగా 9వ వార్డులో కల భృహత్ ప్రకృతి వనము, హెలిప్యాడ్,నూతన కలెక్టర్ సముదాయం,మెయిన్ రోడ్డు టు కరీంనగర్ కలెక్టర్ ఆఫీస్ రోడ్డు ఐఎంఎ హాల్ నుండి రామాలయం రోడ్డును ఖాళీ నడకన ఇంచార్జ్ కమిషనర్ జె.రాజేశ్వర్ తో కలిసి పర్యటించారు.బివిపిలో పిచ్చి మొక్కలు తొలగించి అదనపు మొక్కలు పెట్టామని,వాటరింగ్ చేయించాలని హరితహారం కో ఆర్డినేటర్ ను ఆదేశించారు,హెలిప్యాడ్ చుట్టూ పిచ్చి మొక్కలు,నూతన భవనం చుట్టూ పార్కింగ్ ప్లేస్‌లో పిచ్చి మొక్కలను బ్లేడ్ ట్రాక్టర్‌తో తొలగించాలని శానిటేషన్ ఇన్స్పెక్టర్ ని ఆదేశించారు.ఉదయం,సాయంత్రం రోజు పర్యటించాలని,అన్ని పనులు వేగముగా పూర్తి చేయాలని ఆదేశించారు.ఇట్టి పర్యటనలో ఇంచార్జ్ కమిషనర్ మున్సిపల్ ఎఇలు శ్రావణ్,అనిల్,శానిటర్ ఇన్స్పెక్టర్లు బాల ఎల్లం,రాములు,అశోక్,హరితహారం కో ఆర్డినేటర్ వార్డు ఆఫీసర్లు వర్క్ ఇన్స్పెక్టర్లు పాల్గొన్నారు.

# అభ్యర్థులు నిర్దేశించిన సమయానికన్నా ముందే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలి

**- జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే**



**సిరిసిల్ల క్రైమ్, ప్రభాతవార్త:** ఈ నెల 28 ఆదివారం నాడు కానిస్టేబుల్ ప్రిలిమినరీ పరీక్ష ఉన్నందున అభ్యర్థులు నిర్దేశించిన సమయానికన్నా ముందుగానే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే సూచించారు. సిరిసిల్ల పట్టణంలోని అనుశ్రీ బంకెట్ హాల్‌లో పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరిండెంట్‌లకు, అబ్జర్వర్లకు, బయోమెట్రిక్ ఇన్విజిలేటర్లకు, కానిస్టేబుల్ ప్రిలిమినరీ రాత పరీక్షకు సంబంధించి ఏర్పాట్లపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఆగస్టు 28న నిర్వహించబోయే కానిస్టేబుల్ పోస్టుల నియామక ప్రిలిమినరీ పరీక్షకు పకడ్బందీగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. జిల్లాలో మొత్తం 27 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని (సిరిసిల్ల-22, వేములవాడ-03, తంగళపల్లి-2) ఇందులో 6909 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరవుతారని తెలిపారు. ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహించే రాత పరీక్షను సజావుగా నిర్వహించేందుకు పోలీసుశాఖ తరపున అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామని అన్నారు. రాతపరీక్షను సజావుగా కొనసాగించేందుకు ప్రతిఒక్కరూ చొరవ చూపాలన్నారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఫర్నీచర్, గాలి, వెలుతురు, నీరు, మెడికల్ వసతి ఏర్పాటు చేయాలని, ఎటువంటి లోటుపాట్లు లేకుండా పరీక్షలకు పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. రాత పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు గుర్తింపు కొరకు బయోమెట్రిక్ పద్ధతిలో వేలిముద్రలు తీసుకోవడం జరుగుతుందని దీనికోసం బయోమెట్రిక్ ఇన్విజిలేటర్లకు బయోమెట్రిక్‌పై శిక్షణ పొందిన కానిస్టేబుళ్లను అదనంగా కేటాయించడం జరుగుతుందన్నారు. పరీక్ష రాసే అభ్యర్థులకు ఎలాంటి టెక్నికల్ ప్రాబ్లమ్స్ లేకుండా చూడాలని సూచించారు. బయోమెట్రిక్‌లో ఫింగర్ ప్రింట్ టెక్నీషియన్ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. అధునాతన టెక్నాలజీ ఉపయోగించి పరీక్షలు నిర్వహిస్తున్నందున పరీక్షల నిర్వహణలో ఎలాంటి అవకతవకలు జరగకూడదన్నారు. పరీక్షా కేంద్రంలోని అభ్యర్థులు చీఫ్ సూపరిండెంట్‌లకు, అబ్జర్వర్లకు, బయోమెట్రిక్ ఇన్విజిలేటర్లకు మరియు ఇన్విజిలేటర్లకు మాత్రమే అనుమతి ఉందని తెలిపారు. ఈ రాత పరీక్ష పూర్తిగా రీజినల్ కోఆర్డినేటర్ వేణుగోపాల్, పోలీస్ నోడల్ ఆఫీసర్ ప్రకాష్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఎవరికి ఎలాంటి సందేహాలు ఉన్నా వారి దృష్టికి తీసుకువచ్చి వారి సందేహాలు నివృత్తి చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ చంద్రశేఖర్, సిఐలు అనిల్ కుమార్, ఉపేందర్, వెంకటేష్, ఎస్ఐలు శ్రీనివాస్, కిరణ్ కుమార్, నవత, వివిధ కళాశాల ప్రిన్సిపాల్, పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరిండెంట్లు, రూట్ అధికారులు, ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

# రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ



**వేములవాడ, ప్రభాతవార్త :** వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారి ఆలయంలో భక్తుల రద్దీ నెలకొంది. శ్రావణమాసం సందర్భంగా వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారికి అత్యంత ప్రీతిపాత్రమైన కోడెమొక్కుతో పాటు ఇతర ప్రత్యేక నిర్వహించారు.

**రాజన్న ఆలయంలో రుద్రహోమం:** వేములవాడ శ్రీరాజం ాజేశ్వరస్వామివారి ఆలయంలో గురువారం స్థానాచార్యులు అప్పాల భీమాశంకరశర్మ ఆధ్వర్యంలో శ్రావణమాసాన్ని పురస్కరించుకొని రుద్రహోమం నిర్వహించారు. ఉదయం 5-30ని.లకు స్వామివారికి మహాన్యాసూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, రుద్రహవనం, పూర్ణాహుతి గావించారు. సాయంత్రం 6-30ని.లకు స్వామవారి కళ్యాణ మండపంలో మహాలింగార్చన నిర్వహించారు.

## రాబోయే రోజుల్లో పర్యాటక ప్రాంతంగా కరీంనగర్

**- అభివృద్ధి పనులకు భూమిపూజ చేసిన మంత్రి గంగుల**



**కరీంనగర్ ప్రతినిధి, ప్రభాతవార్త:** నగరంలో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపట్టి నగరాన్ని సుందరంగా తయారు చేస్తున్నట్లు బిసి, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. గురువారం నగరంలోని 25వ డివిజన్‌లో మేయర్ సునీల్‌రావుతో కలిసి మంత్రి గంగుల కిసాన్‌నగర్‌లో 10 లక్షల నిధులతో సిసి రోడ్డు, డ్రైనేజీ నిర్మాణం పనులను ప్రారంభించి మాట్లాడారు. నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి బావితరానికి అందించడమే ప్రధాన లక్ష్యమన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చాక కరీంనగర్‌కు మహర్దశ పట్టిందన్నారు. సిఎం కెసిఆర్ చొరవతో నగరం అబివృద్ధి బాట పట్టిందన్నారు. కరీంనగర్‌పై ఉన్న ప్రేమతో సిఎం అస్యూరెన్స్ కింద 347 కోట్ల రూపాయలు విడుదల చేయడం జరిగిందన్నారు. ఇప్పటికే దాదాపు 200 కోట్ల రూపాయల అభివృద్ధి పనులు పూర్తి చేసి బిల్లులు కూడా చెల్లించడం జరిగిందన్నారు. మిగిలిన పనులు పురోగతిలో ఉన్నాయన్నారు. తీగల వంతెన నిర్మాణం, ఐటిపార్కుతో పాటు మానేరు రివర్ ఫ్రంట్ ప్రాజెక్టు పనులు కూడా ప్రారంభించి త్వరలోనే పూర్తి చేస్తామన్నారు. నగర ప్రజలకు కావాల్సి న మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు పర్యాటకంగా కూడా అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు.

## జిల్లా ప్రిన్సిపాల్ డిస్ట్రిక్ట్ జడ్జి నీలిమకు ఘన సన్మానం

**మెట్‌పల్లి - ప్రభాతవార్త :** జగిత్యాల జిల్లా ప్రిన్సి పాల్ డిస్ట్రిక్ట్ జడ్జ్ నీలిమ మెట్‌పల్లి కోర్టును గురువారం సందర్శించారు. సబ్‌కోర్టు ఏర్పాటు నిమిత్తం, వసతులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రిన్సి పాల్ డిస్ట్రిక్ట్ జడ్జ్ నీలిమను మెట్‌పల్లి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. అలాగే జిల్లా ఫస్ట్ అడిషనల్ జడ్జి వీరయ్యని, జగిత్యాల సబ్‌కోర్టు జడ్జి ప్రసాద్‌లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి మున్సి పల్ మెజిస్ట్రేట్ కోర్టు ఇంచార్జి వినిల్‌కుమార్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి, ఉపాధ్యక్షుడు వెల్ముల రాంబాబు, న్యాయవాదులు ఆనంద్‌బాబు, నర్సయ్య, వెంకటస్వామి, వెంకటేశ్వర్లు, ఉజ్జల శ్రీనివాస్, శంకర్‌రెడ్డి, భూమేశ్వర్, ఆఫీజ్, మధుసూదన్, శ్రీనివాస్, భూమేశ్వర్, శంకర్‌వర్మ, ఎజిపి సురక్ష, సుమలత, స్రవంతి, తదితరులు పాల్గొన్నారు.

